నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 15, ఏప్రిల్ 2026 16 పేజీలు



16లో...

# మార్కెట్లో గోల్‌మాల్

మార్కెట్లో కొనుగోలు ఐకెపి సెంటర్లో విక్రయాలు

ఇతర రైతుల పేర్లతో విక్రయిస్తున్న వ్యాపారస్తులు

# భారత రాజ్యాంగం పేదల చేతిలో.. బ్రహ్మాస్త్రం

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త, ఏప్రిల్ 14 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో 70 లక్షల రూపాయల వ్యయం తో తిప్పర్తి జంక్షన్ లో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ల కాంస్య విగ్రహాలను ఆయన ఆవిష్కరించారు. 10 కోట్ల 75 రూ.లక్షల వ్యయంతో సుందరీకరించిన తిప్పర్తి జంక్షన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహిళల ఓటు హక్కు, అందరి చదువు కోసం ఎంతో కృషి చేశారని, అభివృద్ధి చెందేందుకు చదువే ముఖ్యమని అన్నారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని అందరూ చదువుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, విద్యాభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని, నల్గొండ నియోజకవర్గానికి సంబంధించి నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీ కాలనీలో నిర్మిస్తున్న యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఈ డిసెంబర్ చివరినాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించే ఏర్పాటు చేస్తా. అలాగే నియోజకవర్గానికి ఒకటి చొప్పున పబ్లిక్ స్కూల్ కూడా ఏర్పాటు చేయనున్నామని, గ్రామాలకు బస్సులు ఏర్పాటు చేసి వారి ఇంటి వద్ద నుండి విద్యార్థులను తీసుకువెళ్లి తీసుకువచ్చేందుకు ప్రభుత్వము చర్యలు

2లో..





## గ్రామాల్లో సమస్యలు గాలికి..

# పంచాయతీ కార్యదర్శులు ఇళ్లకు

జిల్లాలో గ్రామ పాలనపై పట్టింపేదీ.?

చుట్టపు చూపులా విధుల నిర్వహణ

విధుల్లో ఉండేది రెండు గంటలే.!

మధ్యాహ్నం అయితే ఇంటిదారి

అడిగితే ఫీల్డ్ లో ఉన్నాం. లేదంటే మండలం ఆఫీస్

అధికారులు వచ్చినా చర్యలు శూన్యం

విధులు పట్ల నిర్లక్ష్యం..“పేట“ జిల్లా కార్యదర్శులకే సాధ్యం

**సూర్యాపేట బ్యూరో, ప్రభాతవార్త**

పల్లెలు దేశ సమగ్ర అభివృద్ధికి పట్టుగొమ్మలని జాతిపిత మహాత్మా గాంధీ పిలుపునిచ్చిన విషయం విదితమే. ఈ మేరకు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొరకు ప్రభుత్వాలు వివిధ రూపాలలో కృషి చేస్తున్నాయి. దీనిలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీకి ఒక పాలనాధికారి ఉండేలా ప్రభుత్వం చొరవ తీసుకుంది. గతంలో ప్రతి ఐదారు గ్రామాలకు ఒక పంచాయతీ సెక్రటరీ విధులు నిర్వహించగా, ప్రజలకు అనేక రకాలుగా అసౌకర్యాలు ఏర్పడుతు న్నందున ప్రతి గ్రామానికి ఒక పంచాయతీ కార్యదర్శి విధులు నిర్వహించినట్లయితే సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారమై ప్రతి గ్రామపంచాయతీ నందు అభివృద్ధి పనులు చక్కగా నిర్వహించ బడతాయని ఉద్దేశంతో గత నాలుగు సంవత్సరాల క్రితం ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి ఒక పంచాయతీ కార్యదర్శుల నియామకం చేపట్టింది. ప్రభుత్వ లక్ష్యాలు,

2లో..



2వ పేజీలో..

# హమాలి సొమ్ము లేవి

తొమ్మిదేళ్లుగా హమాలీ చార్జీల ఎదురుచూపులే

అన్నదాతలపై అదనంగాఆర్థిక భారం

హమాలి చార్జీల చెల్లింపులపై ప్రభుత్వం నిర్లక్ష్యం

18 సీజన్లుగా అందని డబ్బులు

ప్రతి 40 కిలోల బ్యాగుకు రూ.5. 40 పైసలు చెల్లింపులు జరగాలి

2024,25 రబీ సీజన్ నాటికే యాదాద్రి జిల్లాలో 7.76 కోట్ల క్వింటాల ధాన్యం కొనుగోళ్లు

జిల్లాలో పేరుకుపోయిన 100 కోట్ల బకాయిలు

రైతులకు తడిసి మోపెడవుతున్న ఖర్చులు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త :**
యాదాద్రి భువనగిరి జిల్లా సహా ఉమ్మడి నల్గొండ పరిధిలో రైతులు తొమ్మిదేళ్లుగా హమాలి చార్జీల కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. పంట పండించడం నుంచి విక్రయం వరకు అనేక ఖర్చులతో ఇప్పటికే నలిగిపోతున్న రైతులకు, ఇప్పుడు హమాలి చార్జీల రూపంలో అదనపు భారం మరింతగా పెరిగింది. ప్రభుత్వం చెల్లించాల్సిన ఈ చార్జీలు వరుస సీజన్లుగా పెండింగ్‌లో ఉండటంతో రైతుల్లో తీవ్ర అసంతృప్తి

# నేటి నుండి డిగ్రీ ప్రవేశాల ప్రారంభం

దోస్త్ నోటిఫికేషన్ విడుదల

మూడు విడతల్లో ప్రవేశాలు

నేటి నుంచి టెట్ దరఖాస్తుల స్వీకరణ

ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు దరఖాస్తు ఫీజు తగ్గింపు 2లో..

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**
ఇంటర్మీడియట్ ఫలితాలు ప్రకటించడంతో ఇక డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభానికి ఉన్నత విద్యాశాఖ అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభించేందుకు ఉన్నత విద్యా మండలి షెడ్యూల్ ప్రకటించింది. నేటి నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభిస్తున్నారు. దోస్త్ 2026 నోటిఫికేషన్ ఉన్నత విద్యా మండలి అధికారులు విడుదల చేశారు. రాష్ట్రంలో 11 విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. ఆయా విశ్వవిద్యాలయాల్లో డిగ్రీ కాలేజీల్లో

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పేదవాడి చేతిలో బ్రహ్మాస్త్రం

మొదటి పేజీ తరువాయి..

తీసుకుంటున్నదని తెలిపారు. ముందుగా నియోజకవర్గానికి ఒక పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తామని, ఇకపై ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీష్ మీడియం రెండు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. తిప్పర్తి మండలంలో రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరిగిందని, లబ్ధిదారులకు 135 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వగా, మరో 100 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, మొత్తం మొత్తం 235 ఇండ్లు నెల రోజుల్లో లబ్ధిదారులకు ఇవ్వను న్నామని తెలిపారు. అలాగే కోటి రూపాయల వ్యయంతో తిప్పర్తి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించడం జరుగుతున్నదని, ఇటీవలే 5 మహిళా సంఘాలకు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంజూరు చేయడం జరిగిందని, రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. రోడ్లు, సంక్షేమ కార్యక్రమాలు అమలతో పాటు, ప్రత్యేకించి పిల్లల చదువు కోసం తన వంతు , సహకరిస్తా. రాష్ట్ర ప్రభుత్వం మరో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తే తిప్పర్తి మండల కేంద్రానికి మరో 100 ఇండ్లు మంజూరు చేస్తానని, తిప్పర్తి మండల కేంద్రంలో డ్రైనేజీ కోసం 10 కోట్ల రూపాయల విడతలవారీగా ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. ఏఎమ్మార్పీ కాలువలకు 450 కోట్ల రూపాయలతో లైనింగ్ చేపట్టడం జరుగుతుందని, అది పూర్తయితే మండలంలోని చివరి భూములకు కూడా సాగునీరు అందుతుందని అన్నారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ మహిళలకు ఓటు హక్కు కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి చేశారని అన్నారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో కేంద్రంలో మహిళ బిల్లు కోసం ప్రయత్నం చేయడం జరిగిందని, యూపీఏ ప్రభుత్వ హయాం లోనే మహిళ బిల్లు కావాలని కోరడం జరిగిందని ,మహిళా బిల్లు కు తమ ప్రభుత్వ పూర్తి మద్దతు ఉంటుందని, చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అవసరమని, అయితే దీని ద్వారా 50!! సీట్లు పెరుగుతాయని, , మహిళా బిల్లు విషయమై రాష్ట్ర క్యాబినెట్లో ఇదివరకే చర్చించడం జరిగిందని, అవసరమైతే మరోసారి , చర్చిస్తాం నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయానికి ప్రతీక అని, అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారని, విద్య ,స్త్రీ పురుష సమానత్వానికి కృషి చేశారని అన్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తిని ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ముందుకు తీసుకు వెళుతున్నామని చెప్పారు .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే పేద విద్యార్థులకు చదువు, రిజర్వేషన్లు వచ్చాయని, సమానత్వం వైపు అందరు అడుగు వేయాలని కోరారు. తిప్పర్తి జంక్షన్ సుందరీకరణ, సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభించుకోవడం సంతోషకరంగా ఉందని అన్నారు. ఇదివరకు తిప్పర్తిలో నిర్వహించిన సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగిందని, అలాగే మండల కేంద్రానికి 5 మహిళా సంఘాలకు ఐకెపి కేంద్రాలను కేటాయించామని, రైతు నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కోరారు . నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకిరి రమేష్, సర్పంచు రజిత ,వివిధ దళిత సంఘాల ప్రతినిధులు తదితరులు మాట్లాడారు. రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి, డి ఈ గణేష్ ,డిసిసిబి డైరెక్టర సంపత్ రెడ్డి, పాశం రామ్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# గ్రామాల్లో సమస్యలు గాలికి.. పంచాయతీ కార్యదర్శులు ఇళ్లకు

మొదటి పేజీ తరువాయి..

ఉద్దేశాలు బాగున్నప్పటికీ దాన్ని అమలు చేసే సంబంధిత పంచాయతీ కార్యదర్శుల వ్యవహార శైలితో సదరు లక్ష్యాలు, ఉద్దేశాలు అపహాస్యం పాలవుతున్నాయనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. గతంలో ఐదు ఆరు గ్రామపంచాయతీలకు ఒక పంచాయతీ కార్యదర్శి చొప్పున పని చేసినప్పటికీ ఆయా గ్రామాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యదర్శులు పనిచేసి గ్రామ ప్రజల మెప్పు పొందినట్లు తెలుస్తోంది. కానీ ప్రస్తుతం ప్రతి గ్రామ పంచాయతీకి ఒక పంచాయతీ సెక్రటరీ చొప్పున పని చేస్తున్నప్పటికీ గ్రామాల్లో సమస్యలు గాలికి వదిలి, పంచాయతీ కార్యదర్శులు మాత్రం ఇంటి బాట పడుతున్నారని విమర్శలు గుప్పుమంటున్నాయి.

### జిల్లాకు అనుకోని ఉన్న మండలాల్లో ఎక్కువ

సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఇలాంటి పరిస్థితులు కో కొల్లలుగా ఉన్నాయని పలువురు ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని చివ్వెంల, ఆత్మకూర్ (ఎస్), మోతె, పెన్‌పహాడ్, సూర్యాపేట రూరల్ మండలాల్లోని అత్యధిక గ్రామాల్లో కార్యదర్శులు, ఆయా గ్రామాల్లో వారానికి కనీసం రెండు రోజులు అది కూడా కనీసం రెండు గంటలు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉండి ప్రజా సమస్యలపై పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా సమస్య మీద గ్రామపంచాయతీకి వెళ్లిన ప్రజలు కార్యదర్శి కి ఫోన్ చేస్తే ఫీల్ లో ఉన్నాం. మండల ఆఫీస్ లో ఉన్నాం. బ్యాంక్ కు వచ్చాం అని సాకులు చెప్తూ ఇళ్ళలోకి వెళ్తున్నారు. కేవలం ఈ గ్రామ పంచాయతీలే కాకుండా కోదాడ, తుంగతుర్తి, హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న గ్రామపంచాయతీలో మధ్యాహ్నం వరకే పలువురు కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు.

### ఉన్నతాధికారుల పట్టింపు ఏది.?

పంచాయతీ కార్యదర్శులపై అజమాయిషీ చేయాల్సి న మండల పంచాయతీ అధికారులు, డివిజన్ పంచాయతీ అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంతో వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కొంతమంది పంచాయతీ అధికారులు ఒక అడుగు ముందుకు వేసి సమ్మతిరక పంచాయతీ కార్యదర్శులు సక్రమంగా విధులు నిర్వహించకపోయినా పట్టించుకోకపోవడం పట్ల అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వారం రోజులు సెలవు పెడితే ఒక రేటు, నెల రోజులు నిరంత రాయంగా విధులు నిర్వహించకపోయినా మండల పంచాయతీ అధికారులు వాటికి రేటు నిర్ణయించి సరిచేసుకుంటున్నట్లు తెలుస్తుంది. సంబంధిత గ్రామాల సమస్యలను గాలికి వదిలేస్తుస్తున్నారు.

### అధికారుల కనుసన్నాలోనే అంత..

ఈ తతంగమంతా జిల్లా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుండడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు అనేక రకాల అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఎండలు ముదిరి అనేక గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నెలకొంది. అంతేకాకుండా మురుగు కాలువలు శుభ్రం చేయించక చెత్తా చెదారం పేరుకుపోయి ఉన్నాయి. అలాంటి సమస్యలు ఏమీ పట్టించుకోకుండా నూతనంగా ఎన్నికల సర్పంచులకు సమస్యలను అంటించి, ఎవరు ఎక్కడికి పోతే తమకేంటి, తమ జీవితాలు ఏమైనా పిట్టలు ఎత్తుకపోతాయా అన్నట్లుగా కార్యదర్శులు వ్యవహరిస్తున్న తీరు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. జిల్లా స్థాయి అధికారులు స్పందించి వేసవికాలంలో గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టి విధులకు డుమ్మా కొట్టి, సొంత పనులు చూసుకుంటున్న పంచాయతీ కార్యదర్శులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, పలు గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నేటి నుండి డిగ్రీ ప్రవేశాల ప్రారంభం

మొదటి పేజీ తరువాయి..

సీట్లను దోస్త్ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అంబేద్కర్ యూనివర్సిటీ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కాలేజీల్లో వివిధ కోర్సులో ప్రవేశాలను నేటి నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలోని డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలకు లైన్ క్లియర్ అయింది. 202627 విద్యా సంవత్సరం లో విద్యార్థుల అభిప్రాయాలకు అనుగుణంగా వారికి ఉపాధి కల్పించే కొత్త కోర్సులను కూడా ప్రవేశపెడుతున్నట్లు ఉన్నత విద్యా మండలి అధికారులు ప్రకటించిన సంగతి తెలిసిందే. కొత్త కోర్సులతో విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది. కొత్త కోర్సుల ద్వారా విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతుంది. మూడో విడతల్లో డిగ్రీ కాలేజీల్లో దోస్త్ ద్వారా ప్రవేశాలను కల్పిస్తున్న నేపథ్యంలో మొదటి విడత ఈ నెల 15 నుంచి ప్రారంభమవుతుంది. విద్యార్థులు 200 రూపాయలు ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. వచ్చే నెల 14న మొదటి విడత సీట్లు కేటాయిస్తారు. మొదటి విడత ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ఈనెల 15 నుంచి మే 7 వరకు చేసుకోవాలి. వెబ్ ఆప్షన్లు ఈనెల 30 నుంచి మే 8 వరకు చేసుకోవచ్చు. స్పెషల్ కేటగిరి ధృవపత్రాల పరిశీలన మే 7న జరుగుతుంది. ఎన్ సి సి, స్పోర్ట్స్ పత్రాల పరిశీలన మే 8న నిర్వహిస్తారు. సీట్ల కేటాయింపు మే 14న చేస్తారు. ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ మే 15 నుండి 23 వరకు చేయాలి. ఆయా కాలేజీల్లో రిపోర్టింగ్ జూన్ 20 నుంచి 27 వరకు చేయాల్సి ఉంటుంది. రెండో విడత ప్రవేశాల ప్రక్రియలో భాగంగా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ మే 15 నుంచి 25 వరకు జరుగుతుంది. వెబ్ ఆప్షన్లు 15 మే నుంచి మే 26 వరకు చేసుకోవచ్చు. స్పెషల్ కేటగిరీల ధ్రువపత్రాల పరిశీలన మే 26న నిర్వహిస్తారు. ఎన్సిసి స్పోర్ట్స్ పత్రాల పరిశీలన మే 26న జరుగుతుంది. మే 30న సీట్లు కేటాయిస్తారు. ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ మే 31 నుంచి జూన్ 5 వరకు చేయాల్సి ఉంటుంది. కాలేజీల్లో రిపోర్టింగ్ జూన్ 20 నుంచి 27 వరకు చేయాలి. ఇక మూడో విడత దోస్తు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ మే 31 నుంచి జూన్ 15 వరకు చేసుకోవచ్చు. వెబ్ ఆప్షన్లు మే 31 నుంచి జూన్ 16 వరకు పెట్టుకోవచ్చు. స్పెషల్ కేటగిరీల ధ్రువపత్రాల పరిశీలన జూన్ 16న ఉంటుంది. ఎన్సిసి, స్పోర్ట్స్ పత్రాల పరిశీలన జూన్ 16న చేస్తారు. సీట్ల కేటాయింపు జూన్ 20న జరుగుతుంది. ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ జూన్ 20 నుంచి 25 వరకు చేయాలి. కాలేజీల్లో రిపోర్టింగ్ జూన్ 20 నుంచి 27 వరకు చేయాల్సి ఉంటుంది. విద్యార్థులు ఆయా కాలేజీల్లో నేరుగా రిపోర్టింగ్ చేయాలి. జూన్ 29, 30 తేదీలలో రెండు రోజులపాటు విద్యార్థులకు ఓరియంటేషన్ నిర్వహిస్తారు. డిగ్రీ మొదటి సెమిస్టర్ తరగతులు జులై 1 నుంచి ప్రారంభిస్తారు. కొత్త కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే కోర్సులు ప్రవేశపెట్టడంతో విద్యార్థులు చేరేందుకు ముందుకు రానున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ మేరకు డిగ్రీ కళాశాలల లెక్చరర్లు విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. కోర్సుల్లో చేరితే కలిగే ప్రయోజనాలను వివరిస్తున్నారు. దీంతో విద్యార్థులు అవగాహన పెంచుకొని కొత్త కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇది ఇలా ఉండగా ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) తొలి విడత నోటిఫికేషన్ విద్యాశాఖ ఈనెల 13న విడుదల చేసింది. అభ్యర్థులు ఈనెల 15 నుంచి 30 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు. ఆన్లైన్ పరీక్షలను జూన్ 15 నుంచి 30 మధ్యలో నిర్వహించనున్నారు. 150 మార్కులకు ప్రశ్నాపత్రం ఉంటుంది. ఓసీలకు 90 మార్కులు, బీసీలకు 75 మార్కులు, మిగిలిన వారికి 60 మార్కులు వస్తే ఉత్తీర్ణులవుతారు. ఫలితాలను జూలై 28 నుంచి 31 మధ్యలో ప్రకటిస్తామని అధికారులు పేర్కొన్నారు. దరఖాస్తులను వెబ్సైట్లో సమర్పించాలని సూచించారు. సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులు టెట్ తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో దరఖాస్తుల సంఖ్య పెరిగే అవకాశం లేకపోలేదు.

# హమాలి సొమ్ము లేవి..

మొదటి పేజీ తరువాయి..

వ్యక్తమవుతోంది.

### 9 ఏళ్ల నుంచి నిలిచిన బకాయిలు...

2017,18 ఖరీఫ్ నుంచి 202425 రబీ వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో 42,10,584 క్వింటాలకుపైగా ధాన్యం కొనుగోలు జరిగింది. ఈ కొనుగోళ్లకు సంబంధించి ట్రాన్స్‌పోర్ట్ బిల్లుల కింద రూ.157.26 కోట్లు, మార్కెట్ సెస్ కింద రూ.84.09 కోట్లు, కొనుగోలు కేంద్రాల నిర్వహణకు రూ.85.68 కోట్లు చెల్లింపులు జరిగినట్లు అధికార గణాంకాలు చెబుతున్నాయి. అయితే రైతులకు నేరుగా లబ్ధి చేకూరాల్సి న హమాలి చార్జీల విషయంలో మాత్రం పూర్తిస్థాయిలో నిరక్ష్యం కొనసాగుతోంది.నిబంధనల ప్రకారం ప్రతి 40 కిలోల బస్తాకు రూ.5.40 పైసలు హమాలి చార్జీలుగా చెల్లించాలి. జిల్లాలో 2018,19 నుంచి 2024,25 వరకు సుమారు 19 కోట్ల 40 లక్షల 22 వేల బ్యాగుల ధాన్యం కొనుగోలు జరగగా, దీనికి అనుగుణంగా సుమారుగా రూ.100 కోట్ల 89 లక్షల 15 వేల ఐదువందల ఏడు రూపాయలు హమాలి చార్జీలు రైతుల ఖాతాల్లో జమ కావాల్సి ఉంది. అయితే ఇప్పటివరకు ఒక్క పైసా కూడా రైతులకు అందని పరిస్థితి నెలకొంది.ఈ కారణంగా రైతులు తూకం, లోడింగ్, అన్‌లోడింగ్ వంటి పనుల కోసం హమాలీలకు స్వయంగా డబ్బులు చెల్లించాల్సి వస్తోంది. ప్రతి క్వింటాల్‌కు సుమారు రూ.50 వరకు అదనపు ఖర్చు పడుతుండటంతో రైతుల లాభాలు పూర్తిగా తగ్గిపోతున్నాయి. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు అప్పుల బారిన పడుతున్నారు.ప్రతి సీజన్‌లో లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరుగుతున్న నేపథ్యంలో హమాలి బకాయిలు సంవత్సరానికొకసారి పెరుగుతూనే ఉన్నాయి. 201920లో రూ.9.45 కోట్లు, 2020,21లో రూ.9.96 కోట్లు, 2021,22లో రూ.8.85 కోట్లు, 2022,23లో రూ.8.46 కోట్లు, 2023,24లో రూ.9.25 కోట్లు, 2024,25లో రూ.10.50 కోట్లు చెల్లించాల్సి ఉన్నట్లు అంచనాలు వెల్లడిస్తున్నాయి. మొత్తం కలిపి బకాయిలు దాదాపు వంద కోట్ల రూపాయలను దాటాయి.ఇప్పటికే ఎరువులు, విత్తనాలు, డీజిల్, కార్మిక ఖర్చులు పెరిగిన పరిస్థితిలో హమాలి చార్జీలు రైతులకు మరింత భారంగా మారాయి. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకెళ్లే రైతులు ముందుగానే నగదు చెల్లించకపోతే తూకం కూడా వేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి తిరిగి చెల్లింపులు వస్తాయన్న నమ్మకం లేకపోవడంతో అనేక మంది రైతులు అప్పులు చేసి ఈ ఖర్చులు భరిస్తున్నారు.

### రైతు సంఘాలు ఆందోళన..

రైతు సంఘాలు పలుమార్లు జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినా ఫలితం లేకపోవడం గమనార్హం. ఒకవైపు కొనుగోలు కేంద్రాల నిర్వహణకు, రవాణాకు, ఇతర ఖర్చులకు కోట్ల రూపాయలు విడుదల చేస్తున్న ప్రభుత్వం రైతులకు నేరుగా సంబంధించిన హమాలి చార్జీలను పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.యాదాద్రి భువనగిరి జిల్లాతో పాటు సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. అన్ని జిల్లాల్లో కలిపి ఈ బకాయిలు మరింత భారీ స్థాయికి చేరుకున్నట్లు రైతు సంఘాలు చెబుతున్నాయి.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న హమాలి చార్జీలను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని, భవిష్యత్తులో ప్రతి సీజన్ ముగిసిన వెంటనే చెల్లింపులు జరిగేలా ప్రత్యేక మెకానిజం ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను పరిష్కరించకపోతే ఉద్యమాలకు దిగే పరిస్థితి తలెత్తుతుందని హెచ్చరిస్తున్నారు.

### బకాయిలు చెల్లించకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం : తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాల సమైక్య ప్రధాన కార్యదర్శి దూదిపాల విజయ్ పాల్ రెడ్డి

గత తొమ్మిది ఏళ్లుగా రైతులకు చెల్లించాల్సి న హమాలి బకాయి చార్జీలు చెల్లించకపోతే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాల సమైక్య ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతంగా చేపడుతామని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూదిపాల విజయ్ పాల్ రెడ్డి హెచ్చరించారు. అనేక సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్న అన్నదాతలకు బాసటగా నిలవాల్సి న ప్రభుత్వం దశాబ్ద కాలంగా హమాలి చార్జీలను చెల్లించకపోవడంమే కాకుండా రైతులపై అదనపు ఆర్థిక భారం మోపుతుందని ఆయన ఆరోపించారు. బకాయి హమాలి చార్జీలను చెల్లించాలని కోరుతూ ఇటీవల రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రకు వినతిపత్రాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా డాక్టర్ .బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు

**కేతేపల్లి .ప్రభాత వార్త .ఏప్రిల్ 14**

మాల మహానాడు నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి మెరుగుమళ్ళ బిక్షం ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా కేతపల్లి మండలం తుంగతుర్తి గ్రామంలోని వారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారుఈ సందర్భంగా మాట్లా డుతూ, అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తాయని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అనంతరం ఉప సర్పంచ్ ముదిరెడ్డి సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో అరటి పండ్లు పంపిణీ చేశారు. తధానంతరం విలేజ్ పోలీస్ అధికారి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ట్రాఫిక్ రూల్స్ గురించి దొంగతనాల గురించి అవగాహన కల్పించారు ఎవరైనా ఎక్కడైనా ఏ సందర్భం అయినా వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విలేజ్ పోలీస్ అధికారి నర్సయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో. గ్రామ సర్పంచ్ గూడపూరి జానయ్య ఉపసర్పంచ్ ముదిరెడ్డి సుమన్ రెడ్డి వార్డు సభ్యులు కుకుట్ల నాగమణి బొప్పాని కిషోర్ ఏడాకుల అశోక్ గుంటి స్వాతి గూడపూరి శిరీష పాల్వాయి ప్రభాకర్ కొండ భవాని మెరుగుమళ్ళ చిన్న బిక్షం గ్రామ



కార్యదర్శి రాణి గ్రామ విలేజ్ పోలీస్ ఆఫీసర్ నరసయ్య ఫీల్డ్ అసిస్టెంట్ జటంగి వెంకన్న కరెంటు రాములు ఏడాకుల సంధ్య కొండ వరలక్ష్మి పురం కలమ్మ ఇరుగు స్వరూప సరిత ఆశా వర్కర్లు మంగమ్మ బొప్పని సుజాత గ్రామపంచాయతీ సిబ్బంది మాజీ ఎంపిటిసి కీర్తి వెంకన్న గౌడ్ సీనియర్ నాయకులు జూలకంటి దామోదర్ రెడ్డి. పాల్వాయి వెంకటయ్య .బొప్పని నాగరాజు .పాల్వాయి భూమయ్య .మెరుగు మల్ల అంజి .గాదరి సతీష్. జాన్. నాగయ్య .రాములు .జంపన్న. గిరి. పాల్వాయి సైదులు. కుకుట్ల రాజశేఖర్ .కూకుట్ల విజయ్ .కీర్తి .సత్యం. తదితరులు పాల్గొన్నారు

## సంస్కరణలకు ఆద్యుడు అంబేద్కర్

**నకిరేకల్, ప్రభాతవార్త .ఏప్రిల్ 14,**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని బిజీఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్ రావు, సర్పంచ్ గాదరి జయమ్మ రాఘవులు పేర్కొన్నారు. బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను నకిరేకల్ మండలంలోని మంగళపల్లి గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. భారత రాజ్యాంగ రూపకర్తగా అంబేద్కర్ చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. అంబేద్కర్ బడుగు, బలహీన, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని భావితరాలకు అందించాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పల్స రజిత, ఉపసర్పంచ్ బచ్చుపల్లి రామలింగారావు, వార్డు సభ్యులు కొప్పుల వెంకన్న గౌడ్, కందికంటి సైదమ్మ వెంకన్న, మంద నాగరాజు, రాచమల్ల పద్మజానయ్య, కట్టా మాధవి దన్ రాజ్, చింతల వీరయ్య యాదవ్, బొల్లెద్దు తేజశ్వినినాగరాజు, పూల రామాదేవిసతీష్, రాచమల్ల సైదులు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ యువత, ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలి

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**

బడుగు, బలహీన వర్గాల పెన్నిధి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని, నేటి యువత ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ముందుకు సాగాలని మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు నర్రా వినోదమోహన్ రెడ్డి, సర్పంచులు కాటం వెంకటేశం, ఆవుల సుంద రయ్య, ఆవుల సునీత యాదయ్య, నాగంపల్లి శ్యాంసుందర్, రేగులగడ్డ స్వామి, సాగర్ల భానుశ్రీ భిక్షం, గుణగంటి అలివేలు వెంకన్న, మేడి శ్రీలత శ్రీనివాస్ అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి, చిన్నకాపర్తి, సుంకెనపల్లి, ఆరెగూడెం, బోయగుబ్బ, ఉరుమడ్ల, వెంబావి, వట్టిమర్తి గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో సర్పంచులు అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఎంతో కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగాడని, ఆయన ప్రపంచ దేశాలు గర్వించే విధంగా భారత రాజ్యాంగాన్ని రచించి అందరికి స్వేచ్ఛ, హక్కులను కల్పించారన్నారు అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదని.. సామాజిక సమానత్వం, విద్య ఇలా ఎన్నో అంశాలపై పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3తోనే తెలంగాణ స్వరాష్ట్రం ఆకాంక్ష సిద్ధించిందన్నారు. మహనీయుడి ఆశయ సాధన కోసం అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ





డైరెక్టర్ కోనేటి యాదగిరి, పంచాయతీ కార్యదర్శులు కంచర్ల గౌతమ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శారద, వైష్ణవి, ఉపేందర్, వలిగొండ పరమేష్, ఉప సర్పంచులు ఒర్సు సైదులు, కొసనం శేఖర్ రెడ్డి, బొమ్మగోని లింగస్వామి, ఉయ్యాల నరేష్, బెల్లి భవాని, వార్డు సభ్యులు యాదయ్య, ఏర్పుల మల్లేశ్వరి, చేకూరి గణేష్, ఆనగంటి నరేష్, దేశపాక మధు, పెర్క నాగరాజు, రాచమల్ల మహేష్, నందిపాటి శ్రీను, సాపిడి రామకృష్ణ, సాపిడి విజయ్, లడే అనిత, గంగాపురం రాము, మేడబోయిన స్వాతి శ్రీను, మర్రి పూలమ్మ శంకర్, జనపాల శ్రీను, ఎలిమినేటి హరి ప్రసాద్ రెడ్డి, మేడి హరికృష్ణ, నర్రా రాములమ్మ, జాల శిరీష, దామనూరి పృథ్వి, జనార్దన్, నాయకులు, గ్రామస్తులు పట్ల జనార్దన్, నీలకంఠం లింగస్వామి, బెల్లంకొండ రఘు, చుక్క గణేష్, బెల్లంకొండ నర్సింహ, ఈరమల్ల వెంకన్న, ఏర్పుల నరసింహ, బుంగపట్ల తిమ్మయ్య, గంట్ల పుల్లారెడ్డి, రాపోలు శంకర్, నీలకంఠం నరేష్, గుండెబోయిన నరసింహ, మోర రాములు, సప్పిడి లక్ష్మారెడ్డి, కోమటిరెడ్డి ప్రతాప్ రెడ్డి, ఆరూరి కృష్ణయ్య, లడే శ్రీను, మురాల శేఖర్, సాపిడి నరసింహ, సాపిడి అశోక్, బొడ్డు శ్రీను, లింగయ్య, నర్సింహ, శంకర్, యాదయ్య, సత్తయ్య, మర్రి రమేష్, మల్లేష్, రజిత, మునుగోటి సత్తయ్య, వీరస్వామి, కిరణ్, రమేష్, సామాజిక కార్యకర్త పొలిమేర దశరథ, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాటికోల్ గ్రామంలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

. సామాజిక సమానత్వానికి మార్గదర్శి అంబేద్కర్

– బీఆర్ఎస్ నాయకులు షైక్ బురహన్, గాదరి నిరంజన్.

**దేవరకొండ, ఏప్రిల్ 14,ప్రభాత వార్త :** దేవరకొండ మండలంలోని తాటికొల్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, విశ్వరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని మొహ్మద్ బురహన్ తన గురువు కొరెక్క చెన్నయ్య గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలను మా గురువు ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మొహ్మద్ బురహన్, గాదరి నిరంజన్ మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన మహ నీయుడు అంబేద్కర్ అని కొని యాడారు. దేశ భవిష్యత్తును



మార్గనిర్దేశం చేసిన గొప్ప దార్శనికుడు, జ్ఞాన సముద్రుడు బాబాసాహెబ్ అంబేద్కర్అని వారు పేర్కొన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు లభించాయని, ఆయన చూపిన సమానత్వ మార్గం నేటికీ సమాజానికి దిశానిర్దేశం చేస్తోందని తెలిపారు. సమాజంలో సామాజిక సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గాదరి నిరంజన్, వార్డు సభ్యులు సయ్యద్, రవి, చెన్నకేశవులు, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అంబేద్కర్ చూపిన బాటలో లౌకిక విలువలను కాపాడాలి

**నకిరేకల్, ప్రభాతవార్త .ఏప్రిల్ 14,**



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ దేశ సార్వ భౌమత్వాన్ని, లౌకిక భావజాలాన్ని కాపాడుకోవాలని ప్రజా పోరాట సమితి (పీఆర్పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి అన్నారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నకిరేకల్ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి ర్యాలీగా వెళ్లి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశాన్ని సర్వసత్తాక, గణతంత్ర, లౌకిక, సామ్యవాద, ప్రజాస్వామిక దేశంగా తీర్చిదిద్దిందని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను దెబ్బతీసే చర్యలను ప్రజలు గమనించి అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాల దిశగా ప్రజలు ఐక్యంగా నిలిచి దేశ లౌకిక పునాదులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్పీఎస్ జిల్లా నాయకులు నాగిళ్ల యాదయ్య, గాదే ఎల్లేష్, గాదే శ్రీహరి, దొండ నరసింహ యాదవ్, ఏర్పుల లింగస్వామి యాదవ్, మిడిదొడ్డి శేఖర్, కక్కిరేణి శివ, సంజీవరెడ్డి, గ్యార సాలయ్య, దుర్గం సైదులు, ఎఖిల శ్రీనివాస్ ముదిరాజ్, పెరుమాండ్ల సైదులు, పురం రాంబాబు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఆధ్వర్యంలో "రోడ్డు భద్రత" అవగాహన కార్యక్రమం.

**దేవరకొండ, ఏప్రిల్ 14,ప్రభాత వార్త :** దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళి కలో భాగంగా మంగళవారం రహదారి భద్రత అవగాహన కార్యక్రమం, డిపో మేనేజర్ విజయకుమారి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొని ప్రజలలో రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత మైన డ్రైవింగ్ చేయాలని సూచించారు. రహదారి భద్రత మనందరి బాధ్యత అని అన్నారు. ఆర్టీసీ బస్సులలో సురక్షిత ప్రయాణం ఉంటుందని, ప్రయాణి కులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎంఎఫ్ వెలుగు కృష్ణయ్య, ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION MEDCHAL- MALKAJGIRI DIST AT: MEDCHAL.
ARB.CF NO : 234 OF 2025
Between :
M/s. KAPIL CHITS (HYD) PVT. LTD. ...DISPUTANT
AND
Mr. GAJULA AJAY KUMAR & OTHERS ...OPPONENTS
To,
1. Mr. Gajula Ajay Kumar ...
2. Mr. Domakonda Hari Prasad ...
3. Mr. Bompally Srinivas Goud ...
4. Mr. Munagala ...
5. Ms. Vignahala ...
6. Mr. Gajula Vinay Kumar ...
7. Ms. Adam Veena ...
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. 3,73,293/-. You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on Dt. 12-05-2026 at 1.00 PM failing which the matter will be decided ex-parte in accordance with law.
BY ORDER OF THE APPELLATE AUTHORITY
J. SRINIVAS REDDY ADVOCATE, Hyderabad.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**నడిగూడెం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

:భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల వారికి అవకాశాలు కల్పించిన గొప్ప మహానీయులు మన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుధీర్ అన్నారు. మంగళవారం నడిగూడెం మండల వ్యాప్తంగా వాడవాడల అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో ఎంఈ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ కుల మతాలకతీతంగా దేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించారని, మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కూడా అంబేద్కర్ దేవుడిదేనని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం దేశ ప్రజలందరూ పనిచేయాలని కోరారు. అనంతరం జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని



అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్, తహసిల్దార్ సోమపంగు సూరయ్య, యస్ ఐ అజయ్ కుమార్, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, మొలుగూరి సైదులు మాదిగ, ఎంఈఎస్ నాయకులు గంట పంగు నాగరాజు, వార్డు సభ్యులు దున్న లింగయ్య, దున్న మనీషా ప్రదీప్, పోలే బోయిన విజయ నాగరాజు, మామిడి రామకృష్ణ, గుండు మహేంద్ర ప్రసాద్, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవబత్తిని రమేష్ ప్రసాద్, బాణాల నాగరాజు, ఆదిమల్ల సురేష్ కుమార్, గుండు విజయ రామారావు, కాసాని శివకృష్ణ, హైమద్, సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు లావూరి బాలాజీ, దున్నా వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ డాక్టర్ పేరెల్లి కోటి, మాజీ సర్పంచులు దున్నా సుధాకర్, పాత కోట్ల నాగేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ కొరట శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు బోనగిరి ఉపేందర్, షేక్ జలీల్, బీఎస్పీ నాయకులు మాతంగి ఏసుబాబు, సీనియర్ పాత్రికేయులు మొలుగూరి గోపి, నిర్వాహకులు దున్న అభిమన్యు, పందిటి నవీన్ కుమార్, టిడిపి నాయకులు భూరుగడ్డ థామస్, దేవరంగుల వీరన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు దున్న అర్జున్, గంటేపంగు నాగార్జున, దున్న ప్రమోద్, గంటేపంగు నాగరాజు, దున్నా వంశీ, దున్నా రాజా, ఎంఎస్ఎఫ్ నాయకులు వేపూరి రిక్కి, ఎంవీఎఫ్ నాయకులు ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఘన సన్మానం



**నడిగూడెం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**

మండలంలోని ఈకే పేట తండ గ్రామపంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇంటర్మీడియట్ లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులను సర్పంచ్ ధారావత్ వరలక్ష్మి వెంకటరమణ, వార్డు సభ్యులు ఘనంగా సన్మానించారు. వాంకుడోత్ గణేష్, ధారావత్ గోపి, భూక్యహారిక అధిక మార్పులు సాధించడంతో వారిని సన్మానించి మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. గ్రామంలో విశిష్ట సేవలను అందిస్తున్న బానోతు గోపిని సన్మానించి అభినందించారు. అంబేద్కర్ ఆశయాలు సాధించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శోభన్ బాబు, బుజ్జి, లావుడియా ప్రమీల, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

**నడిగూడెం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**



మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లబెల్లి, రత్నవరం, వల్లపురం, రామాపురం తదితర గ్రామాలలో వేడుకలు ఘనంగా జరిగాయి. సర్పంచులు సరోజన, నాగేశ్వరరావు, కేశ గాని సరిత లక్ష్మణ్ గౌడ్, భూత్కూరి వెంకట్ రెడ్డి, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. అందరికీ సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్ దే అన్నారు. రత్నవరంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో వనపర్తి డిటిడిఓ పాతకోట్ల మధు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా చెన్నకేశవపురం, బృందావనపురం, వేణుగోపాలపురం, సిరిపురం, చాకిరాల, శ్రీరంగాపురం తదితర గ్రామాలలో కూడా వేడుకలు ఘనంగా జరిగాయి. సర్పంచులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ప్రపంచ మేధావి డాక్టర్ అంబేద్కర్

**నడిగూడెం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**

ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకొని మేధావులుగా తయారు కావాలని, సమాజానికి ఉపయోగపడాలని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి అన్నారు. పాఠశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మహిళల, బాలికల అభ్యున్నతికి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన రాసిన రాజ్యాంగంతో ఎంతోమందికి ప్రయోజనం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాలకు హక్కులను కల్పించిన మహనీయుడు అంబేద్కర్

**అనంతగిరి ఏప్రిల్ 14 ప్రభాత వార్త:**

డా. బిఆర్ అంబేద్కర్ అణగారిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులను కల్పించిన మహనీయుడని నల్గొండ డీఎస్పీ జీ రవి అన్నారు. మండలంలోని వాయిలసింగారం గ్రామంలో డా. బిఆర్ అంబేద్కర్ ధర్మ పోరాట సమితి ఆద్వర్యంలో నిర్వహించిన డా. బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు నల్లగొండ క్రైమ్ బ్రాంచ్ డీఎస్పీ జి.రవి ముఖ్యఅతిథిగా హాజరై



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ చేసిన సేవలు అపారమని తెలిపారు. ప్రపంచ దేశాల నుండి ఉత్తమ అంశాలను స్వీకరించి భారత రాజ్యాంగాన్ని రూపొందించడం ఆయన గొప్పదనమన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం అందరికీ చేరేలా చేసిన మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు, రచనలు ప్రతి తరానికి మార్గదర్శకమని అన్నారు. రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు సమాన హక్కులు లభించాయని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనేలా అంబేద్కర్ కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంజెఎస్ రాష్ట్ర కో కన్వీనర్ బరిగెల దుర్గాప్రసాద్ మహారాజ్, డాక్టర్ కొమ్ము రాజేందర్ స్థానిక సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ధర్మపోరాట సమితి అధ్యక్షులు కలకొండ భరత్, గౌరవ అధ్యక్షులు కాంపాటి రవిబాబు, బొడ్డుపల్లి శ్రీనివాస్, కలకొండ ప్రభాకర్, ప్రవీణ్, నాగరాజు, మేళ్లచెరువు సింధూర, కంటూ రమాదేవి, గద్దె రఘు, వెంపటి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, గోడపూరి పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ ఆశయాలను సాధించాలి



**చిలుకూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

:డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధించాలని ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ అన్నారు, డాక్టర్ బి. ఆర్ జయంతిని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా జే జే నగర్ కాలనీ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం మాట్లాడుతూ అంటరానితనం వివక్షలపై అలుపెరగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన పూర్తి ప్రదాత భారత రాజ్యాంగ నిర్మత భారతరత్న బాబాసాహెబ్ 135 జయంతి పురస్కరించుకొని మాట్లాడారు, అదేవిధంగా అధికారులు ప్రజాప్రతినిధులు యువత బస్టాండ్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు, తహసిల్దార్ ధ్రువ కుమార్, ఎంఆర్పిఎస్ నాయకులు సిద్దిల శ్రీను, మల్లెపంగు సూరిబాబు, ఎంఈఓ నర్సి రెడ్డి, కాంపాటి రంజిత్ శోభన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రవేశ పరీక్ష కు దరఖాస్తులు చేసుకోవాలి

**నడిగూడెం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

:తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే టి జి ఎస్ డబ్ల్యు ఆర్ జె సి ఈ టి, 2026 ప్రవేశ పరీక్ష నిమిత్తం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గురుకుల విద్యాలయాల సంస్థ డి సి ఓ సిహెచ్. పద్మ తెలిపారు. 202627 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష ద్వారా ప్రతిభా కేంద్రాలు(సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సి ఓ ఈ) రెగ్యులర్ జూనియర్ కాలేజీలు, సైనిక్ కాలేజీలు, ఒకేషనల్ కాలేజీలు, అదేవిధంగా బాలికల కోసం సైన్స్, ఆర్ట్స్ కాలేజీల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈనెల 25 లోపు దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష మే 15న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు అధికారిక వెబ్సైట్లు చూసుకోవచ్చు అని తెలిపారు. దరఖాస్తులను వెబ్ సైట్ల ద్వారానే అందజేయాలని అన్నారు.

## కళ్యాణ మండప నిర్మాణానికి విరాళం



**నడిగూడెం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**

శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి అనుసంధానంగా నిర్మిస్తున్న కళ్యాణమండపం నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. మండలంలోని వేణుగోపాలపురం గ్రామానికి చెందిన వెంపటి యాదగిరి, స్నేహ దంపతులు వారి పిల్లలు అక్షయ, అభిరామ్ లు రూ. 32 వేలు మంగళవారం విరాళంగా అందజేశారు. దాతలు ముందుకు వచ్చి కళ్యాణ మండప నిర్మాణానికి సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు భవిరిశెట్టి వెంకటరత్నం, కొండ వెంకట సత్యనారాయణ, వందనపు దయాకర్, సూర్య ప్రకాష్ రావు, చెన్నూరు వెంకటేశ్వర్లు, దివ్వెల శ్రీనివాసరావు, మహేష్, అప్పారావు, మోహన్ రావు, ఉపేందర్, లోకేశ్వరరావు, చంద్రమోహన్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**పెద్దవూర ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చలకుర్తి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు కీర్తిశేషులు బూరుగు సైదులు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. ఆలోచన విధానం నేటి తరానికి ఆదర్శప్రాయం అని అన్నారు భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో, ప్రభుత్వం లో అంబేద్కర్ గారి ఆశయాలను నిలబెట్టడానికి తప్పకుండ మా వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, ఏఎంసి చైర్మన్ శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ రాజారమేష్, వివిధ రాజకీయ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ లలిత వెంకట్ రెడ్డి, బైకని లక్ష్మయ్య, గగ్గనపల్లి సాంబ రెడ్డి, నాయకులు పగడాల నాగరాజు, భగవాన్ నాయక్, మేరావత్ మునినాయక్, నారాయణ గౌడ్,సైదా బాబు, సంతోష్ కుమార్,అశోక్ నాయక్, హన్మంత్ రెడ్డి, నాగిరెడ్డి, ఉంగరాల శ్రీను, రంగా రెడ్డి, సీతారాం నాయక్, శ్రీను నాయక్, లాలు నాయక్, సర్పంచ్ లు, కౌన్సిలర్ లు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

**త్రిపురారం,ఏప్రిల్ 14. ప్రభాతవార్త:.**

స్వాతంత్ర సమరయోధులు,బహుముఖ ప్రజ్ఞాశాలి, సామాజిక సంస్కర్త, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పలువురు వక్తలు ఆకాంక్షి ంచారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మంగళవారంమండల కేంద్రంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు,పలు కుల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి, విగ్రహానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి అలైవ్ అరైవ్ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ కై గూరి నరేష్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ట్రై కార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాం చందర్ నాయక్, మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ము డిమాళ్ళ బుచ్చిరెడ్డి, దానావత్ భాస్కర్ నాయక్, బారాస మండలం మాజీ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్ భైరం లక్ష్మి ్మ లు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అందరివాడైన అంబేద్కర్ "నేను విగ్రహాలలో లేను విద్యలో ఉన్నాను" అనే ఆయన ఆలోచన విధానంతో బోధించు సమీకరించు



పోరాడు అనే సిద్ధాంతంతో విద్య ద్వారానే సామాజిక రుగ్మతలు రూ పుమాపబడు తాయని అందుకొరకు సామాజిక న్యాయమే ధ్యే యంగా సామాజిక రాజకీయ ఆర్థిక అసమానతలు లేని సమాజం కొరకు అందరూ కృషి చేయడమే ఆయనకు ఘనమైన నివాళులన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల, కుల, ప్రజా సంఘాల నాయకులు అనుము ల శ్రీనివాస్ రెడ్డి, మర్ల చంద్రారెడ్డి, రామచంద్రయ్య, బైరం కృష్ణ అనుముల శ్యాంసుందర్ రెడ్డి, జానకి రామయ్య చౌదరి, మజ్జిగపు వెంకట్ రె డ్డి మడుపు శ్రీనివాస్ మాదిగ, ధైద శీను, దస్తగిరి, జంగిలి శ్రీనివాస్, రవి నాయక్,శంకర్, రెమడా ల రమేష్, జొన్నలగడ్డ నరేష్ తదితరులున్నారు.

## ఉపాధి కూలీలందరికీ పనులు కల్పించాలి

**త్రిపురారం, ఏప్రిల్ 14. ప్రభాతవార్త:.**

గ్రామాలలో వలసలు నివారించేందుకు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డ్ కలిగే అర్హత ఉండి పని అడిగిన ప్రతి కూలికి పనులు కల్పించాలని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. మంగళవారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ పనులు ముగిసినందున కూలీలు మిరపకాయలకు తదితర పనులు నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా గ్రామాలలో కూలీలకు అవగాహన కల్పించి ఉపాధి హామీలో పనులు కల్పించి లేబర్ రిపోర్టింగ్ ని పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. పని ప్రదేశంలో త్రాగునీరు, నీడ తదితర కనీస వసతులు కల్పిస్తూ వేసవి తీవ్రత దృష్ట్యా ఉదయం పూటనే పనులను ప్రారంభించి ఆన్ లైన్ అటెండెన్స్ తీసుకోవాలన్నారు. గుర్తించినపనులను పారదర్శకంగా చేపట్టి కొలతల ప్రకారం గరిష్ట వేతనం 307 రూపాయలు పడేలా చూడాలన్నారు. అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు ప్రారంభమైనందున మండలంలో 21 32 మంది కూలీలు పనులు చేస్తున్నందున వారి రిపోర్టింగ్ ను పెంచేలా ఏపీవో శ్యామల, ఈసీ శంకర్ ఆధ్వర్యంలో రెండు బృందాలుగా మండలంలోని అన్ని గ్రామాలను సందర్శించి క్షేత్రస్థాయిలో పనులను



పరిశీలించి ఉపాధిహామీ పథకం పనులపై కూలీలకు అవగాహన కల్పించాలన్నారు. పనిచేసిన కూలీలకు సకాలంలో వేతనాలు అందేలా చూడాలన్నారు. ఉపాధి హామీ పథకం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులుపని ప్రదేశాలను పరిశీలించాలన్నారు. మండలంలోని లోక్యతండ గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు చల్లటి త్రాగునీరుతో బాటు ఓఆర్ఎస్ పాకెట్లను స్థానిక సర్పంచ్ నేనావత్ జ్యోతి కాంతారావు అందించారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

**త్రిపురారం,ఏప్రిల్ 14. ప్రభాతవార్త:.**

మండల కేంద్రంతో పాటు, మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామం లో పాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మంగళవారం తహశీ ల్దార్ గాజుల ప్రమీల పరిశీలించారు. ఆమె ఈ సందర్భంగా ధాన్యం రాసు లను పరిశీలించి రైతులు, నిర్వాహకులతో మాట్లాడారు. మండలంలోని మూడు పా క్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 6 ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు ఐకెపి ఆధ్వర్యంలో 4 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినందున రైతులు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు మేరకు 17!! లోపు తేమ, తాలు లేని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందాలన్నారు. సకాలంలో కాంటాలు వేసి ఎగుమతులు, దిగుమతులను పర్యవేక్షి ంచి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. రైతులు నిర్వాహకులకు సహకరించి తమ దాన్యాన్ని కల్లాల వద్దనే ఆరబెట్టుకుని కాంటాలు వేసేంతవరకు వారి బాధ్యత ని, నిర్వాహకులు టార్పాలిన్ పట్టాలను అందుబాటులో పెట్టుకోవాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలోప్యా డి క్లీనర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆమె వెంట ఎం ఆ ర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్, సీఈఓ గోవర్ధన్ సిబ్బంది నాగయ్య తదితరులున్నారు.



# నాగార్జున సాగర్ వార్త

## డా.బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నివాళులు



**తిరుమలగిరి సాగర్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

మండలంని శిల్గాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కమ్మంపాటి శ్రీను అధ్యక్షతన నిర్వహించిన డా.బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలలో పాల్గొని, నివాళులు ఆర్పించి, ఈ సందర్భంగా మాట్లాడుతూ మహనీయుడు అంబేద్కర్ త్యాగఫలం మనమందరం ఈ రోజు అనుభవిస్తున్న హక్కులు మరియు స్వేచ్ఛ వాయువులు. దళిత బహుజన వర్గలా అభ్యున్నతికి అలుపెరగని కృషిచేసిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడుతూ ఆయన ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ పునరాంకీంతం కావాలని పిలుపునిచ్చిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ఈ కార్యక్రమంలో, గ్రామ పంచాయతి సెక్రటరీ, మాజీ సర్పంచ్. తుడం రమణ ముత్తయ్య, వార్డు మెంబర్స్ కమ్మంపాటి పుల్లయ్య, తాడూరి రాజయ్య, వెంకన్న, చిమట వెంకన్న యాదవ్, ఎరుకల లలిత, డీలర్ నరసింహ, బొడ్డుపల్లి నరసింహ్మా చారి, కొర్రపిడత మల్లయ్య యాదవ్, వల్లందాస్ సైదులు గౌడ్, బుర్రి వెంకన్న యాదవ్, ఎర్ర సముద్రం చైర్మన్ చింతకాయల శ్రీను,హెల్పర్ వెంకటయ్య, మోలానా,దేవిడ్ రాజు,బొమ్మపాల జనార్ధన్, మహిళలు, గ్రామ పెద్దలు, చిన్నారులు మరియు యువత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 14**

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలనీలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నందికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ రఘువీర్ బిన్నీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు.ఈ సందర్భంగా అంబేద్కర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జానారెడ్డి మాట్లాడారుఅంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,నందికొండ మున్సిపాలిటీ చైర్మన్ మానస స్వర్ణ సుమన్,వైస్ చైర్మన్ రాజా ప్రసాద్,వివిధ వార్డుల కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ,మంద గౌతమి,పాయార్డు బాబురావు,ఆంగోతు చందులల్,మైలపల్లి జానకి,నకిరేకంటి రమణ,వి వినిష,పగడాల నాగరాజు,పట్టణ ఓబీసీ నాయకులు జంగన్న,మైనార్టీ నాయకులు ముజీబ్,యం వెంకటేష్,నకిరేకంటి సైదులు,కోదండరావ్, పాండు,చుక్క ప్రభాకర్,మర్రి నరేందర్, భూపతి రవి,పోలేని యాదగిరి ఆదాసు విక్రమ్,నక్క కిశోర్,అందుగుల రాజీవ్రాహుల్,పెరిపోగు రాజేష్,కొమ్ము ఉదయ్వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## డ్రైనేజ్ పనులను పరిశీలించిన సర్పంచ్

కొండమల్లేపల్లి,ఏప్రిల్14,ప్రభాతవార్త:



కొండమల్లేపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని డ్రైనేజ్ పనులను 8,10 వార్డులలో సర్పంచ్ యుగంధర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ముఖ్యంగా కొండమల్లేపల్లిలో డ్రైనేజీ సమస్యతో వార్డు ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలుసుకొని ఆయన పనులను చేయిస్తున్నారు.దేవరకొండరోడ్డు రైస్ మిల్ వెనక భాగాన డ్రైనేజీ పనులు కొన్ని రోజుల నుండి సర్పంచి యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.వార్డు ప్రజలు సర్పంచ్‌తో మాట్లాడుతూ గత పాలకులకు సమస్యలను పరిష్కరించలేదని,ఎన్నిసార్లు వారి దృష్టికి తీసుకెళ్లిన స్పందించకపోవడం చాలా బాధగా ఉండేదని అన్నారు.సర్పంచ్‌గా యుగేందర్‌రెడ్డి వచ్చిన తర్వాత ఇక్కడ కంప చెట్లు పందులు,కోతులు,కుక్కలు లేకుండా చేశారని,ఇప్పుడు డ్రైనేజీ పనులు ప్రారంభించి కాలనీవాసుల సమస్య పరిష్కరిస్తున్నందుకు సర్పంచ్‌కి వారు ధన్యవాదాలుతెలియజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ ఇక్కడ 8.9.10 వార్డులలో కాకుండా మిగతా వార్డులలో మొత్తం డ్రైనేజీ పనులను శాశ్వతంగా పరిష్కారిస్తానని అన్నారు.కొండమల్లేపల్లిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన కర్తవ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పద్మ వెంకటయ్య బిజిలి లింగం,వస్కుల శీను,గంట మల్లేష్,కాంట్రాక్టర్ వెంకటేష్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు

మర్రిగూడ,ఏప్రిల్14,ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ రచయిత,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మర్రిగూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మన దేశానికి ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రాసిన గొప్ప నేత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌అని,ఆయన వేసిన బాటలోనే ఇప్పటికీ మనం నడుస్తున్నామని తెలిపారు.ఆయన ఆచరణాలను పాటిద్దాం అని సూచించారు.అనంతరం బస్టాండ్ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడ ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంపు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మునయ్య,మాజి సర్పంచ్ నల్ల యాదయ్య గౌడ్,సూపరెండేంట్ యాకుబ్,కార్యదర్శి యూసుఫ్,వార్డ్‌సభ్యులు యండి జమీర్,మహేశ్వరం యాదమ్మ రమేష్,నల్ల చంద్రశేఖర్ గౌడ్,సిలివేరు రఘు,తిరుమని అంజమ్మ,పందుల రాములుగౌడ్,అంగడివాడి టీచర్లు,ఆశవర్కర్స్,పాత్రికేయులు మహేశ్వరం సతీష్,గునుగంటి యాదయ్య,గొట్టిముక్కుల ప్రకాష్,ఈద రాములు,అమంచ రమేష్,పల్లె ప్రవీణ్,యూసుఫ్,ఎడ్ల ముత్తయ్య,అబ్రహం,నజీర్, ఆర్నల్,రవి,నగేష్,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## హోరెత్తిన అంబేద్కర్ జయంతి వేడుకలు



మర్రిగూడ,ఏప్రిల్14,ప్రభాతవార్త:

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మర్రిగూడ మండలంలో ఆయా గ్రామాలలో ర్యాలీలు,శోభాయాత్రలు,వేడుకలతో ఘనంగా వేడుకలను మంగళవారం నిర్వహించారు.రామ్‌రెడ్డిపల్లి సర్పంచ్ లపంగి నరసింహ,మాల్ మార్కెట్‌కమిటీ ఉపాధ్యక్షులు నక్క శ్రీనివాస్ ఆధ్వర్యంలో శోభాయాత్ర,మేటిచందాపురం సర్పంచ్ పదం రవి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు,శివన్నగూడ,ఎరుగండ్లపల్లి గ్రామాలలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్,శివన్నగూడ సర్పంచ్ రాపోలు యాదగిరి,మాజీ సర్పంచ్ జంగిలి లక్ష్మీ ్మ ప్రసన్న రవి,మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య,సిరిపంగి శ్రీనివాస్,ఏర్పుల యాదయ్య ఉప సర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డి,ఎండి యాసీన్,వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చండూరు రూరల్,ఏప్రిల్14,ప్రభాతవార్త:

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం బంగారిగడ్డ కాంగ్రెస్‌పార్టీ నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.పల్లె శ్రీలత రాజుకు రూ.34,500,నాగలగాని పల్లవికి రూ.27,000, దేశిడి రాములుకు రూ.40,000,పల్లె ఇస్తారికి రూ.24,000,మునుకుంట్ల రేణుకకు రూ.60,000,బోయపల్లి పద్మ రూ,10,000,మొత్తం రూ.19,5,500 మంజూరు అయ్యాయి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మాజీ మండల అధ్యక్షులు పల్లె వెంకన్న, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డు ప్రభాకర్,జిల్లా మాజీ కార్యదర్శి ఇర్గి రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి నర్సింహ్మా,వార్డ్‌సభ్యులు సల్వాది కవిత మహేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయపల్లి సైదులు,బొడ్డు ముత్తయ్య,సుంకరి శివనారి,పల్లె యాదయ్య, కొన్ రెడ్డి నర్సింహ్మా,ఇరిగి నర్సింహ్మా,ఇరిగి సాల్మన్,సల్వాది గౌతమ్,ఇరిగి శ్రవణ్, యూసుఫ్,బోయపల్లి సందీప్,నలపరాజు మహేష్,జక్కలి శ్రవణ్,జంగం రవి,జగటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి



చండూరుఏప్రిల్14,ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం మండలంలోగల గుండ్రపల్లి గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కురిపాటి గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు,కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కాసాల పాండురంగారెడ్డి,ఉపాధ్యక్షులు కురుపాటి శ్రీను,కాంగ్రెస్ నాయకులు ఎలవర్తి శ్రీను,కురుపాటి పరమేష్,ఎలవర్తి రవి,కురుపాటి రాములు,సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి

కొండమల్లేపల్లి,ఏప్రిల్14,ప్రభాతవార్త:



కొండమల్లేపల్లి మండలంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను దళిత,ప్రజా సంఘాలు,ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అణగారిన వర్గాల అభ్యున్నతికోసం అలుపెరగని కృషి చేసిన మహనీయుడని కొనియాడారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిఉత్సవాల సందర్భంగా కొండమల్లేపల్లిలో సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి,చెన్నారం గ్రామ పంచాయతీలో రమావత్ తులసిరాం, కేశ్యతండాలో సర్పంచ్ రామావత్ రాజు,చిన్న ఆడిచర్లపల్లిలో సర్పంచ్ పందుల వెంకటయ్య,కోలుముంతల పహాడ్‌లో సర్పంచ్ రమావత్ సరస్వతీ రవి నాయక్,వస్నుల బక్కలయ్య,కోట్ల జగదీష్,ఎదుల్ల ఎల్లయ్య,ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొని ఘనంగా నిర్వహించారు.






## వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి....



చింతపల్లి,ఏప్రిల్14,ప్రభాతవార్త:

ప్రజలు వేసవిలో వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలుతీసుకోవాలని డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ సూచించారు.మంగళవారం మండలపరిధిలోని వీటినగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేసి,రికార్డులను పరిశీలించారు.డా. బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు.అనంతరం వీటి నగర్,మర్రిగూడ,నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటుచేసి,అంశాలవారిగా రివ్యూ నిర్వహించి మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,అన్ని ఆరోగ్యకేంద్రాలలో ఓఆర్ఎస్ నిల్వలను ఉంచాలని ఆదేశించారు.వేసవిలో ఎండతీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో తగిన రక్షణ చర్యలు తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.గర్భిణులు,బాలింతలు,స్కూల్ పిల్లలకు వడదెబ్బ నుంచి రక్షణ పొందేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు.ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్,ఆరోగ్య కార్యకర్త,అశ కార్యకర్తలు సమన్వయంతో గర్భిణులు,బాలింతలకు నిరంతరం పరీక్షలు నిర్వహించాలన్నారు. రక్తహీనత,పోషకాహారంపై అవగాహన కల్పించాలన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లోకే కాన్పులకు వచ్చేలా గర్భిణులకు అవగాహన కల్పించాలన్నారు. వారి వెంట డా.వంశీ కృష్ణ,డా.శాలిని, డా.తరుణ్,డా. ఇష్రత్,డా.దీపక్, సూపర్వైజర్ పద్మ,స్టాఫ్ నర్స్ పావని,ఆరోగ్య సిబ్బంది వున్నారు.

## యరగండ్లపల్లిలో చలివేంద్రం ప్రారంభం



మర్రిగూడ,ఏప్రిల్14,ప్రభాతవార్త:

ఎండలు మండిపోతున్న ప్రస్తుత వేసవి కాలంలో,ప్రజలు ఎదుర్కొంటున్న దాహార్తిని ముందుగానే గుర్తించి,యరుగండ్లపల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ గ్రామంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడంపట్ల,సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.సమాజ సేవలో ఎప్పుడూ ముందుండే సర్పంచ్,బాటసారులు,గ్రామ ప్రజల సౌకర్యార్థం,మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.వేసవి ఎండల్లో అల్లాడిపోయే ప్రయాణికులకు,స్థానిక ప్రజలకు ఈ చలివేంద్రం ఒక వరప్రసాదమని,ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించే సర్పంచ్ సంతోష్‌యాదవ్ చొరవ నిజంగా కొనియాడదగినదని గ్రామస్థులు కృతజ్ఞతాపూర్వకంగా కొనియాడుతున్నారు.మాజీ మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్‌తో కలిసి ఆయన ఈ చలివేంద్రాన్నిప్రారంభించడం సంతోషకరమని,ప్రజా ప్రతినిధులు ప్రజల ప్రాథమిక అవసరాలపట్ల ఇంతటి బాధ్యతతో వ్యవహరించడం స్ఫూర్తిదాయకమని పలువురు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్ చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలపై కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహనీయుల విగ్రహాలు చరిత్రకు నిదర్శనం

ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిన అంబేద్కర్

సొంత నిధులతో ఏపూర్‌లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

ఎన్నికల్లో హామీ ఇచ్చి అమలు చేసిన సర్పంచ్ మహేష్ గౌడ్

అంబేద్కర్ జయంతి సందర్భంగా.. విగ్రహావిష్కరణ చేసిన సర్పంచ్



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** మహనీయుల విగ్రహాలు వారి గొప్పతనాన్ని, చరిత్రను తరతరాలకు తెలియజేసే నిదర్శనాలుగా నిలుస్తాయని ఏపూర్ సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్ అన్నారు. దేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పుతూ రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత శిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. చిట్యాల మండలం లోని ఏపూర్ గ్రామ సర్పంచిగా తనను గెలిపిస్తే సొంత డబ్బులతో గ్రామంలో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని పంచాయతీ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన హామీని ఆయన నిలబెట్టుకున్నారు. ఈ మేరకు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సుమారు రూ. 2లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మంగళవారం మహనీయుడి 135వ జయంతి సందర్భంగా పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులతో కలిసి సర్పంచ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి పుష్పాంజలి ఘటించి మాట్లాడారు. బాల్యం నుంచి వివక్షను ఎదుర్కొంటూ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి, బహుజనుల పొద్దుపొడుపు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ వాదం పీడిత, తాడిత జనులకు ప్రాణనాదమని పేర్కొన్నారు. అడుగంటిన జాతుల్లో జ్ఞానజ్యోతిని నింపిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ ఆలోచనలు, ఉద్యమాలు ఇప్పటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. పౌరుడి నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి అని చాటి చెప్పిన మహామేధావి అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ప్రజలంతా ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం కేకు కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాలెం మల్లేష్ గౌడ్, ఉపసర్పంచ్ ఉప్పల సైదులు, వార్డు సభ్యులు తఠ్ర వెంకన్న, ఎన్నమల్ల సతీష్ వలిగొండ సునీత నరసింహ పాలెం శ్రీకాంత్ ఎరసాని ఎల్లయ్య వలిగొండ లక్ష్మయ్య నాయకులు, గ్రామస్తులు ఉప్పల అంజయ్య, ఎరసాని గోపాల్, మునుకుంట్ల శ్రీనివాస్, గడకారి చంద్రయ్య, గోపగోని శేఖర్, అంతటి నరేష్, వలిగొండ శంకర్, వలిగొండ సోమయ్య, ఎరసాని సైదులు, సురిగి లింగస్వామి, వలిగొండ నరసింహ, పాలెం శంకరయ్య, మందుల నరసింహ, గొలనుకొండ కృష్ణ, పాలెం నరేష్, చాంద్ పాషా, పాలెం దాసు, మునుకుంట్ల స్వామి, ఎల్లంకి నరసింహ చారి, బియ్యపు రాములు, ఔపిక్, బండ వెంకటేష్, గుమ్మి సత్తిరెడ్డి, మందుల లక్ష్మణ్, బొంగు శ్రీను, ఉప్పల లక్ష్మయ్య, మన్నె అంజయ్య, తఠ్ర ఐలయ్య, మన్నే శ్రీరాములు, తఠ్ర శ్రీశైలం, తఠ్ర మహేష్, తఠ్ర కృష్ణ, తఠ్ర కొండయ్య నాగరాజు, ఎనమల్ల నవీన్, దేవతల వంశీ, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే గొప్ప మేధావి అంబేద్కర్

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**



దేశానికి దిక్సూచి అయిన రాజ్యాంగాన్ని రూపొందించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే గొప్ప మేధావిగా గుర్తింపు పొందారని సర్పంచ్ బత్తుల లక్ష్మిప్రసన్న నర్సింహ గౌడ్, గేవా అధ్యక్షుడు రెడపాక యాదయ్య అన్నారు. రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం, గుండ్రాంపల్లి ఉద్యోగుల సంక్షేమ సంఘం (గేవా) కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన వేడుకల్లో వారు పాల్గొన్నారు. ఈసంద ర్భంగా అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆనాడు మహనీయుడు అంబేద్కర్‌కు కనీస అవసరాలు లేకున్నా ఉన్నత చదువులు చదివి భావిభారత తరాలకు ఉపయోగపడేలా రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. భారత రాజ్యాంగ వ్యవస్థకు రూపకల్పన చేయడంతోపాటు విలువలకు, చట్టబద్ధమైన పాలనకోసం ఎంతో కష్టపడి అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. ఆయన కృషితోనే మనం రిజర్వేషన్లు, ఉద్యోగాలు అనుభవిస్తున్నమన్నారు. మహనీయుల ఆశయాలు విద్య ద్వారానే సాకారం చేయవచ్చున్నారు. వారి ఆశయాలను సాధించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన దిశగా నేటి యువత నడుం బిగించాలన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం. కృష్ణయ్య, ఉపసర్పంచ్ ఆకుల కృష్ణ, వార్డు సభ్యులు బడే రవి, కుంభం కిష్టయ్య, రత్నం నాగరాజు, రాచకొండ శ్రీను, కుర్మతి భిక్షపతి, ఉద్యోగుల సంఘం కోశాధికారి పంతంగి వెంకటేష్, మాజీ అధ్యక్షులు మారుపాకల అంజయ్య, కార్యదర్శి గోపగోని కృష్ణయ్య, అసోసియేట్ కార్యదర్శి గరిషె రామస్వామి, పిఆర్ఓ బొడిగె యాదయ్య, సాంస్కృతిక కార్యదర్శి అన్నెబోయిన రమేష్, కమిటీ సభ్యులు గోపగోని శ్రీనివాస్, మహమ్మద్ ఆరిఫ్, వివిధ పార్టీల నాయకులు నమ్ముల విజయ్ కుమార్, ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, బత్తుల వెంకటేష్, కత్తుల లింగస్వామి, బుస్సు శ్రీనివాస్, బొడిగె సైదులు, చెరుకు స్వామి, కొయగూర నర్సింహ, బొడిగె లక్ష్మయ్య, బండ అంజయ్య, దోర్నాల రామచంద్రం, బొడిగె ప్రభాకర్, భీమిడి చిన్న వెంకట్ రెడ్డి, గోపగోని నర్సింహ, రత్నం నర్సింహ, దుబ్బ కుమారస్వామి, గోపగోని లింగస్వామి, గరిషె లింగస్వామి, కాసర్ల నర్సింహ, బుస్సు భిక్షపతి, సాయిలు, లక్ష్మయ్య,అన్నెబోయిన రమేష్, బిల్ కలెక్టర్ మేడి సుధాకర్, సిబ్బంది యాదయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

**నార్కట్పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 14**

నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి ఆర్టీసీ డిపోలో మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఎస్సీ/ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ (2409/90) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు బీమనపల్లి రామచంద్రం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ కేవలం భారత రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా దేశానికి జ్ఞానం, సమానత్వం, న్యాయం అనే మూడు ప్రధాన సూత్రాలను అందించిన మహానేత అని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, గౌరవం కల్పించే గొప్ప గ్రంథమని, అదే దేశాన్ని శక్తివంతమైన ప్రజాస్వామ్యంగా నిలబెట్టిందని తెలిపారు. భారత అభివృద్ధి విద్య, అవగాహన, సామాజిక న్యాయం మీద ఆధారపడి ఉంటుందని, అంబేద్కర్ ఆలోచనలు యువతకు మార్గదర్శకమని అన్నారు. సమాజంలో ఇంకా ఉన్న అసమానతలను తొలగించేందుకు యువత ముందుండాలని, జ్ఞానం ద్వారానే నిజమైన స్వేచ్ఛ సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి లింగాల వేణుగోపాల్, డిపో ఇంచార్జి మదనచారి, గ్యారేజ్ అసిస్టెంట్ మేనేజర్ బెల్లి సత్తయ్య, సీనియర్ అసిస్టెంట్ జి. విజయ్ కుమార్, డిపో అసిస్టెంట్ సెక్రటరీ బడే బోగేష్, కోశాధికారి గడ్డం ముత్యాలు, జిల్లా అసిస్టెంట్ సెక్రటరీ వంటెపాక అనిల్ కుమార్, రాష్ట్ర నాయకులు పందుల యాదయ్య, జిల్లా నాయకులు రవీందర్, ఏడీసీ కర్ణాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






## బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్, ప్రభాతవార్త .ఏప్రిల్ 14,** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నకిరేకల్ పట్టణంలోని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. అలాగే నకిరేకల్ మండలంలోని చందుపట్ల గ్రామంలో నిర్వహించిన వేడుకలలో ఆయన పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పూజర్ల శంబయ్యా .మున్సిపల్ చైర్ పర్సన్ రజిత .శ్రీనివాస్ గౌడ్ సిఐ .హరిబాబు .మాచర్ల సైదులు .నకిరేకల్ మండల అధ్యక్షులు. ఎస్ పాదం. పన్నాల రాఘవరెడ్డి. కాశీరాం. గాజుల సుకన్య శ్రీనివాస్. గడ్డం స్వామి .బానోతు వెంకన్న .రాజు .సాయి కృష్ణ. వెంకన్న గౌడ్ .ఉత్తరమ్మ. తదితరులు పాల్గొన్నారు అనంతరం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలోనే ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు.

## జార్జిరెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేయాలి

ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్, ప్రభాతవార్త .ఏప్రిల్ 14,**విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాడిన జార్జిరెడ్డి ఆశయసాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ అరుణతార జార్జిరెడ్డి వర్ధంతిని నకిరేకల్ పట్టణంలోని ప్రధాన కూడలిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జార్జిరెడ్డి చిత్రటానికి ఆయన పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే మాట్లాడుతూ 1970లో ఉస్మానియా యూనివర్సిటీలో పేద విద్యార్థుల గొంతుకగా విద్యార్థుల తరపున పోరాటం చేసిన జార్జి రెడ్డి త్యాగం, సమాజంలో సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. జార్జిరెడ్డి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం పూజర్ల శంబయ్య. మున్సిపల్ చైర్ పర్సన్ .రజిత శ్రీనివాస్ గౌడ్. నకిరేకల్ మండల అధ్యక్షులు ఏసు పాదం .పన్నాల రాఘవరెడ్డి .గాజుల సుకన్య శ్రీనివాస్ .యాట మధు .రామ్ రెడ్డి. జానకి రామ్ రెడ్డి .గడ్డం స్వామి .భాస్కర్ .సాదుల నరసయ్య .సైదులు .చిరంజీవి. లింగయ్య . కృష్ణ . వెంకటరమణ. తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**అంబేద్కర్ స్ఫూర్తితో జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి**

**రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్గొండ టౌన్ ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే చిన్న రాష్ట్రాలు వచ్చాయని, అందువల్లనే అభివృద్ధి సాధ్యమైందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం డిఈఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, విద్య కోసం ఎంతో కృషి చేసిన అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని నల్గొండ జిల్లాలో విద్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలను 13 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడమే కాకుండా, ఇంటర్ జూనియర్ కళాశాలను అభివృద్ధి చేయడం జరిగిందని, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, అంబేద్కర్ స్ఫూర్తితో అందరూ చదువుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులమతాలకు అతీతంగా అందరికీ రేషన్ కార్డులను ఇస్తున్నదని, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసి అన్ని కులాల, మతాల వారికి ప్రవేశం కల్పించడం జరుగుతున్నదన్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున తెలంగాణ మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని, వీటన్నిటి ద్వారా అందరూ చదువుకోవాలని పిలుపునిచ్చారు. డీఈఓ కార్యాలయ చౌరస్తాను అభివృద్ధిపరిచి సుందరీకరించి అంబేద్కర్ సర్కిల్ గా నామకరణం చేయనున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, విశాంత ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, వివిధ దళిత సంఘాల నాయకులు, తదితరులు ఈ సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్ అధికారులు, వివిధ దళిత సంఘాల నాయకులు, తదితరులున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.

# కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా కొనుగోలు చేయాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**



**నల్గొండ.( తిప్పర్తి) .ప్రభాతవార్త .ఏప్రిల్ 14** మంగళవారం అయన నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధాన్యం రాశులను, రికార్డులను, ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు రికార్డుల ద్వారా తనిఖీ చేసి తెలుసుకున్నారు.వచ్చిన ధాన్యాన్ని సీరియల్ నెంబర్ ప్రకారం కొనుగోలు చేసి లారీల ద్వారా మిల్లులకు పంపించాలని, ఎక్కడ సమస్య రాకుండా చూడాలని తెలిపారు. ఈ రబీలో ధాన్యం కొనుగోలుకు గాను, జిల్లాలో 426 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించగా, ఇప్పటివరకు 286 కేంద్రాలు ప్రారంభించామని, రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ఏలాంటి ఇబ్బందులు లేకుండా రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో తూకం, తేమ కొలిచే యంత్రాలు, టార్పాలిన్లు అన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మిల్లర్లు ధాన్యం అన్లోడ్ చేసుకునేందుకు ఇబ్బందులు సృష్టించకుండా మిల్లర్లతో సీజన్ కు ముందే మాట్లాడడం జరిగిందని, అలాగే ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతున్నదని, ధాన్యం విషయంలో రైతులకు ఇబ్బంది లేకుండా మిల్లర్లు వెంటనే దించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులకు మిల్లులలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఒక అధికారిని నియమించడం జరిగిందని, సాంకేతిక సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారని, ఎక్కడైనా ధాన్యంలో తూకం, తాలు, తరుగు వంటి సాంకేతిక సమస్యలు వచ్చినట్లయితే ఈ బృందం తనిఖీ చేసి ఎప్పటికప్పుడు సమస్యను పరిష్కరించే చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు తనిఖీ చేసిన అనంతరం ఎక్కడైనా నాణ్యత ప్రమాణాలకు అనుకూలంగా లేని ధాన్యం ఉన్నట్లయితే వాటిని తూర్పారబట్టించడం, తేమలేకుండా ఎండ పెట్టించడం వంటివి జరుగుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ తిప్పర్తి లోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించి పెండింగ్లో ఉన్న పనులు అన్నిటిని వెంటనే పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్ ను ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**. దేవరకొండ, ఏప్రిల్ 14,ప్రభాత వార్త :**

మంగళవారం దేవరకొండ పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ఘన నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాల ప్రజలకు హక్కులు పంచిన సమ సమాజ స్వాప్నికుడు అంబేద్కర్ అని ఆయన అన్నారు.భారత రాజ్యాంగానికి రూపకల్పన చేసిన మహా మేధావి అని అయన స్ఫూర్తితోనే తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలన సాగిందని గుర్తు చేశారు.కుల వివక్షకు తావులేకుండా అత్యున్నత విలువలతో కూడిన లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక దేశంగా భారతదేశాన్ని తీర్చి దిద్దేందుకు బాబాసాహెబ్ అనుసరించిన ఆశయాలు కార్యాచరణ మహోన్నత మైనవన్నారు. ఆయన దార్శనికత మూలంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు రాజ్యాంగబద్దంగా సాధ్యమైందని తెలిపారు. సబ్బండ వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలను అయన స్ఫూర్తితోనే కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుపరిచిందని గుర్తు చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసి, సబ్బండ వర్గాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం కోసం బీఆర్ఎస్ సర్కార్ ప్రాధాన్యతాక్రమంలో అమలు పరచిన ఆర్థిక, సామాజిక విధానాలలో బాబాసాహెబ్ ఆశయాలు ఇమిడి ఉన్నాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ సర్కార్ దళితుల అభివృద్ధి కోసం వారి జనాభా నిష్పత్తి ప్రకారం ప్రత్యేక ప్రగతినిధి ( ఎస్సీ సబ్ ప్లాన్) చట్టం ఏర్పాటు చేసిందన్నారు. దళిత పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన టీఎస్ ప్రైడ్ కార్యక్రమం సత్ఫలితాలను ఇచ్చిందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు నెలకొల్పే దళిత పారిశ్రామిక వేత్తలకు బీఆర్ఎస్ ప్రభుత్వం పావలా వడ్డీకే రుణాలను అందించిందన్నారు. మార్కెట్ కమిటీల్లో కాంట్రాక్టు పనుల్లో దళితులకు రిజర్వేషన్లు కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. ఎస్సీ, ఎస్టీల విద్యాభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గురుకులాలు సాధించిన అద్భుత విజయాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. బీఆర్ఎస్ సర్కార్ గురుకులాలల్లో నాణ్యమైన విద్యను అందించిందన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో దళిత, గిరిజన బిడ్డలు ఉన్నత శిఖరాలకు ఎదుగు తుండడాన్ని ప్రపంచం ప్రశంసిస్తున్నదని తెలిపారు.ఆయన బోధనలను, ఆశయాలను, విలువలను భావితరాలకు అందించేలా హైదరాబాద్ నగరం నడిబొడ్డున 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరుపెట్టి వారికి సమున్నత గౌరవాన్ని కల్పించింది బిఆర్ఎస్ ప్రభుత్వం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎస్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు, కౌన్సిలర్లు కేతావత్ రుప్లా,పొట్ట మురళి, పొట్ట మధు,బొడ్డుపల్లి కృష్ణ, బురాన్, గండూరి లక్ష్మణ్,వడత్య గణేష్,ముదిగొండ హరిదాస్, గోరేటి జైపాల్,నేనవత్ నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.




# అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్

**దేవరకొండ, ఏప్రిల్ 14,ప్రభాత వార్త :**



ఈ శతాబ్దపు మహా మేధావి,కోట్లాది బ్రతుకుల్లో భరోసాగా అన్నపు కంచంలో మెతుకై మెరిసిన అన్నార్తుల ఆశా దీపమైన డా..బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం దేవరకొండ పట్టణంలో బస్టాండ్ ఆవరణంలో ఉన్నటువంటి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి సేవలు కొనియాడిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దేవరకొండ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మహత్తర విలువలను మన రాజ్యాంగం ద్వారా అందించిన మహనీయుడని కొనియాడారు. ఆయన చూపిన మార్గం సమాజానికి ఎల్లప్పుడూ దిశానిర్దేశం చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు.ఆశయాలకు అనుగుణంగా అందరికీ సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణం కోసం మనమంతా కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, నియోజక వర్గ ముఖ్య నాయకులు, అంబేద్కర్ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్ల , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉమ్మడి చందంపేట మండలంలో ఎమ్మెల్యే పర్యటన

**ప్రభాత వార్త ఏప్రిల్ 12 చందంపేట.**



ఉమ్మడి చందంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో నేడు పర్యటన....దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ కార్యక్రమాలు ఉదయం 9:00 గంటలకు దేవరకొండ మండలంలోని కొండభీమన పల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఉదయం 10:00గంటలకు నేరేడుగొమ్ము మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సమాఖ్య సంఘ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారు. తదనంతరం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఉదయం 11:00 గంటలకు నేరేడుగొమ్ము మండల ఎంపిడిఓ కార్యాలయంలో గ్రామాలలో మోలిక సదుపాయాల కల్పనపై మండల అధికారులు మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1:30 గంటలకు చందంపేట మండలంలోని పోలేపల్లి శ్రీ రోడ్డు వద్ద వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 2:00 గంటలకు చందంపేట ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామాలలో మోలిక సదుపాయాల కల్పనపై మండల అధికారులు మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు

## అంబేద్కర్ ఆశయాల సాధననే మా ధ్యేయం

**బీబీనగర్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధననే మా ధ్యేయమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని నెమురగొముల గ్రామంలో ఏర్పాటు చేసిన భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ చూపించిన మార్గం దేశ ప్రజలకు ఎల్లప్పుడూ దిశా నిర్దేశం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ ఎర్రబోతు స్వర్ణలత కృష్ణ, ఉపసర్పంచ్ పాలకూర సాయి గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు. బీబీనగర్ లో... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన



కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, నాయకులు గోలి నరేందర్ రెడ్డి, రాములు నాయక్, గూడూరు నిఖిల్ రెడ్డి, బెండ ప్రవీణ్, సోమశివ, ఎండి అక్బర్, ఎం డి మోహన్, నవీన్, మహేందర్, అంబేద్కర్ కమిటీ సభ్యులు బెజ్జంకి శ్రీనివాస్, కట్ట రాజేందర్, కట్ట వినోద్, ప్రభాకర్, సిలువేరు కవితా మహేష్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ కలలుగన్న సమాజ స్థాపనకు కృషి చేయాలి

**రామన్నపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**

అంబేద్కర్ కలలుగన్న సమసమాజ స్థాపన కోసం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని, ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి సీనియర్ నాయకులు, మాజీ ఎం.పీ.టీ.సీ కన్నెకంటి వెంకటేశ్వరా చారి కోరారు. మంగళవారం డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మునిపంపుల గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని కొనియాడారు. దేశం లో ప్రతి రాజకీయ పార్టీపై అంబేద్కర్ ప్రభావ ముందని, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ చిత్రపటాన్ని పార్లమెంట్లో ఏర్పాటు చేసిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అవకాశం వచ్చిన ప్రతిసారి డాక్టర్ అంబేద్కర్ వారసత్వాన్ని బీజేపీ గౌరవించిందని, 1990లో బీజేపీ



మద్దతుతో ఉన్న ప్రభుత్వం ఆయనకు అత్యున్నత భారతరత్న పురస్కారాన్ని ప్రదానం చేసిందని తెలిపారు. అంబేడ్కర్ జీవితానికి సంబంధించి ఐదు ప్రధాన ప్రదేశాలను గుర్తించి పంచతీర్థాలుగా అభివృద్ధి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ యాదాసు లక్ష్మణ్, సీనియర్ నాయకులు డోగిపర్తి భాస్కర్, ఏలూరు రవి, సిందం లింగయ్య, గుండాల అంజయ్య, చోల్లేటి చంద్రశేఖరాచారి, బూడిద కిరణ్, కర్నాటి నరేష్ నేత, కర్నాటి రాము, బూడిద మల్లేష్, పాలాల శేఖర్, కూరెళ్ళ రామకృష్ణ, గాదే స్వామి, సురపల్లి వీరేందర్, బూడిద గణేష్ ,కన్నెకంటి వేణు, మాధవ్ తదితరులు పాల్గొన్నారు

## తాజ్ పూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

డా, బి. ఆర్ అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకొని భువనగిరి మండలం తాజ్ పూర్ లో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు, ఎస్ హెచ్ ఓ అనీల్ కుమార్ లు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ర్యాఖల సంతోష మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం, దళిత పీడిత బహుజన వర్గాల స్వేచ్ఛ కోసం రచించిన రాజ్యాంగం ఎంతో గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమం లో సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి బి, నరేందర్, ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు



సభ్యులు పల్లెపాటి కృష్ణ, మహ్మద్ గాలిబీ యాకుబ్, బొమ్మారపు రామక్రిష్ణ, బొమ్మారపు లక్ష్మి ్మ బాల్ రాజ్, బీట్కూరి మహేష్, వరిగంటి మానస నాగరాజు, షేక్ అహ్మద్, మరియు మాజీ సర్పంచ్ లు, అన్ని కుల సంఘాల నాయకులు, యువకులు, మహిళలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సమానత్వ సమాజ నిర్మాణానికి అంబేద్కర్ ఆశయాలే మార్గదర్శకం

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

భారత రాజ్యాంగ రూపకర్త, మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం అహర్నిశలు కృషి చేసి సమానత్వ సమాజ నిర్మాణానికి పునాది వేశారని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పేర్కొన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న విగ్రహానికి వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ చిత్రపటాలకు, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గం దేశానికి శాశ్వత మార్గదర్శకమని అన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ బడుగు, బలహీన, అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషి అపారమని అన్నారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పడం ద్వారా నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి లు మాట్లాడుతూ రాజ్యాంగంలోని హక్కులు, బాధ్యతలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ సిద్ధాంతాలు సామాజిక ఐక్యతకు పునాది అని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్పర్సన్ తంగెళ్ళపల్లి శ్రీ వాణి, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల లు మాట్లాడుతూ పట్టణంలో అంబేద్కర్ జయంతిని పండుగలా నిర్వహించడం ఆనందదాయకమని తెలిపారు. గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేణుక బాబురావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను యువతకు చేరవేయడం అత్యవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో శోభారాణి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాహితి, ప్రజాప్రతినిధులు, ఎస్సీ సంఘ నాయకులు, వివిధ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా అంబేద్కర్ జీవిత చరిత్ర, ఆయన సేవలను స్మరించుకుంటూ ప్రసంగాలు నిర్వహించగా, పలువురు యువత అంబేద్కర్ ఆశయాలపై నినాదాలు చేశారు. జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడగా, పలు ప్రాంతాల్లో ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం విశేషం.







## అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కృషి చేయాలి



**మోత్కూర్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుగన్న నవ సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మోత్కూరు మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న కమిషనర్ సతీష్ కుమార్, కౌన్సిలర్లు కురిమిల్ల ప్రమీల, సుల్తాన్ స్వామి, కొండా శోభ, మొగుళ్ళ అనురాధ, గణ గాని శైలజ, ప న్నాల శ్రీవిద్య, బి.సు శ్రీకాంత్, నల్ల మధు, కారు పోతుల వెంకన్న, మెంట రమణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. డిఫెన్స్ వినియోగదార ఫోరం ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా డిఫెన్స్ వినియోగదారం పోరం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు చిర్రగూడూర్ ప్రతాపు అధ్యక్షులు ఎడ్ల నరేష్ గుమిడేల్లి పరుశురాములు కేశగల రాజు ముక్కెర్ల రామకృష్ణ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పనకబండ విద్యార్థినికి రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంక్

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

మోత్కూరు మండలం పనకబండ గ్రామానికి చెందిన బత్తిని తేజశ్రీ ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించి జిల్లా మొత్తాన్ని గర్వపడేలా చేసింది.



మొత్తం 440 మార్కులకు గాను 438 మార్కులు సాధించి అద్భుత ప్రతిభను చాటుకుంది. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని ఈ స్థాయి విజయాన్ని అందుకోవడం విశేషంగా నిలిచింది. తేజశ్రీ తల్లిదండ్రులు బత్తిని ప్రభాకర్, స్వప్న మాట్లాడుతూ చిన్ననాటి నుంచే ఆమె చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రతి తరగతిలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. క్రమశిక్షణ, కష్టపడి చదవడం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. విద్యాభ్యాస పరంగా తేజశ్రీ మోత్కూరులోని సేక్రెడ్ హార్ట్ హై స్కూల్లో ప్రాథమిక విద్యను, మోటకొండూర్లోని ఎంజేపీ పాఠశాలలో హై స్కూల్ విద్యను పూర్తిచేసింది. ప్రస్తుతం జనంపల్లిలోని సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతోంది. తేజశ్రీ మాట్లాడుతూ తన విజయానికి బాబాయ్ బత్తిని రాజుగౌడ్ కీలక పాత్ర పోషించారని, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం తనకు బలమైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉన్నత విద్యలోనూ ఇదే స్థాయి ప్రతిభ కనబరచాలని లక్ష ్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. తేజశ్రీ విజయంపై గ్రామస్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జిల్లా పేరు ప్రతిష్ఠలు పెంచాలని ఆకాంక్షి ంచారు

## ఉచిత పెరుగన్నం పంపిణీకి శ్రీకారం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆధ్వర్యంలో ఉచిత పెరుగన్నం పంపిణీకి శ్రీకారం చుట్టారు ప్రతిరోజు 3 వేల మందికి ఉచిత పెరుగన్నం పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రకటించారు. వేసవి ఎండలు పురస్కరించుకొని నిత్యం 3 వేలమందికి పేరుగు ప్యాకెట్ల ఉచిత పెరుగన్నం పంపిణీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని కుల సంఘాల, రాజకీయ పార్టీల నాయకులతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభ అనంతరం అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో న్యాయ బోజ్ సహా పంక్తి భోజనాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత, మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, డి.ఎస్.పి రాజశేఖర్ రాజు,ఎంవిఐ చంద్రశేఖర్ గౌడ్, రైస్ మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్



నాయక్, రామలింగయ్య యాదవ్, కొమ్ము శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్, మాల మహానాడు నాయకులు డాక్టర్ రాజు, తాళ్లపల్లి రవి ,కస్తూరి ప్రభాకర్, మాలోతు దశరథ నాయక్, సీనియర్ జర్నలిస్టు ఎండి అస్లాం, ఎంఈఓధర్మనాయక్,మక్ల నాయక్, బెజ్జంసాయి ,నాగేష్, ఇంద్రకుమార్, కోడి రెక్కశౌరి, అభినయ్ తోపాటు అధికారులు, అన్ని కుల సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అంబేద్కర్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయ సాధనలో అందరం భాగస్వాములం కావాలి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 14. ప్రభాతవార్త:.**







భారత రాజ్యాంగ నిర్మాత, భారత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చదువుకో వ్యవస్థీకృతమవు పోరాడు అన్న పిలుపునిస్ఫూర్తిగా తీసుకొని అందరము ఆయన ఆశయసాధనకు కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్) అన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, డిసిసి అధ్యక్షులు పున్నా కైలాస్ నేత ముఖ్య అతిథులుగా పాల్గొనగా అన్ని రాజకీయ పార్టీల కుల, ప్రజా, దళిత,అంబేద్కర్ యువజన సంఘం నాయకులతో కలిసి రాజీవ్ చౌక్ నుండి బస్టాండ్ వరకు భారీ ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకు ముందు స్థానిక రాజీవ్ భవన్ లో కాంగ్రెస్ నాయకులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు వివిధ సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో న్యాయబోజ్ సహపంక్తి భోజనాలు చేసి ఉచిత బ్లడ్ బ్యాంకు ను ప్రారంభించి దాతలు రక్త దానం చేశారు. బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉచిత పెరుగన్నం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అందించిన రాజ్యాంగం వల్లనే మనందరం సమానత్వ జీవిస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు రాజ్యాంగ విలువలను కాపాడుతుందన్నారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంబేద్కర్ బాటలోనే పయనిస్తూ ప్రజా పాలన సాగిస్తుందన్నారు. అంబేద్కర్ సిద్ధాంతాలే మనకు మార్గదర్శకాలని నియోజకవర్గ అభివృద్ధిలో అందరము భాగస్వామ్యులమవుద మన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరు సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్,డిఎస్పి రాజశేఖర్ రాజు, ఎం వి ఐ చంద్రశేఖర్ గౌడ్, రైస్ మిల్లర్స్ అధ్యక్షులు శ్రీనివాస్, ధీరావత్ స్కైలాబ్ నాయక్ రామలింగ యాదవ్ కొమ్ము శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్, డాక్టర్ రాజు, నిక్షి త్ యాదవ్, దశరథ నాయక్,జర్నలిస్టు మమ్మద్ అస్లాం, బెజ్జం సాయి, తాళ్లపల్లి రవి, పరశురాములు, చిలుకూరి అభినయ్, సా రెడ్డి శంకర్ రెడ్డి, వివిధ కుల, ప్రజా సంఘాల నాయకులతో పాటు ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## బిఅంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**





అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆరో వార్డులో పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ అడావత్ అశోక్ నాయక్, వార్డ్ కమిటీ అధ్యక్షులు కొట్టా ఆంజనేయులు తో కలిసి అంబేద్కర్135 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కొమ్ము శ్రీనివాస్, కమిటీ సభ్యులు ఆలంపల్లి పిచ్చయ్య, పల్లె శీను, బైరం బాలరాజు, పల్లె భాస్కర్, కొండేటి నాగయ్య,చింటూ, శ్రీదేవి, వెంకటేశ్వర్లు వనజ, సతీష్,వెంకన్న కార్తీక్ తోపాటు అంబటి వెంకటకృష్ణ, నాగునాయక్, పసుపులేటి రాము, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని18వ వార్డు సుందర్ నగర్ లో మొదటిసారిగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలను టిఆర్ఎస్ వార్డ్ ఇంచార్జ్ వల్లంపట్ల వినోద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, గుంజ ఏడుకొండలు, రవి,భూతరాజు శ్రీను, దేశగాని శీను, ధైద సత్యం, రాంబాబు, బండి సైదులు, ఏడుకొండలు, బొంగరాల మణికంఠ, గుంజ శీను, పందిరి అరుణ్ , బబ్లు, మొండి కత్తి లింగన్న, కందుకూరి బాబు, సురేందర్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎన్ఎస్పి క్యాంపు లోని ఎస్సీ సంక్షేమ సంఘం భవనంలో సంఘం జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135 జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లపల్లి రవి, కొత్తపల్లి బాబురావు , పెరిక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డి ఈ వెంకన్న తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలను బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, సత్య ప్రకాష్ నాయుడు, వార్డెన్ మంజుల బీసీ జేఏసీ కన్వీనర్ మురళి యాదవ్, బంటు సైదులు, శ్రీవాణి, దుర్గా, వెన్నెల, స్వాతి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి సర్పంచ్ బెడుదూరి వెంకటరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహ పంచాయతీ కార్యదర్శి మాధవరెడ్డి వార్డు సభ్యులు, గోపిరెడ్డి, కంచ గట్ల లింగయ్య యాదవ్ మచ్చ వెంకన్న, శ్రీనివాస్, ఆశీర్వాదం, రాములు పాల్గొన్నారు.





## అంబేద్కర్ ఆశయాలను సాధించాలి



**మాడుగులపల్లి, ఏప్రిల్ 14ప్రభాతవార్త**

భారత రాజ్యాగ నిర్మాత, భారత రత్న డాక్టర్,బి ఆర్ అంబేద్కర్ 135 జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని, మంగళవారం మండలంలోని పాముల పాడు అంబేద్కర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ కమిటీ హాల్ నందు,మాజీ సర్పంచ్ యాతం లక్షి ్మ నరేందర్ రెడ్డి, చింత కాయల సైదులు యాదవ్ లతో కలసి, అంబేద్కర్ యూత్ కమిటీ అధ్యక్షులు ఏర్పుల సైదులు, ఉపాధ్యక్షులు ఇంద్రపల్లి జయరాజు, ప్రధాన కార్యదర్శి చింతల చర్ల వెంకన్న, కోశాధికారి కుర్రి సైదులు, అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి అయన సేవలను కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం యువత,ఆ దిశగా నడవాలని, అంబేద్కర్ కొందరి వాడు కాదని, అంబేద్కర్ అందరి వాడని, ప్రపంచం గర్వించదగ్గ మహా నేత బాబ సాహెబ్ అంబేద్కర్ అని, కమిటీ అధ్యక్షులు ఎర్పుల సైదులు మాట్లాడురు

## ఘనంగా అంబేద్కర్ 135 జయంతి ఉత్సవాలు

**మాడుగులపల్లి, ఏప్రిల్ 14ప్రభాతవార్త**



భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత, అనగారిన హక్కుల కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప మహాను బావుడు, భారత దేశ మొదటి న్యాయ శాఖ మంత్రి, ప్రపంచ గర్వించదగ్గ మేధావి, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలను,ఏస్ ఐ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ కునుకుంట్ల అంజయ్య,సబ్బు హరి కృష్ణారెడ్డి, మంద్రా గిరి యాదవ్, రావు వెంకట్ రెడ్డి, మామిడి సైదులు,బుర్రి దాసు లతో కలసి,గ్రామలోని జిల్లా ఉన్నత పాఠశాల ఆవరణం లో, అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు దుర్గం శోభన్ బాబు, కుర్రి సైదులు, కుర్రి వేణు, చింత చర్ల కార్తిక్ ,గద్దెల శ్రీను, కుర్రి నవీన్,కుర్రి రాజు, తీగల శ్రీకాంత్,ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ జయంతి రోజున గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంజయ్య మాట్లాడుతూ గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలే కాదు, విగ్రహాలతో పాటు, అయన ఆశయాలను,అంబేద్కర్ కన్న కళలను నిజం చేసేలా యువత ముందుకు వెళ్లాలని అప్పుడే సామజిక, ఆర్థిక న్యాయంతో పాటు, అసమానతలు లేని సమాజ నిర్మానానికి యువత కృషి చేయాలనీ మాట్లాడారు. కార్యక్రమంలో, అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు, తదితరులున్నారు

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**రామన్నపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండలంలో ని పల్లివాడ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దండిగా పాండు, కంబాలపల్లి మధు, కంకణాల లక్ష్మారెడ్డి, గడ్డం యాదగిరి, దండిగా బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాలపై యువత అవగాహన పెంచుకోవాలి

### ఎస్సై చలి కంటి నరేష్

**గరిడేపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాలను నివారించడంలో యువత అవగాహన పెంచుకోవాలని గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ కోరారు. మంగళవారం మండలంలోని కీతవారిగూడెంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత చెడు బాటలో నడవకుండా మంచి మార్గంలో నడిచి అందరికి ఆదర్శంగా నిలవాలని కోరారు. యువకులందరూ ఐక్యమత్యంతో కలిసి మెలిసి ఉండి గ్రామానికి ఈ దేశానికి ఉత్తమ పౌరులుగా నిలవాలని ఆయన కోరారు. ఎదుటివారికి ఏదైనా ఆపద వస్తే వెంటనే స్పందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన యువతకు సూచించారు. ప్రస్తుతం విపరీతంగా పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై యువత అవగాహన పెంచుకోవడమే కాకుండా ఇతరులకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరు రహదారి నిబంధనలు



పాటించాలని, ప్రమాదాలను నివారించేందుకు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కీత వారి గూడెం గ్రామ సర్పంచ్ బొల్లేపల్లి రామనాథం, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, మలిదశ తెలంగాణ ఉద్యమకారులు పిడమర్తి అంజి, అంబేద్కర్ యూత్ సభ్యులు అమరారపు శివాజీ, కడప అనిల్, బండారు వేణు, అమరారపు భరత్, బండారి విజయ్, పిడమర్తి వివేక్, విక్కి, సన్నీ, గోపి, సాయి, గురవయ్య, రమేష్, వెంకటేశ్వర్లు, వీరబాబు, చింటూ, రాంబాబు, సైదులు, ప్రశాంత్, భరత్, తరుణ్ , శ్రీ చరణ్ తదితరులు పాల్గొన్నారు.




## గరిడేపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**గరిడేపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**



గరిడేపల్లి మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ తో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలను అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండలంలోని అనేక గ్రామాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాల వద్ద పలు యువజన సంఘాలు, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ అధికారి సరోజ, తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ స్రవంతి, పోలీస్ స్టేషన్లో ఎస్సై చలికంటి నరేష్, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రస్తుత సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, ఎమ్మార్పీ ఎస్ నాయకులు, సంఘాల సభ్యులు, వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు, వివిధ రాజకీయపార్టీల నాయకులు పాల్గొన్నారు.

# డెక్కన్ సిమెంట్స్ కర్మాగారంలో జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు

**పాలకీడు ఏప్రిల్, 14, ప్రభాతవార్త**



పాలకీడు మండలంలోని భవానిపురం సున్నపురాయి గని డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారంలో జాతీయ అగ్నిమాపక వారోత్సవాలను మంగళవారం డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ యన్. శ్రీనివాసరాజు మరియు సేఫ్టీ కమిటీ జనరల్ సెక్రటరి శ్రీ పి.యస్.రావ్ సంయుక్తంగా కార్మికులు అందరితో కలిసి సంయుక్తంగా వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ యన్. శ్రీనివాసరాజు మాట్లాడుతూ 2026 సంవత్సరపు జాతీయ అగ్నిమాపక వారోత్సవాల నినాదం అయిన సురక్షితమైన పాఠశాల, సురక్షితమైన వైద్యశాల మరియు అగ్ని ప్రమాదాల భద్రతపై అవగాహన గల సమాజం, ఇవన్నీ సమిష్టిగా అగ్ని ప్రమాదాలను నిలువరించే ముందస్తు చర్యలు అనే నినాదం గురించి వివరిస్తూ ముఖ్యంగా పాఠశాలలందు, ఆసుపత్రుల యందు అగ్నిప్రమాదాలను నిరోధించే పరికరాల ఏర్పాటుచేసి నిరంతరం వాటిని పర్యవేక్షించాలని మరియు అగ్నిప్రమాదాల గురించి టీచర్లకు, విద్యార్థులకు, హాస్పిటల్స్ సిబ్బందికి, ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కలిగించి భాద్యత కలిగిన పౌరులుగా మలచాలని తెలియచేసారు మరియు అదే విధంగా నిత్య జీవితంలో అన్నీ చోట్ల మనం వాడే విద్యుత్ పరికరాల విషయం లోనే కాకుండా మన పరిసరాలలో ఉపయోగంలోలేని కలప, నూనెలు, చెత్త లాంటి వాటిని తొలగించి శుబ్రపర్చాలని తెలియచేస్తూ, ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాలు ఏర్పడే పరిస్థితుల గురించి అవగాహన కలిగి తాము జాగ్రత్తగా ఉండటమే కాక తమ తోటి వారిని కూడా జాగ్రత్తగా ఉంచాలని తెలియచేసారు. ఈ సంధర్భంగా సంస్థ సేఫ్టీ కన్వీనర్ మనోహర్ గౌడ్ సెక్యూరిటీ వారితో కలిసి అగ్ని మాపక పరికరాల గురించి మరియు వాటిని ఉపయోగించే విధానాలపై అందరికీ క్షేత్ర స్థాయిలో అవగాహన సదస్సును ఏర్పాటుచేశారు మరియు ప్రమాదాలు జరుగకుండా పని ప్రదేశాలలో భద్రతా చర్యలు తీసుకున్న వారికి బహుమతుల ప్రదానం చేశారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

**పాలకీడు ఏప్రిల్,14, ప్రభాతవార్త**



పాలకీడు మండలంలోని ఎల్లాపురం గ్రామ సర్పంచ్ పెరుమాళ్ళ సురేష్ ఆధ్వర్యంలో ఎల్లాపురం గ్రామంలో మంగళవారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ సృష్టికర్త, భారత రత్న గ్రహీత, మహా మేధావి, అంటరానితనాన్ని నిర్మూలించి సమానత్వాన్ని చాటి చెప్పిన గొప్ప సంఘ సంస్కర్త అని వారు చూపిన మార్గంలో నడుచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రవిచంద్ర గ్రామ, ఉప సర్పంచ్, షేక్ అజీమ్ పెరుమాళ్ళ రమేష్, జిన్నారెడ్డి వెంకటరెడ్డి, మహేష్ ,నాగలక్ష్మి నీలావతి దీపిక,కుమారి గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# సామాజిక అసమానతను రూపు మాపేందుకు కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 14, ప్రభాత వార్త :**

ఆనాటి సమాజంలో నెలకొన్న సామాజిక అసమానతల ను రూపు మాపేందుకు భారత రాజ్యాంగం ద్వారా నిమ్న వర్గాలకు హక్కులను, స్వేచ్ఛను కల్పించి కృషి చేసిన గొప్ప దార్శనికుడు, మానవతావాది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని హుజూర్ నగర్ విద్యుత్ డి ఈ వెంకట కృష్ణయ్య అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను హుజూర్‌నగర్ డివిజన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సూర్యాపేట ఎస్ ఈ శ్రీనివాసులు ఏడీలు ఇతర విద్యుత్ సిబ్బందితో కలిసి బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి అనంతరం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ స్త్రీల హక్కుల కోసం, సమాన పనికి సమాన వేతనం, ప్రసూతి సెలవులు పురుషులతో సమానంగా మహిళ లకు ఓటు హక్కు కల్పించి సామాజిక వివక్షతను రూపుమాపేందుకు అహర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ అన్ని వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందించేందుకు ఎనలేని కృషి చేసి ప్రపంచంలోనే గొప్ప మేధావిగా



పేరుగాంచారని అన్నారు. సూర్యాపేట ఎస్సీ ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ సమాజంలో సమాన త్వం, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు గొప్పవని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచర ణలో పెట్టాలని పేర్కొన్నారు. విద్య, క్రమశిక్షణ, ఐక్యత ద్వారా సమాజ అభివృద్ధికి అందరం కృషి చేయాల ని సూచించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు, డివిజన్ కార్యదర్శి శ్రీ ఎ. రాజు డివిజన్ పరిధిలోని ఏ.డి.ఈ లు, ఏ.ఈలు, సబ్ ఇంజ నీర్లు యూనియన్ నాయకులు పాల్గొన్నారు

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**

భారతదేశంలో అణగారిన వర్గాల హక్కుల కోసం నిన దించి ఉన్నతమైన రాజ్యాంగం రచించి సమసమాజ స్థాపన కు కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పలు వురు నాయకులు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా పలు పార్టీలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ మేధావి సంఘసంస్కర్త సామాజిక విలువల కోసం పోరాడిన అసమాన్యుడని ఆర్ ఎల్ డి పార్టీ జిల్లా




అధ్యక్షుడు సోమగాని నరేందర్ గౌడ్ అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ బడుగు కార్మిక వర్గాల హక్కుల కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి అని సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక సోమయ్య గౌడ్ అన్నారు. సమాజంలో ఒక వర్గం ఒక వ్యక్తి కోసం కాకుండా మానవ హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ఒరుగంటి మధు వట్టికూటి శ్రీనివాస్ గౌడ్, కర్ర కృష్ణ, శ్రీను బండి నాగేశ్వర రావు, జక్కుల వెంకటేశ్వర్లు జూలకంటి సత్యనారాయణ, ఇస్లావత్ బాలాజీ నాయక్,, బాదే నరసయ్య గుణగంటి నాగరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కొమర రాజు, ములకలపల్లి పద్మ కంచుపాటి రాంబాబు, బెస్త మధు, కలకొండ వీర స్వామి, నందిపాటి సైదులు, పెద్దోజు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**పాలకీడు ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

పాలకీడు మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రామావత్ నరి నాయక్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,135 వ జయంతి సందర్భంగా భారత రాజ్యాంగ సృష్టికర్త, భారత రత్న గ్రహీత, మహా మేధావి, అంటరానితనాన్ని నిర్మూలించి సమానత్వాన్ని చాటి చెప్పిన గొప్ప సంఘ సంస్కర్త జయంతిని ఈరోజు పాలకీడు మండల కేంద్రంలోని అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు,గుండ్రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, కొత్తూరి వెంకటేశ్వర్లు , కుందూరు మట్టా రెడ్డి, సూరోజు ఉపేంద్ర చారి,కొండ శ్రీను, బెజ్జం సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నూరు శాతం విద్యార్థుల హాజరు



రాజాపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

నెలరోజుల పాటు జరిగిన ఎస్ఎస్సి పరీక్షలు సోమవారం రోజు ముగిసాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా నూరు శాతం విద్యార్థుల హాజరుతో పాటు ప్రశాంతంగా కొనసాగాయి. రాజపేట మండలంలోని మూడు ఎస్ఎస్సి పరీక్షా కేంద్రాలను మొదటిరోజు తహసీల్దార్ వల్లపు ప్రదీప్, ఫ్లయింగ్ స్క్వాడ్ శరత్ యామిని బృందం వేరువేరుగా ఆకస్మికంగా సందర్శించారు. 3 సెంటర్లలో విద్యార్థులు 100 హాజరు అయ్యారు. పీఎం శ్రీ రాజాపేట కేంద్రం లో 188 మంది విద్యార్వులు, రాజాపేట బాలికల ఉన్నత పాఠశాల కేంద్రం లో 152 మంది విద్యార్థులు, రఘునాథపూర్ పరీక్షా కేంద్రంలో 93 మంది విద్యార్థులు హాజరయ్యారు. మండల తహసీల్దార్ మూడు పరీక్షా కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్ కూడా మూడు పరీక్షా కేంద్రాలను సందర్శించి సంతృప్తి చెందారు. ఎంఈఓ చందా రమేష్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో నూరు శాతం హాజరుతో ఎస్ఎస్సి పరీక్షలు జరగడం సంతోషంగా ఉందని సహకరించిన, బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. ఆయా కేంద్రాలలో గల పరీక్ష చీఫ్ సూపరిండెంట్ లు తడ్క రాజు , కె. మనోజ్ కుమార్, జే. ప్రభాకర్ లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ బి. వసంత, ఎస్. విజయలక్ష్మి, బి. పరమేష్ లు పాల్గొన్నారు. పరీక్షలు ముగిసిన రోజు విద్యార్థులు ఆనందంగా మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించనిన్నట్లు ధీమాగా తెలిపారు.

## ఇసుక, మట్టి రవాణాకు చెక్...

### మే ఒకటి నుంచి బెల్ట్ షాపులు బంద్ చేయాలని తీర్మానం..

రాజాపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

ఇసుక మట్టి ఇతర గ్రామాలకు రవాణా చేయొద్దని, కేవలం గ్రామానికి పరిమితం కావాలంటూ, మే ఒకటవ తేదీ నుంచి బెల్ట్ షాపులు పూర్తిగా గ్రామంలో నిషేధించాలని రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు మంగళవారం తీర్మానం చేశారు. అంబేద్కర్ జయంతి రోజున గ్రామంలో సమావేశమై పలు తీర్మానాలు చేశారు. మే ఒకటవ తేదీ లోపు బెల్ట్ షాపుల నిర్వాహకులు పూర్తిగా తమ వద్ద ఉన్న మద్యం అమ్ముకోవాలని ఆ తర్వాత గ్రామంలో పూర్తిగా బెల్ట్ షాపులు నిషేధించబడతాయని తీర్మానం చేశారు. ట్రాక్టర్లు ఉన్న యజమానులు ఇసుక కోసం గ్రామ పంచాయతీలో దరఖాస్తు చేస్తే ఆ తర్వాత తాసిల్దార్ అనుమతి తీసుకొని గ్రామానికి మాత్రమే ఇసుక సరఫరా చేయాలని సూచించారు. ఇతర గ్రామాలకు సరఫరా చేయొద్దన్నారు. చెరువులోని మట్టి, సోమ్రెడ్డి కుంట మట్టి గ్రామ అవసరాలకు తప్ప ఇతర గ్రామాలకు అమ్మడానికి వీలులేదని తీర్మానం చేశారు. ఆదర్శ నిర్ణయాలు అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి.

. ఆలేరు, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మమ్మద్ కుర్షిద్ పాషా పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం ఆలేరు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం, విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు కుళ్ళ సిద్దులు, సీనియర్ పాత్రికేయుడు డాక్టర్ తిరునగిరి శ్రీనివాస్, ఎర్ర జాన్సన్, గుండు మహేందర్, హనుమకొండ ఉపేంద్ర చారి, దాసి శంకర్, సిరిగిరి స్వామి, దూడల సాగర్, ముళ్ళకల రవికుమార్, బోడ నరేష్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న పండుగ వేడుకల్లో పాల్గొన్న. మాజి ఎమ్మెల్యే



ఆలేరు ఏప్రిల్ 14 ప్రభాతవార్త :

ఆలేరు మండలం బహదూర్‌పేట గ్రామంలో వట్టిపల్లి లక్ష్మణ్ నివాసంలో నిర్వహించిన మల్లన్న పండుగ ఒగ్గు కళాకారులు బండి సత్తయ్య బృందం అధ్యర్యంలో వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించరూ. ఈ కార్యక్రమానికి మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. సంప్రదాయ పండుగలు గ్రామీణ సంస్క ృతిని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం లో వట్టిపల్లి మొగలి మల్లయ్య, మాజి మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజి కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, వట్టిపల్లి రాములు, వెంకటేష్, పెద్ద కురుమ వస్పరి స్వామి, పూజారి కుళ్ళ మల్లయ్య, ఆలేరు కురుమ సంఘము అధ్యక్షులు చిన్నం యాదగిరి, వట్టిపల్లి సిద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని గ్రామాల్లో ఆనందంగా జయంతోత్సవాలు

రాజాపేట, ఏప్రిల్ 14 ప్రభాతవా



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు మంగళవారం మండలంలోని అన్ని గ్రామాలలో పండుగ వాతావరణం లో ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా పాల్గొన్న ఎస్సై వై. లింగారెడి మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శ మని, ఆశయ సాధనలో యువత భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రజా ప్రతినిధులు నాయకులు యువకులు, స్వచ్ఛంద సంస్థలు ఉద్యోగులు అంబేద్కర్ చిత్రపటానికి విగ్రహానికి పూలమాలలు వేసారు. ో అన్ని గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు, రాజాపేట లో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మల్యాల భరత్ కుమార్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద్ అవీతరణ కూడా జరిగింది. విగ్రహ దాత డాక్టర్ చింతల రవి, సర్పంచి కోయ మధు, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, ఉపసర్పంచి నమిల కేదారి, పంచాయతీ కార్యదర్శి సాయిలు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, బిజెపి రాష్ట్ర నాయకులు రచ్చ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు, దాచేపల్లి శ్రీనివాసులు, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూకంటి ప్రవీణ్ కుమార్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింలు, జలసాధన సమితి మండల కన్వీనర్ ఎర్రగోకుల జశ్వంత్, గుర్రం పాండు ఎర్ర గోకుల నాగార్జున, డాక్టర్ కిషన్ సింగ్, రేగు సిద్ధులు, కుమ్మరి లక్ష్మణ్, గవ్వల సిద్దేశ్వర్, చింతల కోటయ్య, కూతురు లింగం, ఎర్ర గోకుల నాగార్జున, చింతల దాస్, సట్టు నాని, చింతల కోటయ్య ఎస్సై ప్రకాష్ పుంటికూర మహేష్, చెల్మిడి వెంకటేష్, రామ్ గళ్ళ శ్రీనివాస్ సాధన బోయిన శంకర్, కోయ ఉపేందర్, గౌటే లక్ష్మణ్, బీరయ్య, శంకరయ్య, యువకులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సమావేశం

మోటకొండూర్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆలేరు యూనిట్ కార్యవర్గ స మావేశం చింతకింది మల్లయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు భువన గిరి సత్యనారాయణ, జిల్లా కోశాధికారి భీష్మమ్ రెడ్డి, ఆలేరు యూనిట్ ప్రధాన కార్యదర్శి, పరిగెల రాములు, సహాయక అధ్యక్షులు బల్ల దామోదర్, కోశాధికారి వంగపల్లి మల్లేశం, సెక్రెటరీ తోట మల్లయ్య, సలహాదారులు విశ్వ పట్ల బాల్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్ పటేల్ సుధాకర్ రెడ్డి, మంద సోమరాజు, విశ్రాంతి ఉద్యోగులు మహేందర్ రెడ్డి, లు అందరూ పాల్గొని ఉద్యోగుల బకాయిలు, హెల్త్ కార్డులు, డి ఏ లు, పి ఆర్సి వివిధ అంశాలపై మాట్లాడారు. అనంతరం ఈ సమావేశానికి సహకరించిన కొంతం అంజిరెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.




## అక్రమ మైనింగ్ పై కఠిన చర్యలు చేపట్టాలి : బీర్ల

రాజాపేట ఏప్రిల్ 14 ప్రభాతవార్త



అక్రమ క్రషర్ పై అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశించారు. రాజపేట విలేకరులతో ఆయన మాట్లాడారు. రాజపేట మండలం చల్లురు గ్రామంలోని 322 సర్వే నెంబర్ లో ఉన్న క్రషర్ కు తమకు సంబంధం ఉందని వస్తున్న ఆరోపణలను ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య .. తీవ్రంగా ఖండించారు.. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎక్కడ అక్రమ మైనింగ్ నిర్వహించిన వెంటనే మైనింగ్ అధికారులను స్పందించాలని ఆదేశించారు. జిల్లాలోని రాజాపేట తదితర మండలాలల్లో అక్రమ మైనింగ్ జరుగుతున్నట్టుగా ఫిర్యాదులు, ఆరోపణలు వెల్లువెత్తుతున్నందున అధికారులు ఆయా అక్రమ మైనింగ్ జరుగుతున్న కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. మైనింగ్ వ్యవహారాలపై కొన్ని రాజకీయ పక్షాలు సోషల్ మీడియాలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల కనుసన్నల్లో జరుగుతుందనే తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారని, రాజకీయ ప్రయోజనాల కోసం అధికార పార్టీ నాయకులపై దుష్ప్రచారానికి పాల్పడితే సహించేది లేదన్నారు. ఆలేరు నియోజకవర్గంలో అన్ని విధాలుగా అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ నిత్యం ప్రజల్లో ఉంటూ, వారి ఆదరణ పొందుతున్నందునే ఓర్వలేక తప్పుడు ప్రచారం సాగిస్తున్నారని పేర్కొన్నారు. అధికార పార్టీకి చెందిన నాయకలకు అక్రమ మైనింగ్ సంబందాలు ఉంటే తగిన ఆధారాలతో నిరూపించాలన్నారు .నిరాధార ఆరోపణలు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలకు పాల్పడితే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని బీర్ల హెచ్చరించారు.

## చెరువుల మట్టి విక్రయం పై రగడ

రాజాపేట, ఏప్రిల్ 14 ప్రభాతవా

రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామసభలో చెరువులో మట్టిపై రగడ జరిగింది. సోమవారం రోడ్డు భద్రత గ్రామ సభలో ఈ చర్చ ఘాటుగా సాగింది. చెరువుల మట్టి విక్రయం నిబంధనలకు విరుద్ధంగా గ్రామపంచాయతీ పాలకవర్గం చేపట్టే ప్రయత్నం చేశారని వాదన జరిగింది. సోషల్ మీడియాలో వీడియో పోస్టింగ్ జిల్లా వ్యాప్తంగా చర్చ నడుస్తుంది.

## గోశాలను సందర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల

. రాజాపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

మూగజీవులైన గోవులకు చేస్తున్న నిస్వార్థ సేవ పట్ల చల్లూరు ధ్యాన్



ఫౌండేషన్ గోశాల నిర్వాహకులను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక అభినందనలు తెలిపి ప్రశంసించారు. సోమవారం గోశాలను ఆయన సందర్శించిన సందర్భంగా పూర్తి వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. మూగజీవులకు చేస్తున్న నిస్వార్థ సేవ పట్ల ఆనందం తో ఆప్యాయంగా నిర్వాహకులను పలకరించారు. గోశాలలో సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని, నీటి సదుపాయం కల్పించాలని, విద్యుత్ సదుపాయం కల్పించాలని నిర్వాహకులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కోరారు. దీంతో స్పందించిన బీర్ల ఐలయ్య తప్పకుండా సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. కృతజ్ఞతలు తెలిపిన ధ్యాన్ ఫౌండేషన్ గోశాల నిర్వాహకులు , బీర్ల ఐలయ్యను శాలువతో సత్కరించారు. సర్పంచి భీమగాని రూప బాల నరసయ్య గౌడ్ ఉప సర్పంచ్ బొంత సుధాకర్ మండలంలోని ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## న్యాయవ్యవస్థ పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం హర్షనీయం

**సూర్యాపేట, ఏప్రిల్ 14 (ప్రభాత వార్త) :**

న్యాయవ్యవస్థపై ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమని సుధాకర్ పివిసి ఎండి మీలా మహదేవ్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయంలో రచయిత యానాల యాదగిరి రెడ్డి రచించిన "న్యాయంచట్టంతీర్పులుఅమలు తీరు" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ భాషలో న్యాయవ్యవస్థ అంశాలను వివరించడం రచయిత ప్రతిభను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు మాట్లాడుతూ పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాలని సూచించారు. సుధా బ్యాంకు ఎండి పెద్దిరెడ్డి గణేష్ ఈ గ్రంథం ప్రజల్లో చైతన్యం పెంచుతుందని ఆశాభావం వ్యక్తం



చేశారు. ప్రముఖ పాత్రికేయుడు డా. కృష్ణ బంటు పుస్తకాన్ని సమీక్షి ంచారు. ఈ కార్యక్రమంలో రచయిత యానాల యాదగిరి రెడ్డి పాల్గొన్నారు. అనంతరం అతిథులను శాలువాలతో సన్మానించి, రచయితను ఘనంగా సత్కరించారు. అంబేద్కర్ జయంతి వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించగా, కార్యక్రమంలో ప్రముఖులు, విద్యార్థులు, గ్రంథాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## రజక సంఘం తుంగతుర్తి నియోజకవర్గ విస్తృత సమావేశం

**తిరుమలగిరి ఏప్రిల్ 14 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండల కేంద్రంలోని విశ్రాంతి ఉద్యోగుల భవనములో రజక సంఘం తుంగతుర్తి నియోజకవర్గ విస్తృత సమావేశం తిరుమలగిరి మండల అధ్యక్షులు పులిమామిడి సోమయ్య అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశానికి తిరుమలగిరి జాజిరెడ్డిగూడెం నాగారం శాలిగౌరారం మండలాల రజక సంఘ సభ్యులు హాజరై మాట్లాడుతూ రజకుల సమస్యలపై మరియు రజకుల వెనుకబాటు తనాన్ని పారతోలాలని రజకుల బలోపేతానికి రజక సంఘ సభ్యులు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు రజకులకు రావాల్సిన హక్కుల గురించి మాట్లాడుతూ త్వరలోనే నియోజకవర్గ స్థాయి రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామని రానున్న రోజులలో జిల్లా రాష్ట్రస్థాయిలో రజక సంఘాన్ని బలోపేతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో పోరెల్ల లక్ష్మయ్య కల్లెట్లపల్లి ఉప్పలయ్య పులిమామిడి బిక్షం



సోమనసయ్య వెంకన్న సురుగురు శ్రీనివాస్ టి శ్రీకాంత్ కె లాలు కే ఉపేందర్ ఎల్ విజయ్ కుమార్ పి వెంకన్న మెతుకు వీరేష్ బి వెంకన్న రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ ఆశయ సాధనే లక్ష్యం కావాలి

**చివ్వెంల, ఏప్రిల్ 14 (ప్రభాత వార్త)**

: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష ్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గ్రామ సర్పంచ్ ఏర్పుల కళ్యాణి నాగేష్ అన్నారు. మంగళవారం 135 వ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయలలో ఆయన చిత్రపటానికి అధికారులు, నాయకులు, కుల సంఘాల నాయకులు, యువత పూల మాలలు వేసి నివాళులర్పించారు.అలాగే పాత ఎస్బిహెచ్ బ్యాంకు వద్ద ఏర్పుల అమ్మయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో గ్రామ మాజీ సర్పంచ్ జూలకంటి సుధాకర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి జై భీమ్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. సమాజంలోని అట్టడుగు వర్గాల



అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే నేడు అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. మండలంలోని మెయిన్ సెంటర్ వద్ద స్వాతంత్ర సమరయోధులు విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోనిక హరీష్, వార్డు సభ్యులు, ఆయా పార్టీల నాయకులు, గ్రామస్తులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు

## బడుగుల బతుకులు మార్చడానికి ఆలోచించిన అంబేద్కర్

**తిరుమలగిరి ఏప్రిల్ 14 ప్రభాతవార్త.**

బడుగుల బతుకులు మార్చడానికి ఆలోచించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. మంగళవారం తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో అంబేద్కర్ యువసేన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జ్నయతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన అంబేద్కర్ ఆనాడు అస్పృశ్యత ఉన్న రోజుల్లో అంబేద్కర్ను క్లాస్ రూమ్ లోకి రానివ్వకున్న చదివే తన ఆయుధంగా భావించి గొప్ప చదువులు చదివి అనేక డిగ్రీలు సాధించి మన దేశానికి రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన మహనీయుడని కొనియాడారు. అంబేద్కర్ చిన్న రాష్ట్రాలకు అనుకూలంగా రాజ్యాంగంలో పొందుపరిచ్చినదునే తెలంగాణ రాష్ట్రం సాధించడానికి సాధ్యమైందని అన్నారు. అంబేద్కర్ పేరును పక్కన పెట్టాలని, రాజ్యాంగాన్ని మార్చాలని చూసిన కాంగ్రెస్ పార్టీ యువతను కూడగట్టి ఉద్యమించడానికి సిద్ధంగా ఉంట్నుదని చెప్పారు. దేశ భవిష్యత్తును మార్చాలన్న దేశంలోని 50 శాతం ఉన్న యువత ఆలోచించాలని చెప్పారు. తాటిపాముల గ్రామ అభివృద్ధి కోసం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తన సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నారని చెప్పారు. గ్రామానికి కావలసిన రోడ్లకు, ఎస్సీ బీసీ కమ్యూనిటీ హాల్ ల నిర్మాణం కోసం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు సహకారంతో వాటికి నిధులు మంజూరు చేయించుకుని పూర్తి చేయిస్తామని చెప్పారు. తాటిపాముల గ్రామాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో నిలబెట్టదానికి తన వంతు సహకారం కూడా అందిస్తామని చెప్పారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అందరితో కలిసి సామూహిక్నకగా భోజనం చేశారు. అంబేద్కర్ యువజన సంఘం సర్వత్వం రెడ్డికి రాజ్యాంగం గ్రంధాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య, మండల శాఖ అధ్యక్షులు వై.నరేష్, స్థానిక సర్పంచ్ బోయపల్లి కిషన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర యాదగిరి, ఎల్సోజు నవీన్ చారి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మహేష్, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు






## ఘనంగా 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు



**తిరుమలగిరి ఏప్రిల్ 14 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో డాక్టర్ భీమ్ రామ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మంగళవారం వాడు తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన మహనీయుడనీ కొనియాడారు.మనుషులను మనుషులుగా చూడలేని పరిస్థితుల్లో ఉన్న ఈ సమాజంలో కుల,మత భేదాలు లేని సమాజ నిర్మాణం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు అని తెలిపారు. దళితులు, గిరిజనులు, బహుజనులు, మహిళలు, కార్మికుల హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు అపారమని, భారతదేశానికి దిక్సూచి లాంటి మేధావిగా ఆయన నిలిచారని కొనియాడారు. కోట్లాది బహుజనుల జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడిగా అంబేద్కర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు.బోధించు, పోరాడు, సంఘటితమవ్వు"ఈ మూడు మాటలే సమాజ మార్పుకు మార్గదర్శకమని ఆయన పేర్కొన్నారని తెలిపారు. అంబేద్కర్ పేదల పాలిట దేవుడు గా, అభాగ్యుల జీవితాల్లో ఆశాకిరణం గా నిలిచారని కొనియాడారు.ఆయన లేకపోతే బడుగు బలహీన వర్గాల జీవితం ఇంకా చీకట్లోనే ఉండేదని తెలిపారు. మన జీవితాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ ఆశయాలను గుండెల్లో పెట్టుకునీ బోధించు, పోరాడు, సంఘటితమవ్వు అనే మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్, 7వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్ ,మండల నాయకులు పత్తేపురం సుధాకర్, కిష్ట నాయక్, మీడియా కన్వీనర్ కందుకూరు లక్ష్మయ్య ,కళాకారుడు అనుదీప్, తిరుమలగిరి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కందుకూరి విష్ణు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుకూరి శ్రీనివాస్, దొంతర బోయిన యాదగిరి , మెతుకు నరసింహా, మోహన్ మరియు దళిత సంఘం నాయకులు కందుకూరి రవి సోమయ్య తదితరులు పాల్గొన్నారు

## మనిషి జీవితంలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్

**నూతనకల్... ఏప్రిల్ 14 ప్రభాతవార్త...**

మనసుల జీవితంలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత లు అన్నారు మంగళవారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేకులు కట్ చేసి అనంతరం మాట్లాడుతూ ప్రజా సంక్షేమం ప్రజా అభివృద్ధికి హక్కులు కల్పించే లక్ష ్యంతో బడుగు బలహీన వర్గాల వారికి సమాన హక్కులు కల్పించాలని రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ కు మనము రుణపడి ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు కాటేపల్లి దేవకుమార్ నకరికంటి వెంకన్న సర్పంచులు మహేశ్వరం మల్లికార్జున్ గుగులోత్ కృష్ణ నాయక్ శంకర్ నాయక్ నాయకులు బొడ్డుపల్లి అంజయ్య గంట నాగయ్య బురెడ్డి సంజీవరెడ్డి పసుల అశోక్ యాదవ్ నకిరేకంటి మధు సురేందర్ చంద్రారెడ్డి దంతాల వెంకటయ్య రాజు మండల వైద్యాధికారి కీసర ఆశ్విత అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు లేవు

అడ్డగూడూరు, ఏప్రిల్ 14 (ప్రభాత వార్త)

:మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికీ, ఇప్పటికీ కాంటాలు వేయకపోవడం పట్ల బీఆర్ఎస్ మండల పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి , మాజీ మార్కెట్ చైర్మెన్ మహేంద్రనాథ్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు గన్ని బ్యాగులు కూడా సరఫరా కాలేదని, ఇంకా మిల్లులు కేటాయించకపోవడం వల్ల నిర్వాహకులు కాంట వేయడం లేదని దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికే వాతావరణ మార్పులతో వడగండ్ల వానలు కురిస్తే రైతులు ఇబ్బంది పడతారని వెంటనే కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వడ్లను కాంటాలు నిర్వహించి ధాన్యాన్ని మిల్లర్లకు తరలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో ప్రభుత్వ నిర్మాణ పనులు శిలాఫలకాలకే పరిమితమవుతున్నాయని, పనులు ప్రారంభించినా పూర్తి చేయడంలో నిరక్ష ్యం జరుగుతోందని విమర్శించారు. పెండింగ్‌లో



ఉన్న అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేయాలని కోరారు. అలాగే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులు, వృద్ధులు, మధ్యతరగతి ప్రజలను మోసం చేసిందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు, నాయకులు పూలపెల్లి జనార్దన్ రెడ్డి, పూజారి సైదులు, ఆంటోనీ, ఇటుకల కుమార్,గజ్జెలి రవి, మందుల కిరణ్, జక్కుల యాదగిరి, వేంపల నర్సిరెడ్డి, పయ్యావుల రమేష్, తోట భాస్కర్ రెడ్డి, దాడిదే బాబు, బోనాల మహేందర్ అడ్డగూడూరు ఉప్పసర్పంచ్ వరిగడ్డి లోకేశ్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయ సాధనకు అందరు కట్టుబడి ఉండాలి

మున్సిపల్ చైర్మన్ హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 14:

ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన అంబేద్కర్ ఆశ సాధనకు కృషి చేయాలని హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతిని హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అరైవ్, అలైవ్ రోడ్ సేఫ్టీ లో భాగంగా హా లియా మున్సిపాలిటీ రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేసుకొని రోడ్లపై జరిగే ప్రమాదాలను అరికట్టాలని ప్రతిజ్ఞ చేశారు. అదేవిధంగా పిఆర్టియుటిఎస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, కాకునూరి నారాయణ గౌడ్, కౌన్సిలర్లు కుందూరు వెంకటరెడ్డి, నకిరేకంటి అన్నపూర్ణ సైదులు, కడమంచి ప్రమీల శీను, చిట్టిపోలు శ్రీదేవి కరుణాసాగర్, మజార్ మొయినుద్దీన్, పిల్లి ఆంజనేయులు, ఎడవల్లి రంజిత్, కందుల మదన్ రెడ్డి, రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు పిఆర్టియు నాయకులు మంచి కంటి మధు, మంద సైదులు రావు గౌతమ్, గడుసు సైదీష్ , గార్లపాటి ప్రసాద్, బాలకృష్ణ, ఊర వెంకటయ్య, గార్లపాటి చిన్న శేఖర్, యాదయ్య, చంద్రయ్య, మామిడి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు




## భారతరత్న బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



మోత్కూర్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త

భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను బి ఆర్ఎస్ పట్టణ మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకొని టిఆర్ఎస్ పార్టీ మండల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు జంగ శ్రీను మండల పార్టీ అధ్యక్షుడు పుణ్యబోయిన రమేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ యాదవ్ కౌన్సిలర్లు నల్ల మధు టిఆర్ఎస్ నాయకులు బయని పిచ్చయ్య, మరి అనిల్, కొండ సోమల్లు, పానుగులు విష్ణు,మంచ గోవర్ధన్,కూరెళ్ళ పరమేశు, కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి, చెడిపల్లి రఘుపతి, గుంటి దేవ పురుల మల్లయ్య, నల్ల ప్రభాకర్, మొరిగాల శీను, కోక బిక్షం బోడ శీను, జంగ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా నియమాలు పాటించండి



నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్14

మండలంలోని తుమ్మడం గ్రామంలో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహణ రోడ్డు వారోత్సవాల్లో భాగంగా సోమవారం తుమ్మడం గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా నిడమనూరు ఎస్సై ఉప్పు సురేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడిన మహనీయుడని కొనియాడారు. అదేవిధంగా రోడ్డు వారోత్సవాలులో భాగంగా అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. బైక్ రైడర్స్ తప్పకుండా హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ లేకుండా వాహనం నడపవద్దని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ప్రోగ్రాం కి వచ్చిన వారితో రోడ్ సేఫ్టీ గురించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్రి వెంకటేశ్వర్లు ఉప సర్పంచ్ పోతు గంటి అప్పయ్య, కందుకూరి బాబు, దిండి గల సైదులు, గోరేపల్లి యేసు, సలికంటి వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు

## చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్

నూతనకల్... ఏప్రిల్ 14 ప్రభాత వార్త.

.మండల పరిధిలోని దిర్శన పల్లి ఎక్స్ రోడ్ వద్ద వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని దిర్శన పల్లి సర్పంచ్ పాండవుల లింగన్న మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యువకులు మహిళలు పెద్ద పాల్గొన్నారు



## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కూడా చేయాలి

.తుంగతుర్తి . ఏప్రిల్ 14ప్రభాతవార్త:

ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకం అని,సమానత్వం, న్యాయం, విద్య అనే విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలి అని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు పేర్కొన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని వెంపటి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ సందర్భంగా అతిథులుగా విచ్చేసి మహనీయులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ , బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఎస్సై కాంత్ కుమార్ తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో గ్రామం నుండి రాష్ట్రస్థాయిలో సీఈసీ గ్రూప్ లు మొదటి స్థానం సంపాదించిన ఎనగందుల సాయుధ సాహిత్య నేతను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన సమానత్వ మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శం అన్నారు.ఆయన రూపొందించిన రాజ్యాంగం వల్లనే ప్రతి పౌరుడికి సమాన హక్కులు లభిస్తున్నాయ అని అన్నారు. యువత అంబేద్కర్ ఆశయాలను అనుసరించి సమాజంలో మార్పుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం శాంతి, ఐక్యతకు ప్రతీకగా నిలిచిందని పాల్గొన్నవారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహారావు ఆదేశాల మేరకు అ రైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా అధిక వేగంతో యువత ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని రాకెట్ లా స్పీడ్ హీరోల్లా బైక్ పై స్టంట్లు అదో సాహసంలా యువత భావిస్తున్నారని అన్నారు.తీరా ప్రమాదాల బారిన పడి.. ప్రాణాలు పోగొట్టుకొని తల్లిదండ్రులకు శోకాన్ని మిగుల్చుతున్నారనీ, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరహా సంస్కృతి ఇటీవల పెరగటం కలవరం కలిగిస్తోందన్నారు. తమ బిడ్డలకు తల్లిదండ్రులు కూడా తగిన విధంగా జాగ్రత్తలు చెప్పాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి తప్పట్ల ఎల్లయ్య తోపాటు గ్రామస్తులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వీరేందర్,ఉప సర్పంచ్ దాసరి మంజుల రామచంద్రు, వార్డు సభ్యులు,మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టిపాక ప్రభాకర్ మాదిగ, అంబేద్కర్ యువజన సంఘం మరియు విగ్రహాల కమిటీ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు



## పది వేల మందికి పైగా కార్మికులకు ఆరోగ్య భరోసా

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

చేనేత కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు జిల్లా యంత్రాంగం కీలక చర్యలు చేపట్టింది. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జిల్లాలోని సుమారు 10,323 మంది చేనేత కార్మికులకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు రేపటి నుంచి విస్తృత స్థాయిలో ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా చేనేత జోలి శాఖ అధికారి శ్రీనివాస్ రావు తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో చేపట్టనున్న ఈ శిబిరాల్లో ప్రభుత్వ నిపుణ వైద్యులు పాల్గొని సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు.శిబిరాల షెడ్యూల్ ప్రకారం, ఈ నెల 16న ఆలేరు మండలంలోని గౌడ సంఘం మందిరంలో ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం, 17న ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, 18న భువనగిరి పట్టణ ఆరోగ్య కేంద్రంలో కొనసాగుతుందని,20 నుంచి 23వ తేదీ వరకు చౌటుప్పల్, కొయ్యలగూడెం, కుంట్లగూడెం ప్రాంతాల్లో నిర్వహించనున్నామ న్నా రు. 24న మోటకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, 25న మోత్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శిబిరాలు జరుగుతాయి..చేనేత వృత్తిలో అధిక శారీరక శ్రమ కారణంగా ఆరోగ్య సమస్యలు ఎక్కువగా ఎదురవుతున్న నేపథ్యంలో, ఈ శిబిరాలు వారికి ఎంతో మేలు చేస్తాయని అధికారులు తెలిపారు. జిల్లాలోని చేనేత కార్మికులు , వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం ద్వారా చేనేత కార్మికులకు గ్రామాలకే వైద్య సేవలు అందిస్తూ, వారి ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనే లక్ష ్యంతో జిల్లా యంత్రాంగం ముందడుగు వేసింది

## అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే తెలంగాణ ఏర్పాటు

తుంగతుర్తి. ఏప్రిల్ 14.ప్రభాతవార్త,

రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపర్చిన ఆర్టికల్ 3 వల్లనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు దోహద పడిందని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు మంగళవారం మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడుతూ 18సం. నిండిన యువతీ యువకులందరికీ ఓటు హక్కు కల్పిస్తూ రాజ్యాంగం లో పొందు పర్చారని అన్నారు. సామాజిక వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మండల నాయకులు తడకమళ్ళ రవి కుమార్,గోపగాని రమేష్,ఉప్పల నాగమల్లు,గోపగాని శ్రీనివాస్ ,నాయకులు మల్లేష్, మల్లికార్జున్, సాయికిరణ్,వెంకటేష్, గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జాన్ పహాడ్ గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**పాలకీడు ఏప్రిల్, 14, ప్రభాతవార్త**



పాలకీడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు ఆధ్వర్యంలో జాన్ పహాడ్ గ్రామంలో మంగళవారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ సృష్టికర్త, భారత రత్న గ్రహీత, మహా మేధావి, అంటరానితనాన్ని నిర్మూలించి సమానత్వాన్ని చాటి చెప్పిన గొప్ప సంఘ సంస్కర్త అని వారు చూపిన మార్గంలో నడుచుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, కెలావత్ కవిత కిరణ్ ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, చంటి,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి, శ్రీకాంత్, మల్లేష్, ప్రేమ్ కుమార్ గిరిబాబు, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## ఘనంగా జార్జి రెడ్డి వర్ధంతి

**నేరేడుచర్ల ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా ) ఆధ్వర్యంలో బుధవారం నేరేడుచర్ల లోజార్జిరెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కోడలు వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు వాస పల్లయ్య హుజూర్ నగర్ డివిజన్ కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, పివైఎల్ జిల్లా కార్యదర్శి వాస కరుణాకర్, పి ఓ డబ్ల్యు జిల్లా సభ్యులుచందనబోయిన లక్ష్మి, పి ఓ డబ్ల్యు డివిజన్ నాయకులు సయ్యద్ రేష్మ, బైరం నాగమణి, శ్యామల, మల్లేశ్వరి, నరసమ్మ,మరియమ్మ ,రజాక్ ,విజయ్, నాగమణి,పుల్లమ్మ, జాన్వి, మాలాంబి, చెన్నమ్మ, జానీ బేగం, లక్ష్మయ్య ,తదితరులు పాల్గొన్నారు

## లారీని ఢీకొన్న ధాన్యం డీసీఎం వ్యాన్

**రహదారిపై పడిన ధాన్యం బస్తాలు**



నేరేడుచర్ల ఏప్రిల్ 14 ప్రభాతవార్త నేరేడుచర్ల లోనిజడ్చర్లభద్రాచలం జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారుజామున ఆగి ఉన్న లారీని ధాన్యం లోడుతో వెళ్తున్న డీసీఎం వ్యాన్ ఢీకొట్టడంతో రహదారిపై దాన్యం బస్తాలు పడడంతో రవాణాకు అంతరాయం ఏర్పడింది, స్థానికుల వివరాల ప్రకారం వైజాగ్ నుండి హాలియా వెళ్తున్న జిప్సం లారీ రహదారి పక్కన ఆగి ఉండగా కోదాడ నుండి మిర్యాలగూడకు దాన్యం లోడుతో వెళుతున్న డీసీఎం వ్యాన్ డ్రైవర్ అజాగ్రత్తగా నడిపి లారీ వెనుక భాగాన ఢీకొట్టడంతో డీసీఎం బోల్తా పడి ధాన్యం బస్తాలు మొత్తం రహదారిపై పడడంతో జాతీయ రహదారిపైట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది ధాన్యం బస్తాలు తొలగించడంతో రవాణా కొనసాగించారు

# ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

### గుర్రం బండి పై అంబేద్కర్ వేషధారణ తో ర్యాలీ ......
### ప్రభుత్వ కార్యాలయాల్లో, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



**నేరేడుచర్ల ఏప్రిల్ 14 ప్రభాతవార్త** రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలను మంగళవారం నేరేడుచర్లలో అత్యంత ఘనంగా నిర్వహించారు, జయంతి వేడుకల కమిటీ ఆధ్వర్యంలో గుర్రపుబండి పై అంబేద్కర్ వేషధారణతో స్థానిక అన్ని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు అనంతరం రాపోలు నవీన్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో హుజుర్ నగర్సర్కిల్ ఇన్స్పెక్టర్ అంబేద్కర్ గొప్పతనం గురించి చాటి చెప్పి రోడ్డు ప్రమాదాల నివారణ రహదారి భద్రతపై అవగాహన కల్పించి ప్రతి పౌరుడు రహదారి నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రయాణించాలని ప్రతిజ్ఞ చేయించారుఈ కార్యక్రమం లో తహసీల్దార్ సూరిగి సైదులు, ఎస్ ఐ రవీందర్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు పోరెడ్డి శ్రీలత కౌన్సిలర్లు దొండపాటి అప్పిరెడ్డి, శ్రీకాంత్ ఖలీమ్ షేహనాజ్, సోమవరం, దిర్శించర్ల సర్పంచులు రహీం, బుర్రి శీను,పాలకవీడు మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పాలపల్లి శేఖర్ రావు, సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు దూళిపాల ధనుంజయ నాయుడు, జనసేన జిల్లా అధ్యక్షులు సరికొప్పుల నాగేశ్వర్రావు, మాజీ జెడ్పిటిసి రాపోలు నరసయ్య, మాజీ సర్పంచులు నాగరాజు, నన్నెపంగా లక్ష్మి , నాయకులు హుస్సేన్, పోక బత్తిన శేఖర్, జింకల భాస్కర్, పాల్గొన్నారు, అంతేకాకుండా స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో, మార్కెట్ కమిటీ లో, మండల పరిషత్ కార్యాలయంలో, కాంగ్రెస్ పార్టీ, సిపిఎం పార్టీ, జనసేన పార్టీ, సిపిఐ మాస్ లైన్, పి ఆర్ టి యుఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఆయా కార్యక్రమాల్లో మండల అభివృద్ధి అధికారి సోమ సుందర్ రెడ్డి వైకుంఠపురం గ్రామంలో రోడ్డు భద్రత పై ప్రతిజ్ఞ చేయించారు, వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి కౌన్సిలర్లు తాళ్ళ లావణ్య , ఇంజమూరి వెంకటమ్మ బొలిశెట్టి లక్ష్మయ్య అర్రూరి విజయలక్ష్మి వైస్ చైర్మన్ తాళ్ళ సురేష్ రెడ్డి మాజీ చైర్మన్ చందమళ్ళ జయబాబు , మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు, డైరెక్టర్ మచ్చ శీను, ఎంపీ ఓ నాగరాజు, ఏపీఎం శేఖర్ ఆధ్వర్యంలోఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి.మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్. కొప్పుల శ్రీనివాస్ కత్తి శ్రీనివాస్ రెడ్డి కాలం సైదులు చింతలచెరువు సైదులు బొజ్జ ఉదయ్ సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొదమకొండ నగేష్, సిఐటియు మండల కన్వీనర్ నీల రామ్మూర్తి, నేరేడుచర్ల మండల విద్యాధికారి బాలునాయక్, బట్టు మధు, జిల్లా ప్రభాకర్ రెడ్డి, దిప్లానాయక్, మూలగుండ్ల వెంకటరెడ్డి, కే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జక్కుల వీరయ్యకు సన్మానం

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**



హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన జక్కుల వీరయ్య యాదవ్‌ను మంగళవారం చింతలపాలెం, మేళ్లచెరువు మండలాల యాదవ సంఘం నాయకుల ఆధ్వర్యంలో పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ యాదవులు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాల్సి న అవసరం ఎంతో ఉన్నదని తెలిపారు.యాదవుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం యాదవ సంఘం నాయకులు మొర్రిమేకల ఆంజనేయులు పెరుగు సుబ్బారావు, ఫ్రాన్సిస్ నర్సింహారావు, ఎర్ర గొల్ల నర సింహారావు, కొండలు, శ్రీను మేళ్లచెరువు యాదవ్ సంఘ నాయకులు జంగా సైదులు, బుర్ర శంకర్, వెంకటేశ్వర్లు బసవయ్య, బుర్ర సాంబయ్య సుంకర బోయిన శివ, తదిత రులు పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**మఠంపల్లి. ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా మంగళవారం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడుఏశమల్ల రాములు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ప్రధాన రహదారి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి తాసిల్దార్ మంగ రాథోడ్, మఠంపల్లి ఎస్సై బాబు గ్రామ సర్పంచ్ ఏశమళ్ళ వీరలక్ష్మి పాపయ్య, ఉప సర్పంచ్ కొత్తపల్లి శౌరి, మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతి కిషోర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బచ్చలకూరి బాబు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, అమరారపు పున్నయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన చూపిన మార్గంలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగు నాయక్ రావిరాల లింగయ్య మోడె లింగయ్య దగ్గుపాటి రత్నం ప్రసాద్ మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ చాలిసా పారాయణములు

**మేళ్ళచెరువు ఏప్రియల్14 ప్రభాతవార్త**

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీలసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీనగర్కాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీ కళ్యాణవెంకటేశ్వరస్వామి ఆలయాలలో మంగళవారం సందర్భముగా హనుమాన్చాలిసా పారాయణములు, తమల పాకులతో అర్చనలు, అభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరన భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో శెట్టి రాజకుమార్, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషుతో పాటు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

**మఠంపల్లి. ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి జ్యోతి ,అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను అమలు చేయాలి

**మేళ్ళచెరువు ఏప్రియల్14ప్రభాతవార్త** మండలములోని రేవూరు గ్రామములో మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి కార్య క్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భముగా జరిగిన సభలో సర్పంచ్ జువ్వెనబోయిన గురవయ్య యాదవ్ మాట్లాడుతూ అంబేద్కర్ పవిత్ర ఆశయాలను సక్రమంగా అమలు చేసేందుకు ప్రతిఒక్కరూ శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండలములోని 16గ్రామ పంచాయితీలలో కార్యాలయాలలో అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను శ్రద్ధగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఉపసర్పంచ్ ఓరుగంటి దుర్గాభవాని, కార్యదర్శి కాంపాటి వెంకటేశ్వర్లు, అధికారులు సర్పంచ్లు, అన్ని పార్టీలనాయకులు, స్థానిక ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## మనిషి జీవితంలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి డా, బీ.ఆర్.అంబేద్కర్

**సూర్యాపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

బడుగు, బలహీన వర్గాల వారికి రాజ్యాంగాన్ని నిర్మించి మనిషి జీవితంలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి డా, బీఆర్ అంబేద్కర్ అని చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం అని నిరూపించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు రుణపడి ఉంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం డాక్టర్,, బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలకు అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఖమ్మం క్రాస్ రోడ్ కూడలిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సభా వేదికపై ఏర్పాటు చేసిన డా, బీఆర్ అంబేద్కర్ ఫోటోకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి మున్సిపల్ చైర్మన్, అడిషనల్ ఎస్పీ తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఈ ఉత్సవాలు ఇంత ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.. అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూలు కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాచరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్, ఎస్పీ బహుమతులు అందజేశారు. తదుపరి



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99) రోజుల కార్యక్రమంలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత గురించి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా రవాణా అధికారి రోడ్డు భద్రతపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించి తదుపరి ఫ్లెక్సీలు, చార్టులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ అధికారి కొల్లి లత, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ షఫీఉద్దీన్, జిల్లా అధికారులు, సూర్యాపేట తాసిల్దార్ కృష్ణయ్య, డిసిసి జిల్లా ప్రెసిడెంట్ గుడిపూడి నరసయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, నాయకులు బొల్లెద్దు వీరయ్య, చింతలపాటి చిన్న శ్రీరాములు, జీడి బిక్షం, ములకలపల్లి రాములు, డాక్టర్ రామ్మూర్తి, పల్లెటి లక్ష్మణ్, టిఎన్జీవోస్ సెక్రటరీ దున్న శ్యామ్, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు వివిధ సంఘాల నాయకులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 14:**



ప్రజలు అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, అగ్నిమాపక శాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ను మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 1944 ఏప్రిల్ 14న ముంబై ఓడరేవులో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులైన అగ్నిమాపక సిబ్బందికి నివాళులర్పిసి వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ వారం రోజుల్లో పట్టణంలోని ప్రధాన కు, పాఠశాలలు, ఆసుపత్రులు, వాణిజ్యసముదాయాలలో అగ్నిప్రమాదాల నివారణ పై ప్రదర్శనలు అవగాహన సదస్సు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఏదైనా ప్రమాదం సంబంధించినప్పుడు వెంటనే 101 నెంబర్ కు సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలి

**గుండాల ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

:ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకొని రైతులు మద్దతు ధర పొందాలని మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమలావెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని సుద్దాల, మాసాన్‌పల్లి, తుర్కలశాపురం, వస్తాకొండూరు, అనంతారం ,రామారం, బ్రాహ్మణపల్లి, మరిపడిగ, బురుజి బావి గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. పల్లెల్లో పండుగ వాతావరణం నడుమ రైతులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ కష్టార్జిత పంటకు న్యాయమైన ధర పొందేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. దళారుల చేతిలో మోసపోకుండా రైతులు నేరుగా ప్రభుత్వ కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) ప్రకారం చెల్లింపులు జరుగుతాయని, రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కేంద్రాల్లో తేమ శాతం కొలిచే పరికరాలు, తూకం యంత్రాలు, ధాన్యం నిల్వకు అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు సరైన ప్రమాణాలతో ధాన్యాన్ని తీసుకురావాలని, తేమ శాతం నిబంధనలు పాటిస్తే కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందని అధికారులు వివరించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావడంతో రైతులు ఇక దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గిందని, రవాణా ఖర్చులు కూడా తగ్గుతాయని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే ధాన్యం రాశులు కేంద్రాలకు



తరలించడం ప్రారంభమైందని తెలిపారు. అయితే కొంతమంది రైతులు వెంటనే చెల్లింపులు జరగాలని, కొనుగోలు ప్రక్రియలో ఆలస్యం జరగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. అధికారులు కూడా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమన్వయంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హరికృష్ణ, మాజీ ఎంపీపీ నూనమంతల వెంకటేశ్వర్లు ,సర్పంచులు పంగ జయసుధ సతీష్ రెడ్డి, గూడెపు కుమార్, లింగాల అనిల్, గడ్డమీది మహోదయ్, నాగిరెడ్డి, కునగల లిల్లీ గణేష్, సీఈవో నాగయ్య, ఏఈఓ రాంసింగ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ లింగాల బిక్షం గౌడ్, ఏలూరి రాంరెడ్డి, మద్దుల బాల్ రెడ్డి, మిరియాల ఐలయ్య ,ఎగమాటి విద్యాసాగర్ రెడ్డి, బత్తిని రవి ,వెల్లంకి సోమిరెడ్డి, ఉప సర్పంచ్ పురుగుల సరిత ,నాయకులు పొన్నగాని నారాయణ, జక్కుల లింగస్వామి, కుండగళ్ళ నరసింహ, బండారి శ్రీనివాస్ బత్తిని స్వామి, కొర్న స్వామి, ఉప్పుల మచ్చగిరి, సిబ్బంది హనుమంతు, సోమన్న ,మంగ ,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వరుసగా రెండో సాధారణ ప్రసూతి

**నూతనకల్.. ఏప్రిల్ 14 ప్రభాతవార్త..**



మండల కేంద్రంలోనిప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది మెరుగైన సేవలు ఫలితంగా ఏప్రిల్ నెలలోనే వరుసగా రెండో సాధారణ ప్రసూతి విజయవంతంగా నిర్వహించారు. గర్భిణికి సకాలంలో వైద్య సేవలు అందించడంతో తల్లి, శిశువు ఆరోగ్యంగా ఉన్నారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారిణి కీసర ఆశ్రిత మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో సురక్షి త ప్రసూతుల కోసం ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకోవాలని సూచించారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన ఉప్పుల శైలజ ఉదయం ఐదు గంటలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాయిన్ అయ్యారని 9 గంటలకు సాధారణ ప్రసూతి చేయడంతో మగ పాపకు జన్మనిచ్చింది తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు తెలిపారు నర్సింగ్ సిబ్బంది, ఆశా కార్యకర్తల సమన్వయంతో ఈ విజయాన్ని సాధించామని తెలిపారు స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ వైద్య బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో చరన్ నాయ క్ శైలజ ప్రియాంక చిన్ని జ్యోతి రేణుక తదితరులు పాల్గొన్నారు

# మార్కెట్లో గోల్మాల్

**మార్కెట్లో కొనుగోలు ఐకెపి సెంటర్లో విక్రయాలు.**

**ఇతర రైతుల పేర్లతో విక్రయిస్తున్న వ్యాపారస్తులు.**

**తిరుమలగిరి ఏప్రిల్ 14 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మార్కెట్ యార్డ్ లో 1600 నుండి 1700కు ధాన్యం కొనుగోలు చేసి ఐకెపి పిఎసిఎస్ సెంటర్లలో ధాన్యాన్ని విక్రయిస్తున్నారు ఇదంతా మహిళా సంఘం కొనుగోలుదారుల కనుసందాలలో నడుస్తుందని పలువురు రైతులు తెలుపుతున్నారు తిరుమలగిరి మార్కెట్ యార్డులో తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆదాయాన్ని మార్కెట్ సమయం అయిపోయిన తర్వాత దొంగతనంగా గేటుకు తాళాలు తీసి రాత్రి 12 నుండి 4 మధ్యన తీసుకెళ్లి తిరుమలగిరి మండలంలోని కొన్ని ఐకెపి సెంటర్లలో మరియు తుంగతుర్తి మండలంలోని కొన్ని ఐకెపి మరియు పి ఎస్ ఎస్ కొనుగోలు కేంద్రాల్లో ఈ ధాన్యాన్ని విక్రయిస్తున్నారని అక్కడి చుట్టుపక్కల రైతులు చెప్తున్నారు మా దగ్గరే దాన్యం మార్కెట్లో తక్కువ ధరకు కొనుగోలు చేసి మరల ఐకెపి నిర్వాహకులు మరియు వ్యాపారస్తులు కుమ్మక్కై మద్దతు ధరకు అమ్ముతున్నారని రైతులు తెలుపుతున్నారు ఇది గత రెండు సంవత్సరాల నుంచి వానాకాలం వ్యాసింగి సీజన్లో ఇలాగనే జరుగుతున్న మార్కెట్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనప్పటికీ వీటన్నిటికీ అడ్డుకట్ట వేయాలంటే జిల్లా అధికారులు చొరవ తీసుకొని ఇలాంటి విక్రయాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను పలువురు రైతులు కోరుతున్నారు. ఇదే కాకుండా మార్కెట్ యార్డ్ లో పనిచేసే ఔట్సోర్సింగ్ సిబ్బంది గేటు కాడ ఉండే వారితో వ్యాపారులు కుమ్మక్కై రాత్రి సమయాలలో గేటులు ఓపెన్ చేసి మార్కెట్లో ధాన్యం లోడుగా అయినా ట్రాక్టర్లను సమయం అయిపోయిన తర్వాత అర్ధరాత్రి 12 గంటలకు గేటు ఓపెన్ చేసి ఆ ట్రాక్టర్లను బయటికి పంపిస్తున్నారని పలువురు రైతులు చెప్తున్నారు ఇదంతా మార్కెట్ సిబ్బంది వ్యాపారుల కనుసైకిలతోనే ధాన్యం మార్కెట్లో కొనుగోలు చేసి తుంగతుర్తి మండలం లోని గొట్టిపర్తి గ్రామంలో వద్ద ధాన్యం పోస్తున్నట్లు కొంతమంది రైతులు చెబుతున్నారు. ఇదే కాకుండా ఇప్పటికే ఈ మార్కెట్ నుండి ఒక్కొక్క వ్యాపారి 10 నుండి 15 లక్షల రూపాయల వరకు సంపాదిస్తున్నారని ఇలాగ పదిమంది వ్యాపారులు గత మూడు సంవత్సరాల నుండి కొనసాగిస్తున్నారని పలువురు అంటున్నారు మార్కెట్ యార్డ్ లో సీసీ కెమెరాలు ఉన్న ప్రయోజనం లేకుండా పోతుందని ఇలాంటి వాటిపై విచారణ జరిపి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఐకెపి వద్ద అమ్ముతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు.

### తిరుమలగిరి మార్కెట్ యార్డ్ లో నిగా పెట్టాలి.

తిరుమలగిరి మార్కెట్ యార్డ్ లో రోజుకు పదివేల నుండి 16000 సీజన్లో 20 నుండి 30 వేల వరకు ధాన్యం కొనుగోలు చేస్తారు కానీ ఆ ధాన్యాన్ని మరల కొంతమంది వ్యాపారస్తులు ఐకెపి పిఎసిఎస్ కేంద్రాలలో దొంగచాటుగా అమ్ముతున్నారని అలాంటి వారిపై ప్రత్యేక నిగా పెట్టి అలా కొనుగోలు చేసి అమ్మి వారిపై వారి కమిషన్ ఖరీదుదారులపై చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు చెప్తున్నారు. అలాంటి వారిపై నిగా పెడితే దొరుకుతారని గతంలో ఇలాంటివారు దొరికిన అధికార పలుకుబడితో తప్పించుకున్నారని ఇప్పటికైనా అలాంటివారిని వెతికి దొంగలుగా గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు మార్కెట్ అధికారులను కోరుతున్నారు.

ఈ విషయంపై మార్కెట్ కార్యదర్శి సురేష్ ను వివరణ కోరగా. ఇలాంటిది నా దృష్టికి రాలేదు దీనిపై విచారణ జరిపిస్తానని ఆయన అన్నారు.

# కోటి రూపాయల విలువైన పాన్ మసాలా రికవరీ...

**ఆలేరు ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

ఇటీవల ఆలేరు సమీపంలో దొంగతనానికి గురైన రూ.కోటి విలువైన పాన్ మసాలా కాటన్లను ఆలేరు పోలీసులు పట్టుకున్నారు. ఆలేరు ఎస్ఎచ్ ఓ డియాలాద్రి మంగళవారం ఆలేరు పోలీస్ స్టేసన్లో విలేకరులకు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. దిల్లీ సమీపంలోని నోయిడా నుంచి హైదరాబాదుకు రూ.కోటికి పైగా విలువైన పాన్ మసాలా కాటన్ల లోడుతో ఈనెల 8న కంటెయినర్ బయలుదేరింది. రెండు రోజుల అనంతరం కంటైనర్ ఆచూకీ లేకుండా పోయింది. పాన్మసాలా వ్యాపారి వినోద్ ఉపాధ్యాయ యాదాద్రి జిల్లా ఆలేరు సమీపంలోకి చేరిన అనంతరం కంటెయినర్ ఆచూకీ లేకుండా పోయిందని, కంటెయినర్ డ్రైవర్ సద్దాంపై అనుమానం వ్యక్తం చేస్తూ ఈనెల 12 ఆలేరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోని దిగిన





పోలీసులు కంటెయినర్ డ్రైవర్ సద్దాం ను కాచిగూడ(హైదరాబాదు) లో ఉన్నట్లు గుర్తించి ఈనెల 13న అదుపులోకి తీసుకుని విచారించారు. హైదరాబాదుకు చెందిన మరో వ్యక్తి సిరాజ్తో కలిసి కంటెయినర్ ను సద్దాం ను విచారించగా ఆలేరు బైపాస్రోడ్డు పక్కన క్రషర్ మిల్లు వద్ద నిలిపి ఉంచాడు. హైదరాబాదుకు చెందిన సిరాజ్ తో మాట్లాడి డిసిఎంను తెప్పించాడు. సద్దాం, సిరాజ్ కలిసి కంటెయినర్లోని పానమసాలా కాటన్లను డీసీఎంలోకి చేర్చారు. ఆవెంటనే హైదరాబాదుకు తరలించారు. విచారణలో భాగంగా హైదరాబాదు చంచలగూడలోని ఒక ప్రాంతంలో దాచిన 233 పాన్ మసాలా కాటన్ లను స్వాధీన పర్చుకున్నారు. మరో 66 కాటన్ లను సిరాజ్ విక్రయించాడు. సిరాజ్ పరారీలో ఉన్నాడు. సద్దాంను రిమాండ్ కు పంపారు. సిరాజ్ త్వరలో పట్టుకుంటామని ఎస్ హెచ్ ఓ యాలాద్రి తెలిపారు. ఈ ఇన్వెస్టేషన్లో ఎస్ ఐ వినయ్, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, మహేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

**తుర్కపల్లి ,ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పొదిలా రవికుమార్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంపీడీవో కార్యాలయంలో............ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.................. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సర్పంచ్ సోమల వెంకటేశం ,సబ్ ఇన్స్పెక్టర్ తఖియోద్దీన్ ,అంబేద్కర్ కమిటీ అధ్యక్షుడు అరిగే మైపాల్ లు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె నరేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, వార్డు సభ్యులు నజీరుద్దీన్ ,కరుణాకర్, జాన్సన్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొర్రెడ్డి మహిపాల్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి శైలజ, జూనియర్ అసిస్టెంట్ సంతోష్. బండారి యాదగిరి, కసిర బోయిన గోపాల్ ,పాముల రాజు, కోట



జహంగీర్, అశోక్ ,జిపిఒ కుమార్, సర్వేర్ శ్రీనివాస్, కోట సురేష్, భూక్య లచ్చిరాం,జింకల ఎల్లేష్ యాదవ్ ,పట్నం శ్రీనివాస్, కొండ హరినాథ్, పోలీస్ శాఖ సిబ్బంది,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# అణగారిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**ఆలేరు, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):**

కాంగ్రెస్ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు.డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దిన శరణ్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి



ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నియోజకవర్గ కేంద్రాల్లో సహా పంక్తి భోజనాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏబిసిడి వర్గీకరణ ద్వారా ప్రతి వర్గానికీ న్యాయం జరగాలని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో టీపీసీసీ ప్రధానకార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, కౌన్సిలర్ లు వానరాశి మరియమ్మ మార్క్, జూకంటి సంపత్, మల్లెల సరిత శ్రీకాంత్, జెట్టా నీరజ సిద్దులు,ఫస్తాం ఆంజనేయులు, ముదిగొండ శ్రీకాంత్, ఆలేటి అనిల్, అజయ్, పత్రె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ ను సన్మానించిన ప్రభుత్వ విప్

**తుర్కపల్లి ,ఏప్రిల్ 14 ప్రభాతవా ర్త**



తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ గడిపే ఇంద్రయ్యను మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సన్మానించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఉపాధి హామీ పనిలో అత్యధికంగా ఎన్.ఎం.ఎం.ఎస్ ద్వారా హాజరు పంపుతూ అత్యధిక కూలీలతో పనిచేసి జిల్లా టాపర్గా నిలిచినందుకు ఫీల్డ్ అసిస్టెంట్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే పిఆర్ఓ ఆదిమూలం సురేష్ పాల్గొన్నారు

## గ్రామంలో బెల్టు షాపులను నిషేధిస్తూ తీర్మానం.

**తుర్కపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

ఇబ్రహీంపురం గ్రామంలో బెల్టు షాపులను నిషేధిస్తూ తీర్మానం చేసినట్లు సర్పంచ్ మన్నెపు రజిత తిరుపతిరెడ్డి అన్నారు. గ్రామస్తులు కొంతమంది మద్యానికి బానిసై సంపాదించిన డబ్బులు అనేక కుటుంబాలు వీధిన పడుతున్నాయని అన్నారు .దీంతో పాటు ఉదయం నుండి మధ్యాహ్నాం కి అలవాటు పడినవారు రోజంతా మద్యం సేవిస్తూ గొడవలు పడుతుండడంతో గ్రామంలో శాంతిభద్రతల సమస్య నెలకొంటున్నాయని అన్నారు. మద్యానికి అలవాటు పడి చాలా కుటుంబాల్లో కలతలు వచ్చి కుటుంబాలు ఆర్థికంగా చిన్న భిన్నం అవుతున్నాయని అన్నారు. అందరి అభిప్రాయం తీసుకున్నకే నిర్ణయం తీసుకున్నామని, గ్రామంలోని ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని గ్రామస్తులను కోరారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

తుర్కపల్లికి చెందిన మాజీ వార్డు సభ్యుడు బోయిని యాదయ్య ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి గ్రామ సర్పంచ్ సోమల వెంకటేశం, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జాన్సన్ ,కాంగ్రెస్ నాయకులు అరిగే మైపాల్, బోయిని సత్తయ్య ,ఆకుల బాలరాజు, బండారి యాదగిరి, వడపర్తి సత్యనారాయణ ,కోట జహంగీర్, ఆకుల అమరేందర్, తదితరులు పాల్గొన్నారు

## నర్సాపురం లో అంబేద్కర్ జయంతి వేడుకలు



**రాజాపేట, ఏప్రిల్ 14 ప్రభాతవా**

రాజాపేట మండలం నర్సాపూర్ గ్రామంలో మంగళవారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎమ్మ శిరీష నాగరాజు విగ్రహ దాత దుబ్బాసి సుదర్శన్, అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు దుబ్బాసి శ్రీను, ఉప సర్పంచ్ నారపాక కరుణాకర్, అంబేద్కర్ యూత్ సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసారు.

## నియమాలు పాటిస్తామంటూ సామూహిక ప్రతిజ్ఞ



**రాజాపేట, ఏప్రిల్ 14 ప్రభాతవా**

రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాజపేట ఎస్సై వై లింగారెడ్డి ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో ట్రాఫిక్ రూల్స్ పాటిస్తామంటూ సామూహిక ప్రతిజ్ఞ నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహాల ముందు ఈ కార్యక్రమాన్ని ఎస్ఐ చేపట్టారు. ఆయా గ్రామాలలో ప్రజాప్రతినిధులు నాయకులు యువకులు వివిధ పార్టీల ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం సాయం

**రాజాపేట ఏప్రిల్ 14 ప్రభాతవా**

మ్తండల కేంద్రమైన రాజపేటలో ఇటీవల మరణించిన దూస దేవేంద్ర



కుటుంబానికి శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం రాజపేట తరపున ప్రత్యేకంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. పద్మశాలి కులస్తుల వ్యక్తిగత ఆర్థిక సహకారంతో 15,500 రూపాయలు మృతురాలు దూస దేవేంద్ర కుటుంబ సభ్యులకు శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం రాజపేట ఉపాధ్యక్షులు ఆడెపు రాజు, బిర్రు బాల కిషన్,ల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. డైరెక్టర్ చుంచు నారాయణ, సహాయ కార్యదర్శులు బల్ల కృష్ణ, గర్దాసు శ్రీశైలం, సకినాల శ్రీనివాసులు, కుడికాల నరేందర్, కొంక భాస్కర్, అలక ఈశ్వర్, పెంట సత్యనారాయణ, మెరుగు ఆనందం పద్మశాలీలు పాల్గొన్నారు.

## వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలి

**తుర్కపల్లి. ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలని ఎస్సై తక్యుద్దీన్ అన్నారు. మంగళవారం మాదాపురం గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అరైవ్, ఆలైవ్ రోడ్డు భద్రత అనే అంశంపై విస్తృత అవగాహన నిర్వహించారు రోడ్డు భద్రత బాధ్యతాయుత డ్రైవింగ్, ట్రాఫిక్ నియమాల పాటింపు, హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యంపై అవగాహన కల్పించినట్టు తెలిపారు. అనంతరం ప్రజలతో రోడ్డు భద్రతా పై ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సీత రాజు, ఉపసర్పంచ్ ధరావత్ మంగ్యా నాయక్,, అడ్వకేట్ గంధం నాగరాజు, వార్డు సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

**- ఎమ్మెల్యే వేముల వీరేశం ఘన నివాళి**



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 14** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా నార్కెట్‌పల్లి మండలంలోని ఎ.పి. లింగోటం, ఎల్లారెడ్డిగూడెం గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన మార్గం సమాజానికి వెలుగునిచ్చేదని, సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఊశయ్య, గ్రామ సర్పంచ్ లు ఎల్లెందుల లింగస్వామి, పనస సరోజ, సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, వార్డు సభ్యులు, మాజీ చెరువుగట్టు ధర్మకర్త గడ్డం పశుపతి, అంబేద్కర్ వ్యవస్థాపకుడు రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు నాగరాజ్, తండా సైదులు, గౌడ్ యాదగిరి, గట్టిగుండ్ల వెంకన్న, కొత్తపేట స్వామి, బైరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఉగేపల్లి ఆంజనేయులు, ఐలయ్య, ఎస్.కె. గోరాబాయి, నరేష్, రాజేష్, బొబ్బిలి మల్లేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్

**మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి కే. అనిత**



**దేవరకొండ,ఏప్రిల్ 14, ప్రభాత వార్త :** సామాన్యుడికి సైతం సమాన హక్కులు కల్పించిన మహనీయుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి కె. అనిత చెప్పారు. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం దేవరకొండ కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు గౌరవించాలని, సమాజంలో న్యాయం, సమానత్వం వెల్లివిరియాలని కోరారు. అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలను, రాజ్యాంగ రూపకల్పనలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించు కున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు , గాజుల ఆంజనేయులు, వనం జగదీశ్వర్, శ్రీనివాసులు, అశోక్, రవికుమార్, రమేష్, రియాజుద్దీన్, శ్రీకాంత్, యాదయ్య, శంకర్, సాయి, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, ఆంజనేయులు, శ్రీరామ్, సురేష్, రమేష్, షణ్ముఖ, బిక్షపతి తదితరులు ఉన్నారు.

## సమ సమాజ నిర్మాణానికి అంబేద్కర్ సేవలు అవిస్మరణీయం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 14** నార్కట్‌పల్లి గ్రామ పంచాయతీ ఆవరణంలో, ఎంపిడిఓ కార్యా లయంలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమాలను మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ భరత్ కుమార్, ఎంపిడిఓ ఉమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సమాజానికి అందించిన విశేష సేవలను స్మరించుకుంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులు, కార్యనిర్వహణ అధికారి, కార్యాలయ సిబ్బంది, పట్టణ ప్రముఖులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు స్వాధీన పరచాలి

**: సీపీఎంజిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేత**



**నల్గొండ టౌన్ ఏప్రిల్ 14, ప్రభాత వార్త:** గత ప్రభుత్వంలో లాటరీ ద్వారా ఎంపికైన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వెంటనే ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చి ఇండ్లు స్వాధీన పరచాలని నల్గొండ సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధనా కమిటీ కన్వీనర్ అవుట రవీందర్ డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ ఆధ్వర్యంలో పెద్ద గడియారం సెంటర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ ను కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వారు మాట్లాడుతూ 2017లో నిర్మించిన డబల్ బెడ్రూమ్ ఇల్లు లాటరీ ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేసినప్పటికీ ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వక లబ్ధిదారులకు స్వాధీన పరచకపోవడంతో శిథిలావస్థకు చేరాయని అన్నారు. గత ప్రభుత్వం లాటరీ ద్వారా అర్హులను ఎంపిక చేసి పేర్లు ప్రకటించినప్పటికీ ఎన్నికల కోడ్ కారణంగా ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వలేకపోయిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిందని 2024 డిసెంబర్ నుండి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధనా కమిటీ ఏర్పాటు చేసుకొని అనేక రూపాలలో ఆందోళన చేస్తున్నామని తెలిపారు. మౌలిక సదుపాయాలు కోసం నిధులు కేటాయించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టరేట్ ముందు, పెద్ద గడియారం సెంటర్లో ధర్నాలు, నిరాహార దీక్షలు చేశామని మంత్రి వెంకట్ రెడ్డి లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ఇస్తామని ప్రకటించి కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. కిరాయి ఇండ్లలో ఉంటూ ఇంటి అద్దెలు కట్టుకోలేక కుటుంబాలను పోషించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇచ్చి మౌలిక సదుపాయాలు త్వరితగతిన పూర్తి చేసి స్వాధీన పరచాలని వారు డిమాండ్ చేశారు. సిపిఎం డబల్ బెడ్ రూమ్ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఇచ్చిన వినతి పత్రానికి జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ స్పందిస్తూ త్వరలో మౌలిక సదుపాయాలు పూర్తి చేసి జూన్ 2న గౌరవ మంత్రి చేత ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇప్పించి గృహ ప్రవేశాలు చేయించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మూడు సంవత్సరాల ఎదురుచూపుల తర్వాత జూన్ 2న ప్రొసీడింగ్ ఆర్డర్స్ వస్తున్నందుకు లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అద్దంకి నరసింహ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధనా కమిటీ సభ్యులు గంజి రాజేష్, సిహెచ్ అనురాధ, గిరిజ, గౌసియా, పగిళ్ల జయమ్మ, వెంకటమ్మ, వెంకటేశ్వర్లు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**





అంబేడ్కర్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని వెలిమినేడు బీఆర్ఎస్, టీడీపీ గ్రామశాఖల అధ్యక్షులు అరూరి శ్రీశైలం, లోడె సైదులు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏనుగు రఘుమారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు పీకే వెంకన్న అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో బీఆర్ఎస్, టీడీపీ, యూత్ కాంగ్రెస్, వనిపాకల గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాలలో వారు పాల్గొని అంబేడ్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి అందరికి సమాన హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేడ్కర్ అని కీర్తించారు. అంబేడ్కర్ ఆశయాలు ప్రతి యువకుడి హృదయంలో వెలిగే దీపంలా ఉండాలని, సమాజంలో సమానత్వం, సోదరభావం నెలకొల్పేందుకు కట్టుబడి ఉండాలన్నారు. అంటరానితనం, సామాజిక వివక్షల నిర్మూలన కోసం జీవితాంతం అలుపెరగని పోరాటం చేసాడని గుర్తు చేశారు. అంబేడ్కర్ పోరాట స్ఫూర్తి నేటి యువత ఆదర్శంగా తీసుకొని జీవిత లక్ష్యాలను సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు జినుకల లింగస్వామి, కానుగుల విష్ణు, బీఆర్ఎస్ నాయకులు బొంతల రామకృష్ణారెడ్డి, దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి, జినుకల ప్రభాకర్, పంది మణికంఠ, మాంకాల కుమార్, అరూరి రవి, సూర్యప్రకాష్ రెడ్డి, చిర్రగోని సురేష్, గోలి అంజయ్య, శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు కూరాకుల సుధీర్ కుమార్, పంది భాస్కర్, బుల్లెట్ ప్రశాంత్, చీమల సతీష్ యాదవ్, దేశబోయిన లింగస్వామి, వెన్నపూసల శ్రీశైలం, మేడి సిద్దు, చిన్నం వెంకటేష్, శివకోటి ప్రవీణ్, లింగస్వామి, బిక్షం, అఖిల్, నరేంద్ర చారి, గోపాల్ రెడ్డి, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**రోడ్డుపైన ప్రతి వ్యక్తి భద్రతగా వాహనాలు నడుపుదాం**

**కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున పిలుపు**



**నల్గొండ టౌన్ ఏప్రిల్ 14 ప్రభాత వార్త:** రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా నల్గొండ పట్టణంలోని 20వ వార్డు పెద్ద బండ సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐ రాఘవరావు, ఎస్ఐ సైదులు గౌడ్ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో 42వ కార్పొరేటర్ అల్లి నాగలక్ష్మి మల్లికార్జున్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బకరం శ్రీనివాస్ మాదిగ, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నరసింహ, జిల్లా నాయకులు బొజ్జ దేవయ్య, మాసారపు ఎంకన్న, బొజ్జ నాగరాజు పెద్ద బండ స్థానిక మహిళలు యువకులు పెద్దలు తదితరులు ఉన్నారు.

## ఉరుమడ్లలో చలివేంద్రం ప్రారంభం

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ సాగర్ల భానుశ్రీ భిక్షం మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలకు తాగునీరు అందించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన చలివేంద్రం వేసవి కాలంలో ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. వేసవి నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉయ్యాల నరేష్, ఏఎంసీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, చిట్యాల మండల సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్ధన్, యాదవ సంఘం అధ్యక్షులు బొడ్డు శ్రీను, వార్డు సభ్యులు గంగాపురం రాము, మేడబోయిన స్వాతిశ్రీను, మర్రి పూలమ్మశంకర్, జనపాల శ్రీను, ఎలిమినేటి హరి ప్రసాద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, కురుపటి లింగయ్య, అనంతుల శంకర్, మర్రి రమేష్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...

**కోదాడ,ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు మంగళవారం పట్టణంలో పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు కుల సంఘాలు స్వచ్ఛంద సంఘాలు రాజకీయపక్షాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడినాయి. మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ 135 వ జయంతి ని పురస్కరించుకొని కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ ఎర్నేని కుసుమా వెంకటరత్నం బాబు మాట్లాడుతూ ప్రస్తుతం మనం అనుభవించే రాజ్యాంగ ఫలాలు అంబేద్కర్ త్యాగం తోనే అని అంబేద్కర్ దేశానికి చేసిన సేవను స్మరించారు.అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన తన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, కమిషనర్ రమాదేవి, పలు వార్డుల కౌన్సిలర్లు, కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో...... అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ మల్లిశ్వరి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్యలతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల కోసం అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని, ప్రపంచంలోకెల్లా అత్యుత్తమ రాజ్యాంగాన్ని రాసిన మహనీయులు అని అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బొల్లు రాంబాబు, రఘువర ప్రసాద్, తమ్మనబోయిన వీరబాబు, జానయ్య



లు పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...... భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.న్యాయవాద వృత్తిలో ఉన్న వారికి అంబేద్కర్ జీవితం ఒక స్ఫూర్తిదాయకమని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, సిలివేరు వెంకటేశ్వర్లు,దేవబత్తిని నాగార్జున, మురళి, హేమలత, చింతకుంట్ల రామిరెడ్డి, వెంకటాచలం, మంద వెంకటేశ్వర్లు, హుస్సేన్, దావీదు తదితరులు పాల్గొన్నారు. టీఎన్జీవో భవన్ లో......

పట్టణంలోని టీఎన్జీవో భవన్ లో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోదాడ యూనిట్ అధ్యక్షులు గడ్డం చిరంజీవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సామాన్యుడికి హక్కులు కల్పించిన మహనీయుడు అన్నారు. ఎమ్మార్పీఎస్ తెలంగాణ ఆధ్వర్యంలో......

ఎమ్మార్పీఎస్ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు, కౌన్సిలర్లు జిల్లేపల్లి నాగేశ్వరరావు వంగూరి గోపి మాజీ కౌన్సిలర్ గంధం యాదగిరి బాణాల అబ్రహం కందుకూరి నాగేశ్వరరావు బొల్లెపోగు స్వామి కర్ల కాంతారావు, పంది కళ్యాణ్ , పిడమర్తి బాబురావు, చింత వినయ్ ఏర్పుల చిన్ని, సోమపంగు శ్రీను, మహేష్ కుడుముల రాంబాబు తదితరులు పాల్గొన్నారు. పబ్లిక్ క్లబ్ లో........

పబ్లిక్ క్లబ్‌లో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు కత్రం సీతారాంరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సభ్యులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పోటు రంగారావు, పైడిమర్రి సత్యబాబు, ఉపాధ్యక్షులు గుండపునేని సత్యనారాయణ,తోట రంగారావు, సంయుక్త కార్యదర్శి కోటమర్తి విద్యాసాగర్, వంగవేటి గురునాథం, ఎ.శేషగిరి రావు, ఇ.మునీంద్రా రెడ్డి ,కె.బాబు, శివాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎం ఈ ఎఫ్, ఎం జె ఎఫ్, విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యలమర్తి రాము మాదిగ కొండపల్లి ఆంజనేయులు మాదిగ పిడమర్తి గాంధీ మాదిగ , తోటపల్లి నాగరాజు, చీమ శేఖర్ మాదిగ, ఎర్రుపల ప్రకాష్ నారాయణ, గంధం కోటయ్య, కుర్రీ నాగరాజు, ఎర్రుపల శ్రావణ్, మాతంగి కళ్యాణ్, సోమపంగు బాబు, బొర్రా వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**మునగాల ,ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మునగాల , కలకోవ ,నేలమర్రి తాడువాయి, విజయరావపురం, నరసింహుల గూడెం గణపవరం, తిమ్మారెడ్డి గూడెం మాధవరం ,ఆకుపాముల, ముకుందాపురం, బరాకత్ గూడెం తదితర గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికి సమానత్వమైన హక్కును కల్పించి రూపొందించిన రాజ్యాంగ నిర్మాతకు రుణపడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరిత, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎస్సై ప్రవీణ్ కుమార్, ఆర్ఐ రామారావు, ఉప సర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, పలు పార్టీ నాయకులు నల్లపాటి శ్రీనివాస్ ,బుర్రి శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగరాజు, శ్రీను, గురవయ్య, లింగయ్య, వెంకన్న, రామయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నరసయ్య మృతి బాధాకరం



**ఎ అనంతగిరి ఏప్రిల్ 14 ప్రభాత వార్త:**

గరిడేపల్లి నరసయ్య మృతి బాధాకరమని సర్పంచ్ గోపతి లలితమ్మ అన్నారు.మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన గరిడేపల్లి నరసయ్య (70) ఆంధ్ర చిల్లకల్లు సమీపంలోని ఓ మామిడి తోటలో కపాల దారిగా పని చేస్తున్నాడు.సోమవారం సాయంత్రం ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందారు.ఈ మేరకు నరసయ్య ప్రార్థివదేహాన్ని సర్పంచ్ గోపతి లలితమ్మ సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సందర్భంగా సర్పంచ్ లలితమ్మ మాట్లాడుతూ గ్రామంలో సుపరిచితుడిగా అందరితో కలివిడిగా ఉంటూ ఆప్యతగా పిలిచేవాడని అన్నారు.వృత్తిరీత్యా చాకలిగా గ్రామంలో తను చేసిన సేవలు మరువలేనివన్నారు.నరసయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.ఆమె వెంట 1వార్డు మెంబర్ గోపతి లక్ష్మణ్,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రామినేని పూర్ణచంద్రరావు ఉన్నారు.

# అంబేద్కర్ అందరివాడు : మంత్రి శ్రీధర్‌బాబు

మంత్రి శ్రీధర్ బాబు

**మంథని ప్రభాతవార్త ;** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని కులాలకు, వర్గాలకు సంబంధించిన వ్యక్తి అని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. అంబేద్కర్ జయంతిని



పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నివాళుల ర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజలందరికీ డాక్టర్ బి.ఆర్



అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ ఆలోచన విధానాలను ముందుకు తీసుకెళ్తామని కేవలం దళితులకు సంబంధించిన వారే కాదుఅని అన్ని వర్గాలకు అన్ని కులాలకు సంబంధించినటువంటి వారు అని ఆయన తెలిపారు. మా నాయకుడు రాహుల్ గాంధీ ప్రతినిత్యం అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని చేతిలో పెట్టుకొని వాటికి అనుగుణంగా ముందుకు పోవాలని తెలుపుతున్నారని. మా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందరికీ మేలు జరగాలి అందరు బాగుండాలని కోరుకుంటున్నాం అని అన్నారు. గత 10 సంవత్సరాల కాల హయంలో ఇందిరమ్మ ఇండ్లు లేని వారికి బడుగు బలహీన వర్గాలకు ఇండ్లు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. మంథని పట్టణంలో బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు మీద పోటీ పరీక్షలకు సన్నధమయ్యే వారి కోసం మంథనిలో బిఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ పెట్టడం జరుగుతుందని తెలిపారు. మా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని నియోజకవర్గ కేంద్రాలలో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలిగిన అధ్యాపకులతో విద్యాబోధన చేపించడం జరుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అంబేద్కర్ చూపించిన సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తామని వారి ఆశయం సాధనలో తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ సమావే శానికి మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా పలువురు ప్రజా ప్రతినిధులు, ఎస్సీ సెల్ నాయకులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే లక్ష్యం మంత్రి శ్రీధర్ బాబు

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం మంథని మున్సిపాలిటీ పరిధిలో రూ.32 లక్షల వ్యయంతో నిర్మించిన ఎంపీపీఎస్ జేబీఎస్ మంథని పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.



పాఠశాల పరిసరాల్లో విద్యార్థి, విద్యార్థినులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సం బంధిత అధికారులను ఆదేశించారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ద్వారా ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, ఎంఈఓ లక్ష్మి తో పాటు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సంతకాల సేకరణ, ప్రతిజ్ఞ



**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 14:**
అంబేద్కర్ జయంతి సందర్భంగా హాలియా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించగా హాలియా సీఐ సతీష్ రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు పాల్గొని సంతకాలను అందజేశారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు నివారణ లక్ష యంగా 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రారంభించారు. ఈ ప్రణాళికలో భాగంగా హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం వంటి నిబంధనలు పై ప్రత్యేక చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అనంతరం సీఐ, చైర్మన్ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని సంకల్పించారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహాని కి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్, పోలీస్ సిబ్బంది, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

## డా బి.ఆర్.అంబేద్కర్ ఆశయా సాధనకై యువత కృషి చేయాలి

**చివ్వేంల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్బంగా, మండల పరిధిలోని, తిమ్మాపురం గ్రామంలో, సర్పంచ్ వలదాస్ జానయ్య ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, ఎస్సై, రత్నం, హాజరై,ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సమసమాజం ఏర్పాటు కై అంబేద్కర్ తన సర్వస్వాన్ని కోల్పోతూ కూడా కృషి చేసారని, అన్నారు,ఈ దేశ అట్టడుగు ప్రజలకు హక్కులు కల్పించిన హక్కుల నేత అంబేద్కర్ అని,దేశ ఆర్థిక వెన్నుముక అయిన రిజర్వ్ బ్యాంక్ ఏర్పాటు కావడం లో కూడా అంబేద్కర్ దేశ ఆర్థిక విధానాలపై సూచించిన సూచనలే ప్రధాన కారణం అని, గొప్ప ఆర్థిక వేత్త అంబేద్కర్ గా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సైదులు ,ఉప సర్పంచి బలుగురి స్టాలిన్ , ఫ్రెండ్స్ యూత్ కెరీర్ అధ్యక్షులు మీసాల నాగరాజు,షేక్ అయూబ్ జయరాం కరుణాకర్ ,గోపి ,లింగరాజు ,నాగయ్యా , బలుగూరి సురేష్, రవి యేసోబు ,చింత నరేందర్,శేషి తదితరులు. పాల్గొన్నారు

## అర్వపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా బాబాసాహెబ్ జయంతి వేడుకలు

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 14 (ప్రభాత వార్త):**



జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని అర్వపల్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భాషపాక శ్రీకాంత్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగారం సీఐ నాగేశ్వర్ రావు ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అర్వపల్లి కేజీబీవీ విద్యార్థినులు, ఉపాధ్యాయులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశ పౌరులందరికీ స్వేచ్ఛ, సమానత్వం కల్పించేందుకు అంబేద్కర్ చేసిన కృషి అమూల్యమని కొనియాడారు. సమాజంలో ఉన్న అంటరానితనం నిర్మూలనకు ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అర్వపల్లి గ్రామ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, జాజిరెడ్డిగూడెం సర్పంచ్ బింగి కృష్ణమూర్తి, కోమటిపల్లి సర్పంచ్ నున్న యాదగిరి, ఉప సర్పంచ్ మామిడి శ్రీనివాస్, ఎస్ఐ ఈట సైదులు, డీటీ అశ్విని, ఆర్ఐ వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్, శిగ నసీర్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలి.

**సూర్యాపేట, ఏప్రిల్ 14 (ప్రభాత వార్త) :**



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు పిలుపునిచ్చారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అనంతుల మధు మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. అట్టడుగు వర్గాలకు హక్కులు కల్పించిన మహానేతగా, దేశ ఆర్థిక వ్యవస్థ రూపకల్పనలో కూడా కీలక పాత్ర పోషించిన గొప్ప ఆర్థికవేత్తగా ఆయనను కొనియాడారు.సమాజంలో ఎదిగిన వారు ఇతరుల అభివృద్ధికి తోడ్పడాలని, "పే బ్యాక్ టు సొసైటీ" భావనను అలవరుచుకోవాలని సూచించారు. అదే అంబేద్కర్‌కు నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాషిపంగు సునీల్, గుగులోత్ సురేష్ నాయక్, దారావత్ శివ, బొడ్డు కిరణ్, ఎం.డి ఖాలేద్ అహ్మద్, ఎస్‌కే జహంగీర్, తుమ్మల క్రాంతి కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ సాక్షిగా రోడ్డు భద్రతపై అవగాహన

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 14 (ప్రభాత వార్త):**
జాజిరెడ్డిగూడెం మండల కేంద్రం అర్వపల్లిలో నాగారం సీఐ నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, భద్రత నియమాలు పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా సీఐ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని సూచించారు. నిరక్ష్యంగా వాహనం నడపడం ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరిస్తూ, ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఈట సైదులు, తహసీల్దార్ శ్రీకాంత్, డీటీ అశ్విని, ఆర్ఐ వెంకటరెడ్డి, అర్వపల్లి సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, జాజిరెడ్డిగూడెం సర్పంచ్ బింగి కృష్ణమూర్తి, కోమటిపల్లి సర్పంచ్ నున్న యాదగిరి, ఉప సర్పంచ్ మామిడి శ్రీనివాస్, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దరూరి యోగానంద చార్యులు, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శిగ నసీర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భైరబోయిన మహారాజ్, కుంకుడుపాల రవీందర్, రాజు తదితరులు, కేజీబీవీ విద్యార్థినులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## పాఠశాలకు విరాళం

**మోతె, ఏప్రిల్ 14 ప్రభాత వార్త.**



.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మోతె మండలంలోని రాఘవపురం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు రూ.82 వేలు విరాళం అందజేశారు. పాఠశాల అభివృద్ధి కోసం ఈ నిధులను వినియోగించనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు.విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ విరాళం అందజేసినట్లు వారు పేర్కొన్నారు. గ్రామంలో విద్యాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, సర్పంచ్ మద్ది మంజుల, ఎస్సై అజయ్ కుమార్, ఏఎస్ఐ లు శ్రీరాములు, మల్లయ్య, డీలర్ విక్రమ్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తిమ్మాపురంలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 14 (ప్రభాత వార్త):**



మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో అంబేద్కర్ అధ్యయన వేదిక, పీపుల్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యాంగ పరిరక్షణ సమితి మండల కో ఆర్డినేటర్ జీడి వీరస్వామి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, రైతు సంఘం మండల కార్యదర్శి ఎల్లెంల అవిలయ్య, కాంగ్రెస్ నాయకులు కందుల చిన్న తిరుమలరావు, గుడిపెల్లి వెంకట్ రెడ్డి, కొనతం వెంకటరెడ్డి, జీడి భాస్కర్, కర్కాని జానయ్య, జీడి సైదులు, జీడి సోమయ్య, డాక్టర్ కనకయ్య, ఎంఆర్పీఎస్ నాయకులు బొడ్డు కిష్టయ్య, బొడ్డు లక్ష్మణ్, జీడి నాగరాజు, నల్లగుంట్ల నాగేందర్, ఎల్లెంల ఉమేష్, బొడ్డు శ్రీను, కృపాకర్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జీడి సైదులు, రవీందర్, వెంకన్న, కర్ణాకర్, శ్రావణ్, సుధాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఐనవోలు,ప్రభాతవార్త**
రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ యంతి వేడుకలను మండల వ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీలు,అంబేద్కర్ యువజ న సంఘాలు,ప్రజా సంఘాలు ఆయన సేవలను స్మరించుకొ ని అంబేద్కర్ విగ్రహాలకు,చి త్రపటలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.మం డల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి ఆయన 135వ జ యంతి సందర్భంగా మంగళ వారం మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు,మాజీ ఎంపీపీ మధుమతి ఆయన సేవలను గు ర్తు చేస్తూ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం పం డ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లా డారు.ప్రపంచంలో అత్యున్నత మైన రాజ్యాంగాన్ని మనకు అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.ఆయన ఆశ యాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.కార్యక్ర మంలో ఉప సర్పంచ్ బరిగెల భాస్క ర్,వార్డు సభ్యులు కొ త్తూరి అ నిల్,రంగు శీను,రిగెల భర త్ కుమార్,మాజీ సర్పంచ్ జన్ను కుమార్ స్వా మి,మాజీ డైరెక్టర్ చింత బా బు,జిల్లా నాయకులు చందర్ రెడ్డి, రమేష్ గౌడ్ ,శ్రీనివాస్ గౌడ్ ఏలియా మురళి,కుమా రస్వామి,కార్యకర్తలు కంజర్ల నరేష్,తుళ్ల శ్రావణ్, కంజర్ల ప్రదీప్,కంజర్ల ప్రవీణ్,బర్ల చ రణ్, ఆరూరి మహేష్, బర్ల శరత్, ఆరూరి అరుణ్, కంజర్ల అంకిత్, కంజర్ల రఘు, బాబు, బర్ల వేణు,నాగరాజు తదితరు లు ఉన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

పెద్దవూర ఏప్రిల్ 14 ప్రభాతవార్త



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పలు సంఘాల నాయకులు అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల పరిధిలోని కొత్తగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులను సన్మానించారు. సభ అధ్యక్షులుగా విగ్రహాల నిర్మాణ వ్యవస్థాపకులు పులిమాల కృష్ణారావు మాట్లాడుతూ అంబేద్కర్ వారి కుటుంబాన్ని ఎన్ని ఇబ్బందులు వచ్చినా అణగారిన వర్గాల కొరకు ఎన్నో కష్టాలకు ఓర్చుకొని రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావి అని, వారికి జయంతి ఉత్సవాన్ని మండల కేంద్రంలో నిర్వహించుకోవటం ఎంతో సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఆడెపు నాగార్జున, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుక్కముడి ముత్యాలు, కళాకారుడు దుబ్బా రామచంద్రం, కలకొండ పరమేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు జూనియర్ బొంగరాల వెంకటేశ్వర్లు, దున్న వెంకన్న, దుబ్బ రవి, సత్యనారాయణ బుడిగపాక లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ వీరబోయిన వెంకటయ్య, మాజీ సర్పంచులు వెంకటయ్య, బొంగరాల జంగయ్య, తుంగతుర్తి మాజీ సర్పంచ్ గార్లపాటి శేఖర్, ఊరే మధు, ఊర మహేష్, ఆడెపు సైదులు, చలకుర్తి సైదులు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ బట్టు గూడెం కాంతయ్య, వెంకన్న, తగరం శ్రీనివాస్, సామాజిక కార్యకర్త దోరేపల్లి మల్లన్న తదితరులు పాల్గొన్నారు

## హిందూ ధర్మ పరిరక్షణకు కంకణ బద్ధులై ఉండాలి

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 14:



హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై ఉండాలని రాష్ట్రీయ సాదు పరివార్ అధ్యక్షులు శ్రీనివాసనంద స్వామీజీ, హిందూ సమ్మేళనం అధ్యక్షులు బుసిరెడ్డి పాండురంగారెడ్డిలు అన్నారు. సోమవారం రాత్రి హాలియా లక్ష్మీ నరసింహ గార్డెన్స్ లో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ శతాబ్ద కాలంగా వ్యక్తిలో దేశభక్తిని పెంపొందిస్తూ క్రమశిక్షణ కలిగిన పరిపూర్ణమైన వ్యక్తిగా తయారు చేస్తుందని, సమాజంలో చెడు వ్యసనాలకు లోను కాకుండా మేలుకొలుపుతుందన్నారు. వ్యవసాయ ఆధారమైన గోవులను సంరక్షి ంచుకోవాలని గోవును జాతీయ జంతువుగా పరిగణించాలన్నారు. దేశ సమగ్రత కోసం పాటుపడాలన్నారు. కుల, మతాలకు అతీతంగా భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ వందేమాతరాన్ని ఆలపించాలన్నారు. అంతకుముందు విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురినే విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం శ్రీనివాసనంద స్వామీజీని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళ్లెం స్వప్న, అన్నదానం సుబ్రహ్మణ్యం, గుర్రం ప్రభాకర్ రెడ్డి, మురళి చార్యులు, సత్యనారాయణ రెడ్డి, కత్తి కోటిరెడ్డి, మంద నరేందర్ రెడ్డి, బందిలి సైదులు, రమణాచార్యులు, నోముల నరేష్, ఎడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, బొమ్మ పాలకోటి, మల్లికార్జున్, మేడిపల్లి మోహన్ రావు, శ్రీధర్ రెడ్డి, విజయ్, భరత్ , సోమయ్య, సతీష్, మహేష్, నాగార్జున రెడ్డి, ఎల్లయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి కారు బోల్తా ఐదుగురికి గాయాలు

ఏప్రిల్ 14 ప్రభాతవార్త



మోత్కూరు మండలం పాలడుగు శివారులో మంగళవారం తెల్లవారుజామున అదుపుతప్పి కారు బోల్తాపడడంతో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురికి గాయాలయ్యాయి. తొర్రూర్ నుండి హైదరాబాద్ కు వెళ్తున్న టీజీ 11 టి 54 50 కారు అదుపుతప్పి బోల్తాపడడంతో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు సమాచారం108 సిబ్బందికి తెలియజేయడంతో వెంటనే భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## అంబేద్కర్ ఆశయాలు దేశ ప్రగతికే ఆదర్శం

భువనగిరి రూరల్ ఏప్రిల్14 ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత,డాక్టర్, బి. ఆర్,అంబేద్కర్,135వ, జయంతి సందర్భంగా మంగళవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని ఆయన విగ్రహానికి, పూలమాలలు వేసి,నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ ఆయన అందించిన రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించే గొప్ప గ్రంథమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, జిల్లా రైతుబంధు మాజీ,అధ్యక్షులు, కొలుపుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, పట్టణ పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు, ఏ,వి, కిరణ్ కుమార్,రచ్చ శ్రీనివాస్ రెడ్డి. 33 వ,వార్డు కౌన్సిలర్, నాకోటి నవీన్ కుమార్, (నాగు ) 26వ వార్డు, కౌన్సిలర్ చీమల రాజు, ఒకటో వార్డ్ కౌన్సిలర్ భువనేశ్వరి, జిల్లా పార్టీ నాయకులు,మండల పార్టీ నాయకులు, పట్టణ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ఆత్మకూరు ఎం ఏప్రిల్ 14 ప్రభాతవార్త.



ఆత్మకూర్ ఎం మండలంలో కూరెళ్ల, పల్లెర్ల గ్రామాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. స్వతంత్ర భారత నిర్మాణంలో ఆయన పాత్ర అపారమని సమానత్వంతో న్యాయం స్వేచ్ఛలకు మార్గదర్శకుడిగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భాషా బోయిన సత్యనారాయణ, సీనియర్ నాయకుడు భాష బోయిన, పాపయ్య కూరెళ్ల రమేష్ , శ్రీనివాసు అఖిలపక్ష పార్టీల నాయకులు లింగయ్య, మార్పాక వెంకటేష్ భాష బోయిన వెంకటయ్య, నవీను సోమనబోయిన నర్సయ్య లక్ష్మ కప్పల నరసయ్య ,చిన్న సాయిలు, భాష బోయిన రాములు మరి పెల్లి మల్లయ్య, పల్లెర్లో బూతు అధ్యక్షుడు లోడి బద్రి ,బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, మణికాంత్ గోరుపల్లి మల్లారెడ్డి ,గుర్రం బిక్షపతి, లోడి స్వామి ,నోముల స్వామి తదితరులు పాల్గొన్నారు

## ఆత్మకూర్ ఎం ఘనంగా అంబేద్కర్ జయంతి

ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 14 ప్రభాతవార్త



ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి బీసీ సంఘాల ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సర్పంచ్ బి సు ధనలక్ష్మి చందర్ గౌడ్, ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ గౌడ్ మాజీ అధ్యక్షుడు కోరే మల్లేష్ రంగ శ్రీను, శ్రీనివాసచారి , తవిటి వెంకన్న కొంగరి పరుశురాముడు నరేష్ పంజాల రాజు బూడిద శేఖరు ఎలగందుల సైదులు, గట్టు విశాల్ కోరేళ్ళ అనీలు తాగటం మత్స్యగిరి గౌడ్ మల్లబీరయ్య ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్ర స్వామి ,మండల కన్వీనర్ మందుల లింగస్వామి, నాయకులు గజరాజు కాశీనాథ్, దయ్యాల కుమారస్వామి ,ఎలగందుల మహేష్, సాంబ బోడ స్వామి, కానుకుంట్ల మహేష్ నవీను వరికుప్పల కృష్ణ పల్సం నరసింహ గౌడ్, చామకూర ఉపేందర్, పైల్ల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

అడ్డగూడూరు, ఏప్రిల్ 14 (ప్రభాత వార్త):



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని మంగళవారం పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ఆధ్వర్యంలో వేరువేరుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం, విద్యకు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆలోచనలు ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పేర్కొన్నారు. అనంతరం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఎస్సై ఆధ్వర్యంలో అడ్డగూడూరు గ్రామపంచాయతీ కార్యదర్శి నాయకులతో రహదారి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 135 జయంతి ఉత్సవాలు

మాడుగులపల్లి, ఏప్రిల్ 14ప్రభాత వార్త

భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత, అనగారిన హక్కుల కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప మహాను బావుడు, భారత దేశ మొదటి న్యాయ శాఖ మంత్రి, ప్రపంచ గర్వించదగ్గ మేధావి, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలను,ఏస్ ఐ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ కునుకుంట్ల అంజయ్య,సబ్బు హరి కృష్ణారెడ్డి, మంద్రా గిరి యాదవ్, రావు వెంకట్ రెడ్డి, మామిడి సైదులు,బుర్రి దాసు లతో కలసి,గ్రామలోని జిల్లా ఉన్నత పాఠశాల ఆవరణం లో, అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు దుర్గం శోభన్ బాబు, కుర్రి సైదులు, కుర్రి వేణు, చింత చర్ల కార్తిక్ ,గద్దెల శ్రీను, కుర్రి నవీన్,కుర్రి రాజు, తీగల శ్రీకాంత్,ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ జయంతి రోజున గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంజయ్య మాట్లాడుతూ గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలే కాదు, విగ్రహాలతో పాటు, అయన ఆశయాలను,అంబేద్కర్ కన్న కళలను నిజం చేసేలా యువత ముందుకు వెళ్లాలని అప్పుడే సామజిక, ఆర్థిక న్యాయంతో పాటు, అసమానతలు లేని సమాజ నిర్మానానికి యువత కృషి చేయాలనీ మాట్లాడారు. కార్యక్రమంలో, అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు, తదితరులున్నారు



## అంబేద్కర్ చూపిన బాటలో లౌకిక విలువలను కాపాడాలి

**నకిరేకల్, ప్రభాతవార్త .ఏప్రిల్ 14,**



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ దేశ సార్వభౌమత్వాన్ని, లౌకిక భావజాలాన్ని కాపాడుకోవాలని ప్రజా పోరాట సమితి (పీఆర్పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి అన్నారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నకిరేకల్ పట్టణంలో నిర్వహించిన కార్య క్రమంలో ఆయన పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి ర్యాలీగా వెళ్లి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశాన్ని సర్వసత్తాక, గణతంత్ర, లౌకిక, సామ్యవాద, ప్రజాస్వామిక దేశంగా తీర్చిదిద్దిందని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను దెబ్బతీసే చర్యలను ప్రజలు గమనించి అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాల దిశగా ప్రజలు ఐక్యంగా నిలిచి దేశ లౌకిక పునాదులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్పీఎస్ జిల్లా నాయకులు నాగిళ్ల యాదయ్య, గాదె ఎల్లేష్, గాదె శ్రీహరి, దొండ నరసింహ యాదవ్, ఏర్పుల లింగస్వామి యాదవ్, మిడిదొడ్డి శేఖర్, కక్కిరేణి శివ, సంజీవరెడ్డి, గ్యార సాలయ్య, దుర్గం సైదులు, ఎఖిల శ్రీనివాస్ ముదిరాజ్, పెరుమాండ్ల సైదులు, పురం రాంబాబు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా జనసేన, బీజేపీ నాయకుల ఘన నివాళి

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 14**



భారతదేశానికి నిజమైన సేవకుడు, మహానేత, భారత శిఖర పురుషుడు, అణగారిన వర్గాల ఆశా దీప్తి అయిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా జనసేన, బి జే పి పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పిస్తూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు, సమానత్వం, న్యాయం, సామాజిక మార్పు కోసం చేసిన కృషిని స్మరించుకుంటూ గర్వం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మరిదు శివకృష్ణ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు మెడబోయిన అశోక్ యాదవ్, నకిరేకల్ నియోజకవర్గ యూత్ వింగ్ అధ్యక్షులు గొలుసుల హరీష్, బీజేపీ గ్రామశాఖ నాయకులు పంజల శేఖర్, బందరపు మహేందర్, మంగదుడ్ల కుమార్, గండమల్ల రాజేష్, ఇట్టబోయిన మహేష్, పోషబోయిన నాని తదితరులు కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్కు ఘన నివాళులు అర్పించారు.

## గోపలాయపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 14** మండలంలోని గోపలాయపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్క ర్ప విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మచ్చ జయసుధ, మాజీ సర్పంచ్ గోసుల భద్రాచలం, మార్కెట్ డైరెక్టర్ దార యాదయ్య, యువజన సంఘం అధ్యక్షుడు అల్లె పరమేష్, కార్యదర్శి గోసుల నగేష్, మాజీ ఎంపీటీసీ మచ్చ ముత్యాలు, వార్డ్ సభ్యులు గోసుల సుదర్శన్, గోసుల శివ, సంఘ సభ్యులు అల్లే కోటేష్, అల్లే సారయ్య, కేతారపు గోవర్ధన్, గోగురవి, నడింపల్లి రమేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అంబేద్కర్కు నివాళులర్పించి... కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన నాయకులు

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల హక్కుల కోసం పోరాడుతూ, పట్టుదలతో చదివి అంబేద్కర్ ప్రపంచ మేధావిగా నిలిచారని కొనియాడారు. అనంతరం అదే గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీపీఎం, రైతు సంఘం నాయకులతో కలిసి పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైస్ మిల్లర్లకు ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో కొనుగోలు ప్రక్రియ స్తంభించి



రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం, రైస్ మిల్లు యజమానుల మధ్య రైతులు నలిగిపోతున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ కాంటాలు వేయడం లేదని, సమస్యల పరిష్కారంలో సంబంధిత ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, కెవీపీఎస్ జిల్లా నాయకులు బొడ్డు బాబురావు, బెల్లపు హరిబాబు, సిరిపంగి యాదయ్య, బూరుగు విజయ్ కుమార్, బూరుగు గోపికృష్ణ, నర్రా భిక్షం రెడ్డి, ముత్యం శెట్టి, భరత్, కొంపెల్లి రమేష్, బూరుగు శ్రీను, అజయ్ కుమార్, కొంపెల్లి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మానస - సంతోష్ కుమార్ను ఆశీర్వదించిన ప్రముఖులు

**చిట్యాల రూరల్, ఏప్రిల్ , ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ రాచకొండ కిష్టయ్య, మాజీ సర్పంచ్ రాచకొండ లావణ్య దంపతుల కుమార్తె మానస, హైదరాబాద్కు చెందిన ఉప్పునూతల ధర్మయ్య కుమారుడు సంతోష్ కుమార్ వివాహం ఆదివారం హైదరాబాద్ పెద్ద అంబర్పేట్లోని నిధి కన్వెన్షన్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ మంత్రులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి, ఈటెల రాజేందర్, ఎలిమినేటి ఉమామాధవరెడ్డి, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న,



తెలంగాణ డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, నకిరేకల్, నల్లగొండ, మునుగోడు మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, చెరుకు సుధాకర్, క్యామ మల్లేష్, కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, కొప్పుల నర్సింహ రెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, షీప్ అండ్ గోట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ తదితరులు హాజరయ్యారు. వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన ప్రముఖులు, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ధాన్యం దిగుమతుల్లో జాప్యం.. మిల్లుల వద్ద లారీలు బారులు

### రైస్ మిల్లుల వద్ద నిలిచిన ధాన్యం లారీలు

### రైతులు, డ్రైవర్లు ఆందోళన

### సమావేశం తర్వాతే దిగుమతిపై నిర్ణయం అంటున్న మిల్లర్లు

**చిట్యాల రూరల్, ఏప్రిల్ , ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని పలు రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుమతుల్లో జాప్యం నెలకొనడంతో లారీలు గంటల తరబడి నిలిచిపోతున్నాయి. దీంతో రైతులు, డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయా గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, కేంద్రాల నుండి లారీల్లో ఎగుమతిచేసి కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు తరలించారు. అయితే మిల్లుల వద్దకు చేరిన ధాన్యం బస్తాలను యాజమాన్యం దిగుమతి చేసుకోవడం లేదని లారీ డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుంచే మిల్లులకు చేరుకున్నా, రాత్రివరకు కూడా బస్తాలు దిగజేయకపోవడంతో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. ధాన్యం బస్తాలు దిగితేనే తదుపరి లోడ్లు తరలించే అవకాశం ఉంటుందని, ఆలస్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని డ్రైవర్లు పేర్కొన్నారు. మండలంలోని హనుమాన్, సిద్ధార్థ, ఉదయ్ రైస్ మిల్లులతో పాటు చిట్యాలలోని మరికొన్ని మిల్లుల వద్ద లారీలు నిలిచిపోయాయి. ధాన్యం దిగుమతులు త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు. ఈ విషయంపై అధికారులను సంప్రదించగా, చిట్యాల తహసీల్దార్ విజయ్ కుమార్, డీసీఎస్ దీపక్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లతో



చర్చలు జరిపామని తెలిపారు. రాష్ట్ర స్థాయి సమావేశాన్ని కారణంగా చూపించి ధాన్యం దిగుమతులను ఆలస్యం చేయవద్దని మిల్లర్లకు సూచించామని, వారు ఆదివారం నుంచి దిగుమతులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ధాన్యం దిగుమతులపై రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు తేరటుపల్లి హనుమంతును సంప్రదించగా.. ఈ సీజన్లో బాయిల్డ్ రైస్ తయారీపై సమస్యలు ఉన్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రా రైస్ మాత్రమే ఇవ్వాలని చెప్పడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఈ అంశంపై ఈ నెల 13న రాష్ట్ర అసోసియేషన్ సమావేశం జరగనుందని, అనంతరం నిర్ణయం తీసుకొని ధాన్యం దిగుమతులు చేపడతామని తెలిపారు.

## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 14** నార్కట్పల్లి మండలం పోతినేనిపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆదిమల్ల నగేష్, గ్రామ సర్పంచ్ ప్రజ్ఞాపురం ఉమా, ఉప సర్పంచ్ ఆదిమల్ల లక్ష్మి, ఆదిమల్ల నరసింహ, అక్షర వెలుగు స్వచ్ఛంద సంస్థకు చెందిన భీంపాక సైదులు, ఆదిమల్ల వెంకన్న, భీంపాక నగేష్,వార్డు సభ్యులు భీంపాక ఆంజనేయులు, భీంపాక ప్రసన్న శంకర్, కంబాలపల్లి పద్మ లింగయ్య, ఆదిమల్ల వెంకటేశు, ఆదిమల్ల జలంధర్, భీంపాక స్వామి, ఆదిమల్ల ప్రవీణ్, ఆదిమల్ల గణేష్, భీంపాక సాయికుమార్, భీంపాక శ్రీకాంత్, భీంపాక మహేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు